మన సమగ్ర
# ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

Wanted Reporters
తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న
ప్రజావాణి దిన పత్రిక మరియు ప్రజావాణి చానల్
నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా
విలేఖరులు కావలెను
(కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత)
Ph:9440032006

| రాజన్న సిరిసిల్ల | మంగళవారం | 26.05.2026 | సంపుటి : 01 | సంచిక : 140 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | TUESDAY | 26.05.2026 | Volume : 01 | Issue :140 | Pages : 12 | Cost : 2/- |

# కోటి మంది మహిళను కోటీశ్వరులను చేస్తాం



- ఆదానీ, అంబానీలను మించి పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి
- మహిళా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్లు
- సోలార్ పవర్, పెట్రోల్ బంకుల ఏర్పాటుతో ఎదగాలి
- రుణపరిమితి రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచుతున్నాం
- రైస్ మిల్లులు, గోడౌన్లు, ప్లాస్టిక్ పార్కులు ఏర్పాటుకు సహకారం
- వర్చువల్‌గా 8వేల స్వయం సహాయక భవనాలకు శంకుస్థాపన
- మహిళా సంఘాలతో నేరుగా మాట్లాడిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,మే 25 :** తెలంగాణ ఆడబిడ్డల ఆశీస్సులతోనే ఈ ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ అల్టిమేట్ టార్గెట్ అని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. వారు ఆర్థికంగా ఎదిగి ఆదానీ, అంబానీలను మించాలని ఆకాంక్షించారు. తెలంగాణలో మహిళా సాధికారత, ఆర్థిక అభ్యున్నతే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం మరో చారిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టింది. ప్రజా పాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెక్రటేరియట్ నుంచి వర్చువల్ విధానంలో ఏకంగా 8,000 స్వయం సహాయక మహిళా సంఘాల భవనాలకు ఒకేసారి శంకుస్థాపన చేశారు. ఒకే రోజు ఇంత భారీ స్థాయిలో మహిళా భవనాలకు పునాది రాళ్లు వేయడం దేశంలోనే ఒక సంచలన నిర్ణయమని ముఖ్యమంత్రి అభివర్ణించారు. ఈ ఉన్నత స్థాయి వర్చువల్ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు సీతక్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డిలతో పాటు కీలక అధికారులు, మహిళా కమిషన్ చైర్మన్ గద్వాల్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మహిళలను ఆర్థికం గా కోటీశ్వరులను చేసేందుకు మిగతా2లో...

# అట్టహాసంగా పద్మ పురస్కారాలు

- పలువరికి అవార్డులు అందచేసిన రాష్ట్రపతి
- కార్యక్రమంలో ప్రధాని మోడీ, అమిత్ షాల హాజరు



**న్యూఢిల్లీ,మే 25:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో సోమవారం పద్మ అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. దేశంలోని వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన ప్రముఖులకు భారత ప్రభుత్వం.. దేశ అత్యున్నత పౌర పురస్కారాలైన పద్మవిభూషణ్, పద్మభూషణ్, పద్మశ్రీలను ప్రదానం చేసింది. ఈ ఏడాది మొత్తం 131 మందికి ఈ పురస్కారం దక్కగా.. వారిలో ఐదుగురు పద్మవిభూషణ్, 13 మంది పద్మభూషణ్, 113 మంది మిగతా2లో...

# బిఆర్ఎస్ వచ్చాక 24 గంటల తాగునీరిస్తాం

- ప్రతి ఇంటికీ మంచి నీరు అందించి తీరుతాం
- నగరంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు ఒక్కటూనా కట్టారా
- అలా చూపిస్తే రాజకీయాల నుంచి తప్పకుంటా
- సర్ ప్రక్రియతో జాగ్రత్తగా ఉండాల్సిందే
- కూకట్‌పల్లి కార్యకర్తల భేటీలో బిఆర్ఎస్ నేత కెటిఆర్



**హైదరాబాద్,మే 25:** బీఆర్ఎస్ అధికారం లోకి రాగానే హైదరాబాద్ సిటీలో 24 గంటల తాగునీటిని సరఫరా చేస్తామని మాజీమంత్రి కెటిఆర్ అన్నారు. 24 గంటల కరెంట్ ఇచ్చిన తీరుగానే ప్రతి ఇంటికి మంచి నీరు అందిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణకు 24 గంటల కరెంట్ ఇచ్చింది కేసీఆరే అని.. హైదరాబాద్ లో 24 గంటల తాగునీరు ఇచ్చేది కూడా కేసీఆరే అని వెల్లడించారు. కాంగ్రెస్ మిగతా2లో...

# అంతర్‌రాష్ట్ర సమన్వయంతో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

- పరస్పర అవగాహనతోటే కృష్ణా జలాల వినియోగం
- రెండు రాష్ట్రాల్ర త్రాగునీటి అవసరాలపై కలిసి పోయే విదంగా చర్యలు: మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్,మే 25 :** నీటివినియోగంపై ఉభయ రాష్ట్రాలకు సానుకూలంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ మిగతా2లో...

# సొంత చెల్లెలు, బావ ఫోన్లు ట్యాప్ చేసిన ఘనుడవు

- ఇందిరమ్మ ఇళ్లు ఉంటున్న వారిని అడిగితే తెలుస్తుంది
- కెటిఆర్ సవాల్‌కు మంత్రి పొంగులేటి ప్రతి సవాల్


2లో

# ముంచుకొస్తున్న ఎబోలా ముప్పు

- అప్రమత్తం అయిన కేంద్ర ప్రభుత్వం
- అధికారులతో సమీక్షించిన జెపి నడ్డా



2లో

# ఇప్పటికే 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

- మిగతా ధాన్యం కూడా కొనడానికి ప్రభుత్వం సిద్ధం
- కేంద్రం తీరుతోనే ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు
- బిజెపి తీరుపై మండిపడ్డ మంత్రి తుమ్మల



**ఖమ్మం,మే 25 :** దేశంలో అన్నిరకాల పంటలను తమ ప్రభుత్వం మాత్రమే కొనుగోలు చేస్తోందని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. వరిధాన్యం కొనుగోళ్లు ఆలస్యం కావడానికి ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వమేనని ధ్వజమెత్తారు. ఇప్పుడు సిగ్గులేకుండా బీజేపీ నేతలు బస్సుయాత్రలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో మిగతా2లో...

# నీట్ ప్రవేశ పరీక్షాపత్రం లీక్ కేసు

- గత ఘటనల నుంచి గుణపాఠం నేర్చుకోని ఎన్‌టిఎ
- సుప్రీం ధర్మాసనం అసహనం



**న్యూఢిల్లీ,మే 25 :** దేశవ్యాప్తంగా దుమారం రేపిన నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్ని ఆదేశాలు జారీ చేసినా.. గత పేపర్ లీక్ ఘటనల నుంచి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఎలాంటి గుణపాఠాలు నేర్చుకోలేదని అత్యున్నత న్యాయస్థానం అసహనం వ్యక్తంచేసింది. ఈ వ్యవహారంపై ఎన్‌టీఏతో పాటు కేంద్రం, సీబీఐకి నోటీసులు జారీ చేసింది. ఈ ఏడాది మే 3వ తేదీన దేశవ్యాప్తంగా జరిగిన నీట్ యూజీ 2026 పరీక్షకు సంబంధించిన ప్రశ్నపత్రం లీకవడం మిగతా2లో...

# ధాన్యం సేకరణలో సహకరించని కేంద్రం

- ఈ యేడు మొక్కజొన్న అధికంగా దిగుబడి
- సిపిఐ బృందంతో సిఎం రేవంత్ వెల్లడి



**హైదరాబాద్,మే 25** కేంద్రప్రభుత్వం సహకరించకపోయినా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ ఏడాది మొక్కజొన్న దిగుబడి బాగా వచ్చిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు నేతృత్వంలో సీపీఐ బృందం సోమవారం సచివాలయంలో సమావేశం అయ్యింది. సీఎంని కలిసిన వారిలో సీపీఐ ఎమ్మెల్సీ సత్యం, పశ్య పద్మ , ఈ.నరసింహ, చాడ వెంకట్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే భాగం హేమంతరావు, శంకర్, బాల నరసింహ, వీఎస్ బోసు, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి ఉన్నారు. కార్మికులకు కనీస వేతనాల మిగతా2లో...

# పెట్రో ధరల పెంపు ఎవరి కోసం..?

- ఎవరి లాభంకోసం ధరలు పెంచుతున్నారు
- కేంద్రం తీరుపై మండిపడ్డ మల్లికార్జన ఖర్గే



**న్యూఢిల్లీ,మే 25** శంలో రోజురోజుకు పెరుగుతోన్న ఇంధన ధరల పై కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఆందోళన వ్యక్తంచేశారు. ఈ రోజూవారీ దోపిడీ వల్ల ఎవరు లాభపడుతున్నారని ప్రశ్నించారు. సామాన్యుల పొదుపును తగలబెట్టడానికి మోదీ ప్రభుత్వం పెట్రోల్ చల్లుతోందని విమర్శించారు. 2014లో రూ.71.41 ఉన్న లీటర్ పెట్రోల్ ధరను మోదీ సర్కారు 2026 నాటికి రూ.102.12కు చేర్చిందని ఎద్దేవా చేశారు. రెండు వారాల లోపే పెట్రోల్, మిగతా2లో...

# కోటి మంది మహిళను కోటీశ్వరులను చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం రూపొందించిన భారీ రోడ్‌మ్యాప్‌ను ప్రకటించారు. రాష్ట్ర అభివృద్ధి మహిళల పురోగతితోనే ముడిపడి ఉందని నమ్మిన ప్రభుత్వం తమదని సీఎం స్పష్టం చేశారు. సాధారణంగా సోలార్ ఎనర్జీ అంటే అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ దిగ్గజాలు గుర్తొస్తారని, కానీ తెలంగాణలో మహిళా సంఘాల ద్వారానే 1,000 మెగావాట్ల సోలార్ ఎనర్జీ ప్లాంట్లను ఏర్పాటు చేయిస్తున్నామని వెల్లడించారు. అలాగే రిలయన్స్ వంటి సంస్థలు చేసే పెట్రోల్ బంక్ వ్యాపారాలను సైతం ఇకపై మహిళా స్వయం సహాయక సంఘాల చేతుల్లో పెట్టబోతున్నామన్నారు. మహిళల వ్యాపార సామర్థ్యాన్ని పెంచేందుకు వీలుగా బ్యాంక్ లింకేజీ లోన్ల పరిమితిని రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు సీఎం ప్రకటించారు. ఇప్పటివరకు రూ.60 వేల కోట్ల బ్యాంక్ లింకేజీ లోన్లు అందించామని, సున్నా వడ్డీ రుణాల కోసం ప్రభుత్వం ఇప్పటికే రూ.1,390 కోట్లు చెల్లించిందని గుర్తు చేశారు. పెద్ద పెద్ద వ్యాపారులు అప్పులు ఎగ్గొట్టి పారిపోతున్న ఈ రోజుల్లో.. మహిళలు మాత్రం తీసుకున్న ప్రతి రూపాయిని నిక్కచ్చిగా చెల్లిస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. మహిళలు కేవలం చిన్న చిన్న వ్యాపారాలకే పరిమితం కాకుండా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇందుకోసం మండలాల్లో రైస్ మిల్లులు, గోడౌన్లు, ప్లాస్టిక్ పార్కులు ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం 100 ఎకరాల వరకు ప్రభుత్వ భూములను కేటాయించడానికి సిద్ధంగా ఉందన్నారు. ఆడబిడ్డలు ప్రతి గింజకూ జవాబుదారీగా ఉంటారని, అందుకే ఇకపై మిల్లులు, గోడౌన్లలో ధాన్యం స్టాక్స్ పెట్టకుండా, మహిళా సంఘాలే నేరుగా వడ్లు కొనుగోలు చేసి బియ్యాన్ని ప్రభుత్వానికి ఇచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. దీనికోసం సున్నా వడ్డీతో బ్యాంక్ లింకేజీ రుణాలను మంజూరు చేస్తామన్నారు. కార్పొరేట్ మార్కెట్ రంగంలోకి మహిళలను తీసుకెళ్లేందుకు 'మహిళా శక్తి సూపర్ బాజార్ల'ను ఏర్పాటు చేయబోతున్నట్లు సీఎం వెల్లడించారు. ఈ సూపర్ బాజార్లలో రాష్ట్ర ప్రభుత్వం కూడా భాగస్వామిగా ఉంటుందని, పట్టణ ప్రాంతాల్లో వీటి ఏర్పాటు కోసం ప్రభుత్వ భూములను చాలా తక్కువ ధరకే లీజుకు ఇస్తామని చెప్పారు. ఇవి దేశంలోనే బెస్ట్ సూపర్ బాజార్లుగా, డీమార్ట్, బిగ్ బాజార్ల కంటే మిన్నగా క్వాలిటీ వస్తువులతో కస్టమర్లను ఆకట్టుకోవాలని ఆకాంక్షించారు. గత ప్రభుత్వం ఇచ్చిన చీరలు నాణ్యత లేక పంట పొలాల్లో పిట్టలను కొట్టడానికి ఉపయోగపడ్డాయని, కానీ తమ ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ చీరలతో ఆడబిడ్డలు పాలపిట్టల్లా కనిపిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. త్వరలోనే పట్టణ ప్రాంతాల్లో కూడా చిలుక పచ్చ రంగులో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తామన్నారు. మహిళల అభ్యున్నతిని అడ్డుకోవాలని కొందరు కుట్రలు చేసి, ఉచిత బస్సు ప్రయాణం వద్దంటూ రెచ్చగొట్టినా వెనక్కి తగ్గలేదన్నారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కోసం ఇప్పటివరకు రూ.10 వేల కోట్లను ప్రభుత్వమే సంస్థకు చెల్లించిందని స్పష్టం చేశారు. మహిళలను బస్సులకు యజమానులను చేయాలనే లక్ష్యంతో 1,000 బస్సులను కొనుగోలు చేసి ఆర్టీసీకి అ÷-దదెకు ఇచ్చేలా ప్రోత్సహిస్తున్నామని, అందులో భాగంగానే జూన్ 5న పరేడ్ గ్రౌండ్స్ వేదికగా 553 బస్సులను ప్రారంభించబోతున్నామని సీఎం వివరించారు. ఇదే సమయంలో సొంత చెల్లెళ్లను ఇళ్ల నుంచి వెళ్లగొడుతున్న ప్రస్తుత రాజకీయ పరిణామాలపై ఆయన పరోక్షంగా స్పందిస్తూ, బయటకు వెళ్లగొట్టబడిన చెల్లెలు ఎలా శాపనారాలు పెడుతుందో అందరం చూస్తున్నామన్నారు.

# అంతర్‌రాష్ట్ర సమన్వయంతో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

కుమార్ రెడ్డి పేర్కొన్నారు. రెండు రాష్ట్రాల ప్రయోజనాలను పరిరక్షణకు అనుకూలంగా ఉండే విధంగా రెండు రాష్ట్రాల మధ్యన ఒడంబడిక కుదుర్చుకుంటామని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణా -కర్ణాటక రాష్ట్రల మధ్యన కృష్ణా జలాల వినియోగం, త్రాగు,సాగునీటి అవసరాలపై కర్ణాటక రాష్ట్ర చిన్ననీటి తరహా శాఖామంత్రి బోసురాజు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డితో డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలో సోమవారం రోజు భేటి అయ్యారు. భేటీలో రాష్ట్ర ఎక్సయిజ్ శాఖామంత్రి జూపల్లి కృష్ణారావు, పశు సంవర్ధక, క్రీడల శాఖామంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర ప్రణాళికా శాఖా సంఘం వైస్ చైర్మన్ జీ. చిన్నారెడ్డి రాయచూరు లోకసభ సభ్యులు జీ. కుమార్ నాయక్, నాగర్ కర్నూల్ లోకసభ సభ్యులు మల్లు రవి లతో పాటు రాయచూరు రూరల్ శాసనసభ్యులు బసన్నగౌడ ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,మేఘారెడ్డి, శివకుమార్ రెడ్డి,వంశీకృష్ణ,రాష్ట్ర నీటిపారుదల శాఖా ప్రధాన కార్యదర్శి ఇ. శ్రీధర్,సహాయ కార్యదర్శి కే. శ్రీనివాస్, ఇ. ఎన్.సి రమేశ్ బాబు,కర్ణాటక రాష్ట్ర చిన్నతరహా నీటిపారుదల శాఖా కార్యదర్శి బి.కే పవిత్ర తదితరులు పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణా జలాలను రెండు రాష్ట్రాల వినియోగంపై పరస్పర అవగాహనతో స్నేహపూర్వక వాతావరణంలో చర్చలు నిర్వహించామన్నారు. భవిష్యత్తులో అనుసరించబోయే విధానాలు ఉభయ రాష్ట్రాలకు ప్రయోజనాకారిగే ఉండేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. తెలంగాణా రాష్ట్ర ప్రయోజనాలకు భంగం వాటిల్లకుండా ఉండేలా అనుసరించాల్సిన ప్రతిపాదనలను కర్ణాటక చిన్న నీటి తరహా శాఖామంత్రి బోసురాజు కు సమగ్రంగా వివరించినట్లు ఆయన తెలిపారు.కృష్ణా నదిపై ప్రతిపాదిత బ్యారేజ్ నిర్మాణానికి సంబంధించిన సాంకేతికత అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు ఆయన వెల్లడించారు. తెలంగాణా సాగునీటి, త్రాగునీటి హక్కులు పరిరక్షణ భవిష్యత్ అవసరాలకు అనుసరించాల్సిన విధి విధానలపై ప్రాథమిక చర్చలు జరిపినట్లు ఆయన తెలిపారు. అంతర్ రాష్ట్ర సమన్వయంతో త్రాగు నీటి సమస్యకు శాశ్వతంగా పరిష్కారానికి రూపొందించిన ప్రతిపాదనలు కర్ణాటక ముందుంచినట్లు ఆయన చెప్పారు. కృష్ణా నది జలాశయాల వినియోగంపై జరిగిన ఉభయ రాష్ట్రాల చర్చలలో తెలంగాణా రైతాంగం సాగునీటి అవసరాలకు పూర్తి స్థాయిలో ప్రాధాన్యత ఇచ్చి చర్చించినట్లు ఆయన తెలిపారు.

# బిఆర్ఎస్ వచ్చాక 24 గంటల తాగునీరిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

పరిపాలన గురించి అవగాహన ఉంది కాబట్టే నగర ప్రజలు ఒక్క సీటు కూడా ఇవ్వలేదని మాజీ మంత్రి అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ కార్యకర్తలకు స్పెషల్ ఇంటెన్సీవ్ రివ్యూపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చారు. సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ కట్టిన ఫ్లై ఓవర్లు, ఆసుపత్రులు, భవనాలను ఓపెన్ చేస్తూ తామే చేశామని అబద్దాలు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. గతంలో కేవలం అభివృద్ధిపైన మాత్రమే దృష్టి సారించామని.. ఈసారి అధికారంలోకి వచ్చాక పార్టీకి అండగా ఉన్న కార్యకర్త, నాయకుడికి తగిన అవకాశం, గౌరవం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్, బీజేపీ నమోదు చేసిన దొంగ ఓట్లు, డూప్లికేట్ ఓట్ల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఏ ఒక్కరి ఓటు కోల్పోకుండా బీఆర్ఎస్ శ్రేణులు పనిచేయాలని నేతలకు కేటీఆర్ దిశానిర్దేశర చేశారు. కేసీఆర్ ఒక్క రూపాయికే నల్లా కనెక్షన్ ఇచ్చి ఇంటింటికీ మంచినీటి గోస తీర్చారని కేటీఆర్ తెలిపారు. ఏడాదిన్నరలోనే కేసీఆర్ 24 గంటల కరెంటు ఇచ్చారని పేర్కొన్నారు. 2028లో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో 24 గంటలు మంచినీళ్లు ఇస్తామని తెలిపారు. వ్యవసాయం, పరిశ్రమలకు కేసీఆర్ 24 గంటల కరెంటు ఇచ్చారని కేటీఆర్ తెలిపారు. 24 గంటలు మంచినీళ్లు ఇచ్చేది కూడా కేసీఆరే అని స్పష్టం చేశారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం దివాళా తీసిందని కేటీఆర్ తెలిపారు. ఇందిరాపార్క్ దగ్గర సెంట్రింగ్ కార్మికులు ఆందోళన చేస్తున్నారని పేర్కొన్నారు. సెంట్రింగ్ వర్కర్లు, నిర్మాణ రంగ కార్మికులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మళ్లీ రాబోయేది కేసీఆర్.. గులాబీ జెండానే అని చెప్పారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే మిమ్మల్ని ఆదుకుంటామని అన్నారు. సెంట్రింగ్ కార్మికులకు బీమాతో పాటు ఇతర సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తాం.. సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. కూకట్‌పల్లిలోని 15 డివిజన్లలో కొత్త అధ్యక్షులను నియమిస్తామని కేటీఆర్ తెలిపారు. జూన్‌లో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. కూకట్‌పల్లిలో కార్పొరేటర్లు నిబద్ధత కలిసిన సైనికుల్లా పనిచేశారని అన్నారు. ఎవరైతే ప్రజల చుట్టూ తిరుగుతారో.. వాళ్లకే కార్పొరేట్ టికెట్లు ఇస్తామని పునరుద్ఘాటించారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని బీఆర్ఎస్ నాయకులకు పిలుపునిచ్చారు. సర్వేల ఆధారంగా కార్పొరేటర్లకు టికెట్లు కేటాయిస్తామని చెప్పారు. డిజిటల్ పద్ధతిలో పార్టీ సభ్యత్వ నమోదు చేపడుతున్నామని తెలిపారు. సభ్యత్వ నమోదు తర్వాత కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సర్‌పై అవగాహన కల్పిస్తామని చెప్పారు. తెలంగాణలో 3.39 కోట్ల ఓటర్లు ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో 35,985 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. మన పార్టీ తరపున బూత్ లెవల్ ఏజెంట్లను ఏర్పాటు చేసుకున్నామని చెప్పారు. ప్రతి ఓటు విలువైనదే.. నా పోలింగ్ బూత్ నా బాధ్యత అనే స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో పేదలు సుఖంగా జీవించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. తమ హయాంలో ఏ ఒక్కరినీ ఇబ్బంది పెట్టలేదని చెప్పారు. పేదలు తెలియక ప్రభుత్వ భూముల్లో ఇళ్లు కట్టుకుంటే జీవో 58, 59 కింద పట్టాలు ఇచ్చామని అన్నారు. రెండున్నర లక్షల మంది పేదలకు పట్టాలు ఇచ్చిన మహానాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. హైదరాబాద్ నగరంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు కట్టినట్లు చూపిస్తే నేను శాశ్వతంగా రాజకీయ సన్యాసం తీసుకుంటానని సవాలు విసిరారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ శనివారం, ఆదివారం నాడు ఇండ్లు కూలగొట్టారని కేటీఆర్ మండిపడ్డారు. కూకట్‌పల్లిలో బుచ్చమ్మ ఇంటికి హైడ్రా అధికారులు నోటీసులు అంటించారని.. ఇల్లు పోతుందనే భయంతో ఆ మహిళ ఆత్మహత్య చేసుకుందని తెలిపారు. హైదరాబాద్‌లో ఒక్క ఇల్లు కట్టలేదు.. కానీ కూలగొట్టిన ఇండ్లు వేలల్లో ఉన్నాయని పేర్కొన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అంటే ఇండ్లు కూలగొట్టే ప్రభుత్వమని ఎద్దేవా చేశారు. గుంపు మేస్త్రీ అంటే ఇళ్లను కట్టాలి కానీ రేవంత్ రెడ్డి మాత్రం ఇళ్లను కూలగొడుతున్నాడని మండిపడ్డారు. దేశం మొత్తం కాంగ్రెస్ దరిద్రాన్ని వదిలించు కున్నారని.. తెలంగాణలో మాత్రం ఆ దరిద్రాన్ని తెచ్చుకున్నామని అన్నారు. దొంగ గ్యారంటీ కార్డులతో కొంప ముంచారని మండిపడ్డారు. కేసీఆర్ కల్యాణ లక్ష్మికి రూ.లక్ష ఇస్తే.. కాంగ్రెస్ వాళ్లు అదనంగా తులం బంగారం ఇస్తామని అన్నారని గుర్తుచేశారు. రెండున్నరేళ్లలో కాంగ్రెస్ ఒక్క రూపాయి అయినా పెన్షన్ పెంచిందా అని కేటీఆర్ ప్రశ్నించారు.

# ఇప్పటికే 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

(మొదటి పేజీ తరువాయి)

కనీసం గన్నీ బ్యాగులు తీసుకురాలేని పరిస్దితి ఉందని అన్నారు. కేందప్రభుత్వ దుర్మార్గమైన విధానాల కారణంగానే రైతాంగం కష్టాల్లో ఉన్నారని తెలిపారు. కనీసం డీజిల్ ఇవ్వకపోవటంతో ఎక్కడికక్కడా ధాన్యం రవాణా ఆగిపోయిందని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ నేతలకు రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని ధ్వజమెత్తారు. అటు సాగర్ ఆయకట్టు.. ఇటు సీతారామ ఆయకట్టుతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కృష్ణా గోదావరి జలాలతో సస్యశ్యామలం కాబోతోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. పలు సంస్థలను నిర్వీర్యం చేశారని ఫైర్ అయ్యారు. తెలంగాణలో 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని.. ఇంకా కొంటామని స్పష్టం చేశారు. సోమవారం యాతాలకుంట టన్నెల్‌ను మంత్రి పరిశీలించారు. యాతాలకుంట టన్నెల్ వద్ద అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలు అందాలనేది తన చిరకాల వాంఛ అని మంత్రి తుమ్మల ఉద్ఘాటించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో గోదావరి పరీవాహక ప్రాంతం ఎక్కువ అని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాకు గోదావరి ఆయకట్టు దక్కలేదని చెప్పుకొచ్చారు. తెలంగాణలో చివరి ప్రాంతమైన ఖమ్మానికి గోదావరి జలాలు అందలేదని ప్రస్తావించారు. ఎక్కువ భూభాగం ఎన్నెస్పీ కెనాల్ పైభాగం.. కింద భాగంలో గోదావరి ఉండటంతో నీరు అందలేదని అన్నారు. తాను తెలుగుదేశం పార్టీలో నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేసి.. అప్పటి ముఖ్యమంత్రిని.. ఖమ్మానికి గోదావరి జలాలు అందించాలని కోరానని ప్రస్తావించారు. నల్గొండ ఎ÷-లోరైడ్ పీడిత ప్రాంతానికి మాజీ సీఎం ఎన్టీఆర్ లిఫ్ట్ ఇరిగేషన్‌కు అవకాశం ఇచ్చారని తెలిపారు. గోదావరిపై మొట్టమొదట దేవాదుల ప్రారంభించామని చెప్పుకొచ్చారు. గోదావరిపై ఎత్తిపోతల పథకాలకు తప్ప మరో అవకాశం లేదని మంత్రి తుమ్మల తెలిపారు. గోదావరిపై 1998లో దుమ్ముగూడెం ప్రతిపాదన తీసుకువచ్చామని వివరించారు. ఆనాడు దుమ్ముగూడెం వద్ద రాజీవ్ సాగర్ - ఇందిరా సాగర్ వరకు ప్రారంభించిన పంపులు మోటార్లకే పరిమితమయ్యాయని అన్నారు. దుమ్ముగూడెం శ్రీరామచంద్రుడు నడయాడిన ప్రాతంలో సీతారామ ప్రారంభించామని చెప్పుకొచ్చారు. ఆ ప్రభుత్వంలో కేవలం పంప్‌హౌస్ నిర్మాణ పనులకే పరిమితమయ్యాయని అన్నారు. యాతాలకుంట టన్నెల్ ద్వారా సత్తుపల్లి ట్రంక్‌కు నీరు ఇవ్వబోతున్నామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో ఈ టన్నెల్ పూర్తి చేయడానికి కూడా నిర్ణయం తీసుకోలేదని మంత్రి తుమ్మల అన్నారు. ఇది తన జీవిత ఆశయమని.. లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని సీఎం రేవంత్‌రెడ్డికి చెప్పానని ప్రస్తావించారు. రేవంత్‌రెడ్డి మొదటిసారి రాజీవ్ లింక్ కెనాల్‌కు అనుమతి ఇచ్చారని అన్నారు.

# అట్టహాసంగా పద్మ పురస్కారాలు

(మొదటి పేజీ తరువాయి)

పద్మశ్రీలకు ఎంపికయ్యారు. తొలుత సోమవారం 60 మందికి ఈ పురస్కారాలు అందచేశారు. కార్యక్రమానికి ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణకు చెందిన ముగ్గురు ప్రముఖులు ఈ పురస్కారాల్ని అందుకోవడం రాష్ట్రానికి గర్వకారణంగా నిలుస్తోంది. వైద్య రంగంలో విశిష్ట సేవలందించిన ప్రముఖ వైద్యుడు జి.వెంకట్రావుకు, క్యాన్సర్ వైద్య సేవల్లో విశేష కృషి చేసిన డాక్టర్ పి.విజయ్ ఆనంద్ రెడ్డికి పద్మ గౌరవం లభించింది. అలాగే కూచిపూడి నృత్యకారిణి దీపికా రెడ్డికి పద్మ అవార్డు దక్కింది. అవార్డు గ్రహీతలను రాష్ట్రపతి అభినందిస్తూ.. దేశాభివృద్ధికి వివిధ రంగాల్లో వారు అందించిన సేవలు భావితరాలకు ఆదర్శమని పేర్కొన్నారు.

# ముంచుకొస్తున్న ఎబోలా ముప్పు

**న్యూఢిల్లీ,మే 25 :** ఎబోలా వైరస్ ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో కేంద్రం అప్రమత్తమైంది. పరిస్థితిని సమీక్షించేందుకు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా తాజాగా ఉన్నతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఇక ఎబోలా ప్రభావిత ప్రాంతాల నుంచి భారత్‌కు వచ్చే ప్రయాణికులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే పలు సూచనలు చేసింది. జ్వరం, వాంతులు, అకారణ రక్తస్రావం, తలనొప్పి, వంటి సమస్యలు తలెత్తిన వెంటనే ఎయిర్‌పోర్టు హెల్త్ ఆఫీసర్‌కు ఇమిగ్రేషన్ క్లియరెన్స్‌కు ముందే వెల్లడించాలని స్పష్టం చేసింది. ఎబోలా కేసులు అధికంగా ఉన్న డీఆర్‌సీ, ఉగాండా, దక్షిణ సుడాన్‌కు వెళ్లవద్దని కేంద్రం ఇప్పటికే భారతీయులకు సూచించింది. ఎయిర్‌పోర్టుల్లో నిఘాను కట్టుదిట్టం చేశారు. లెబొరేటరీలు, క్వారంటైన్ వసతులను ఏర్పాటు చేస్తున్నారు. మరోవైపు, ఆఫ్రికాలో ఇప్పటివరకూ 900లకు పైగా ఎబోలా అనుమానిత కేసులు వెలుగు చూశాయని డబ్ల్యూహెచ్‌ఓ తాజాగా వెల్లడించింది. 101 కేసుల్లో ఇప్పటికే వ్యాధి నిర్ధారణ అయ్యిందని వెల్లడించింది. ఇక యూఎస్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ ప్రకారం, ఎబోలా వ్యాప్తి ఎక్కువగా ఉన్న డీఆర్‌సీ దేశంలో 904 అనుమానిత కేసులు వెలుగులోకి రాగా 101 మంది రోగుల్లో ఎబోలా వ్యాధి నిర్ధారణ అయ్యింది. ఇప్పటికే 119 మంది ఎబోలా వల్లే మరణించినట్టు అనుమానాలు ఉన్నాయి. మరో 10 కేసుల్లో ఎబోలా వల్లే మరణాలు సంభించిందని కూడా పరీక్షల్లో తేలింది. 24 వరకూ ఉన్న వివరాల ప్రకారం, ఉగాండాలో 5 నిర్ధారిత కేసులు, ఒక ఎబోలా మరణం వెలుగులోకి వచ్చింది. ఆఫ్రికా దేశాల్లో జాతీయ స్థాయిలో ఎబోలా వ్యాప్తి చెందే రిస్క్ ఎక్కువగా ఉందని డబ్ల్యూహెచ్‌ఓ పేర్కొంది. ప్రపంచస్థాయి వ్యాప్తి ముప్పు కొంత తక్కువగా ఉందని పేర్కొంది.

# నీట్ ప్రవేశ పరీక్షాపత్రం లీక్ కేసు

(మొదటి పేజీ తరువాయి)

వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. అంతకుముందు 2024లోనూ ఈ పరీక్ష పేపర్ లీక్ చోటుచేసుకుంది. దీంతో ఏటా ఈ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తోన్న ఎన్‌టీఏపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే వైద్య విద్య ప్రవేశపరీక్ష నిర్వహణ కోసం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి బదులుగా ఓ స్వతంత్ర సంస్థను ఏర్పాటుచేయాలని కోరుతూ ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై సోమవారం విచారణ జరిపిన న్యాయస్థానం.. ఎన్‌టీఏ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసింది. 'ఎన్‌టీఏ తమ వైఫల్యాల నుంచి ఎలాంటి పాఠాలు నేర్చుకోకపోవడం విచారకరం. ఈ అంశం గతంలోనూ సుప్రీంను చేరింది. అప్పుడు మానిటరింగ్ కమిటీని ఏర్పాటుచేశాం. ఆ కమిటీ కొన్ని ప్రతిపాదనలు చేయగా.. వాటిని ఎన్‌టీఏ అంగీకరించింది. మరి వాటి అమలు కోసం ఎలాంటి చర్యలు చేపట్టారో మేం తెలుసుకోవాలనుకుంటున్నాం. ఆ వివరాలకు సంబంధించి గురువారం లోగా అఫిడవిట్ దాఖలు చేయండని ధర్మాసనం ఎన్‌టీఏను ఆదేశించింది. దీంతో పాటు ఈ పిటిషన్‌పై తమ స్పందన తెలియజేయాలంటూ కేంద్రం, సీబీఐకి కూడా సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది.

# పెట్రో ధరల పెంపు ఎవరి కోసం..?

(మొదటి పేజీ తరువాయి)

డీజిల్ ధరలను పెంచడం ఇది నాలుగోసారి అని.. ఈ రోజువారీ ఇంధన దోపిడీ ఇంకా ముగిసిపోలేదన్నారు. గత 12 ఏళ్లలో మోదీ ప్రభుత్వం ఇంధనంపై రూ.43 లక్షల కోట్లు దోచుకుందని దుయ్యబట్టారు. పెట్రోల్, డీజిల్ ధరలు నాలుగోసారి పెరగడంతో ఈరోజు హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్, ఐఓసీ షేర్లు వరుసగా 5.8, 4.44, 3.90 శాతం పెరిగాయన్నారు. ప్రజల అవసరాల కంటే లాభానికే ప్రాధాన్యం ఇవ్వడం భాజపా నైజమన్నారు. ఇంధన ధరల పేరుతో రైతుల నుంచి ఎంఎస్ఎంఈల వరకు, సమాజంలోని ప్రతి వర్గం భాజపా దోపిడీ భారాన్ని మోస్తోందన్నారు. దేశవ్యాప్తంగా నేడు మరోసారి భారీగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. లీటర్ పెట్రోల్‌పై రూ.2.84, డీజిల్‌పై రూ.2.86 చొప్పున ప్రభుత్వ రంగ చమురు సంస్థలు పెంచాయి. పెంచిన ధరలు ఇవాళ ఉదయం 6 గంటల నుంచి అమల్లోకి వచ్చాయి. కాగా ఇప్పటికే మూడు విడతలుగా పెట్రోల్, డీజిల్ ధరలను పెంచిన విషయం తెలిసిందే. దీంతో దిల్లీలో పెట్రోల్ ధర రూ.102.12, డీజిల్ రూ.95.20కు చేరింది. హైదరాబాద్‌లో లీటర్ పెట్రోల్ ధర రూ.115.58, డీజిల్ ధర రూ.103.74గా ఉంది.

# ధాన్యం సేకరణలో సహకరించని కేంద్రం

(మొదటి పేజీ తరువాయి)

పెంపుపై ముఖ్యమంత్రికి సీపీఐ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై సీఎంతో సీపీఐ నేతలు చర్చించారు. ధాన్యం సేకరణ, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రస్తావించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులతో సీఎం మాట్లాడారు. కేందప్రభుత్వం మొక్కజొన్న కొనుగోళ్లు చేయడం లేదని తెలిపారు. తమ ప్రభుత్వానికి నష్టం వచ్చినా మొక్కజొన్న కొనుగోలు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

# సొంత చెల్లెలు, బావ ఫోన్లు ట్యాప్ చేసిన ఘనుడవు

**హైదరాబాద్,మే 25** సొంత చెల్లి, బావ ఫోన్‌లు కూడా ట్యాప్ చేసిన కేటీఆర్‌కు ఇందిరమ్మ పేరు పలికే అర్హత కూడా లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇండ్లపై కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి సవాల్ విసిరారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విమర్శలు గుప్పించారు.

అధికారంలోకి వచ్చిన తొలి రెండున్నర సంవత్సరాల్లోనే రాష్ట్రంలో 4.5 లక్షల ఇండ్లు నిర్మిస్తున్నాం. ఇందిరమ్మ పాలన అంటే ఏంటో గ్రామాల్లోకి వెళ్లి ఇందిరమ్మ ఇండ్లు కట్టుకున్న కుటుంబాలను అడిగితే తెలుస్తుంది కేటీఆర్ అంటూ సవాల్ చేశారు.

ఫామ్‌హౌస్‌లలో ఉంటే ఏం తెలుస్తుందన్నారు.

జూన్ 1న మరో 2.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టనున్నారు. హైదరాబాద్ పరిధిలోని మూడు కార్పొరేషన్లలో లక్ష ఇందిరమ్మ ఇండ్లు నిర్మించబోతున్నామని మే 23న జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించాం.

రాజకీయ సన్యాసం తీసుకుంటా అంటున్న డ్రామారావు గారు... అసెంబ్లీ ఎన్నికల్లో మిమ్మల్ని ఓడగొట్టి, లోక్‌సభ ఎన్నికల్లో మీకు సున్నా సీట్లు ఇచ్చి, కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ సిట్టింగ్ స్థానాల్లో కూడా మిమ్మల్ని ఓడగొట్టిన ప్రజలంతా.. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ కు సున్నా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు. మీరు ప్రత్యేకంగా రాజకీయ సన్యాసం తీసుకోనక్కర్లేదు!

రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగదు. డబుల్ బెడ్ రూం ఇండ్లు

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

● జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :జిల్లాలో తీవ్ర ఎండలు, వడగాలులు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదు అవుతున్నందున, ముఖ్యంగా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని సూచించారు.వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎండ తీవ్రత వల్ల వడదెబ్బకు గురయ్యే ప్రమాదం అధికంగా ఉండడంతో ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రజలు తరచుగా నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు, నిమ్మరసం వంటి ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని, పుచ్చకాయ, దోసకాయ వంటి నీటి శాతం అధికంగా ఉండే పండ్లను తీసుకోవాలని తెలిపారు.బయటకు వెళ్లే సమయంలో గొడుగు, టోపీ, తడి గుడ్డ వంటివి ఉపయోగించాలని, పలుచటి, లేత రంగు దుస్తులు ధరించాలని సూచించారు. వీలైనంత వరకు చెట్ల నీడలో లేదా చల్లని ప్రదేశాల్లో విశ్రాంతి తీసుకోవాలని తెలిపారు.భారీ భోజనాలు, మద్యం, కాఫీ వంటి డీహైడ్రేషన్‌కు కారణమయ్యే పానీయాలను నివారించాలని, చిన్నపిల్లలను వృద్ధులను ఎండలో ఎక్కువసేపు ఉంచవద్దని కలెక్టర్ హెచ్చరించారు. అలాగే పార్క్ చేసిన వాహనాల్లో పిల్లలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఒంటరిగా వదిలి పెట్టవద్దని సూచించారు.

# అంగన్వాడీలో అక్షరాభ్యాసం,అన్నప్రాసన



రాయికల్: మే25(ప్రజావాణి) :99 రోజుల "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక"లో భాగంగా మహిళా వారోత్సవాల సందర్భంగా సోమవారం రాయికల్ మండలంలోని కొత్తపేట గ్రామ అంగన్వాడీ కేంద్రం-2 లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు ,చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం,అన్నప్రాసన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోషకాహార పదార్థాలు,చిరుధాన్యాల ప్రాముఖ్యత మరియు ఆరోగ్యంగా ఉండటానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీనుగు రాజగంగు- అంజయ్య,ఉప సర్పంచ్ తునికి రంజిత్ కుమార్, పంచాయతీ కార్యదర్శి రాజేష్,వార్డు సభ్యులు, కారోబార్ రమేష్, అంగన్వాడీ టీచర్లు అనురాధ,లలిత,సుజాత, ఆశా కార్యకర్తలు రజిత, సత్యవతి, ఆయాలు బుచ్చమ్మ,శంకరవ్వ,లక్ష్మి, గర్భిణీ స్త్రీలు,పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన నాటి నుంచి హుజురాబాద్ లో వర్గాలు బహిర్గతం అవుతూనే ఉన్నాయి

- హుజురాబాద్ నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ప్రత్యేకంగా సమీక్షించిది
- కార్యకర్తలకు నాయకులకు అండగా నిలవాలని కరుడుగట్టిన కాంగ్రెస్ నాయకులు వినమ్ర
- హుజురాబాద్ లోఅధికార పార్టీలో అసంతృప్తి
- కార్యకర్తల్లోభిన్నస్వరాలుఅందరినీ ఏకతాటి పైకి తీసుకొచ్చేలా కార్యాచరణ ఏది
- కాంగ్రెస్ గ్రాఫ్ మరింతగా పడిపోతున్నదా
- ఖద్దరు చొక్కా నేతలకే ప్రస్తుత నాయకుడి ప్రయారిటీనా



జమ్మికుంట మే 25 (ప్రజావాణి): రాష్ట్రఅధికార పార్టీలో అసంతృపి బహిర్గతమవుతున్నది నిత్యం కాంగ్రెస్ పార్టీలోని కార్యకర్తలు భిన్న స్వరాలను వినిపిస్తూ ప్రస్తుత అధికార పార్టీ ఇన్ చార్జి పైన కొన్నిసార్లు పరోక్షంగా మరికొన్నిసార్లు ప్రత్యక్షంగా బహిరంగ, సోషల్ మీడియా వేదికల పైనా భిన్న స్వరాలను వినిపిస్తూ తమ అభిప్రాయాలను బయటపెడుతూ మనోవేదన చెందుతున్నట్టుగా పేర్కొంటున్నారు గతంలో పనిచేసిన నాయకుడు అందరినీ గౌరవిస్తూపేద ధనిక ఆ పార్టీ ఈ పార్టీ అని తేడా లేకుండా హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని ప్రజలందరికీ అండగా ఉండే ప్రయత్నం చేశారని గుర్తు చేస్తున్నారు. కానీ ప్రస్తుతం ఉన్న నాయకుడు కేవలం ఖద్దరు చొక్కాలు ధరించిన నాయకులతోనే రాజకీయం చేస్తున్నారని టాక్ బహిరంగంగానే చేస్తున్నారు. అటువంటి వారి పట్ల మాత్రమే పరామర్శ, సానుభూతి చూపుతూ ఏకపక్షంగా ముందుకు సాగుతున్నారని అభిప్రాయపడుతున్నారు ఉలుకులుకు సరి చేసేది ఎవరుమూడు రంగుల జెండా పార్టీ అధికారం లోకి వచ్చిన నాటి నుంచి హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలో వర్గాలు బహిర్గతం అవుతూనే ఉన్నాయి ఈ క్రమంలోనే అధిష్టానం జిల్లా పార్టీ నాయకులు సరిదిద్దుకునే చర్యలకు ఉపక్రమించడం లేదని అభిప్రాయము సర్వత్రావ్యక్తం అవుతున్నది. ఈ నేపథ్యంలోనే ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్ చార్జి తీరు పైన కాంగ్రెస్ వర్గాల్లోనే భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తం అవుతుండటం గమనార్హం పరిస్థితులు ఇలానే కొనసాగితే భవిష్యత్తులో మూడు రంగుల జెండా రెపరెపలాడుతూ ఎగిరే అవకాశాలు కష్టమవుతాయని అందరినీ కలుపుకొని ముందుకు సాగే మనస్తత్వం ఉన్న నాయకుడు మాత్రమే పార్టీని ప్రజల్లో ఉంచగలుగుతారని అభిప్రాయాలు కొందరు వ్యక్తం చేస్తున్నారు కాంగ్రెస్ పార్టీ జిల్లా రాష్ట్ర నాయకత్వం అధిష్టానం ఇన్ చార్జి, జిల్లా మంత్రులు హుజురాబాద్ నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ప్రత్యేకంగా సమీక్షించి కార్యకర్తలకు నాయకులకు అండగా నిలవాలని కరుడుగట్టిన కాంగ్రెస్ నాయకులు వినమ్ర పూర్వకంగా కోరుతున్నారు.

# అడ్వకేట్ హత్య ఖండించిన మంథని బార్ అసోసియేషన్

మంథని నియోజక వర్గం, మే 25, ప్రజావాణి:మంథని బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ 24-05-2026న జరిగిన అత్యవసర సమావేశంలో నిర్ణయం తీసుకుని, అడ్వకేట్ ఖాజా మొహిజుద్దీన్ హత్యను (అపఘాతంలా చూపించిన ఘటన) తీవ్రంగా ఖండించింది. దీనికి నిరసనగా 25-05-2026న కోర్టు పనులను బహిష్కరించాలని ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ దారుణ ఘటనపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.



BAR ASSOCIATION

MANTHANI – 505 184, PEDDAPALLI DIST.

RESOLUTION

# అగ్ని ప్రమాదంలో వేల సంఖ్యలో తాటి ఈత వనం దగ్ధం

● నష్టపోయిన గీతకార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

● సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్





జమ్మికుంట మే 25 (ప్రజావాణి) హుజురాబాద్ నియోజకవర్గం లోని జమ్మికుంట మండలం మడిపల్లి తనుగుల వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి కమలాపూర్ మండల కేంద్రంలో జరిగిన అగ్ని ప్రమాదంలో వేల సంఖ్యలో తాటి ఈత వనాలు దగ్ధం కాగా ఈ మేరకు సోమవారం తనుగుల మడిపల్లి లో ఘటనా స్థలాన్ని సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్ పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదవశాత్తు జరిగిన ఈ అగ్ని ప్రమాదంలో వేల సంఖ్యలో తాటి ఈతవనాలు దగ్ధం కావడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు నిత్యం కల్లు గీస్తూ జీవనోపాధి పొందుతున్న ఎంతోమంది గీత కార్మికులు ఈ ప్రమాదం వల్ల ఉపాధి కోల్పయి రోడ్డున పడ్డారని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి గీత కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు త్వరలోనే సంబంధిత ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లి వినతి పత్రం అందజేయనున్నట్లు రంజిత్ కుమార్ గౌడ్ తెలిపారు.

# రైతు ఆగ్రోస్ ఎరువుల దుకాణంలో రైతులకు సబ్సిడీపై జీలుగులు విత్తనాల పంపిణీ

● మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం





జమ్మికుంట మే 25 ( ప్రజావాణి):జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ పరిధిలోని జమ్మికుంట ఇల్లందకుంట వీణవంక మండలాలకు చెందిన రైతులకు 50 శాతం సబ్సిడీపై జీలుగ విత్తనాలను సోమవారం నుండి పంపిణీ చేస్తున్నట్లు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం తెలిపారుజమ్మికుంట మున్సిపల్ పరిధి కొత్తపల్లి లోని రైతు ఆగ్రోస్ ఎరువుల దుకాణంలో సబ్సిడీపై జీలుగ విత్తనాల పంపిణీని ప్రారంభించారుఈ సందర్భంగా చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ రాష్ట్రంలోను కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు పంట ప్రారంభానికి ముందు వ్యవసాయ భూములలో పోషక విలువలను పెంచేందుకు జీలుగ విత్తనాలు ఎంతో దోహదపడతాయని అన్నారు జమ్మికుంట ఇల్లందకుంట వీణవంక మండలాలలో మండలానికి 280 క్వింటాళ్ల చొప్పున జీలుగ విత్తనాలు సబ్సిడీపై పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని అన్నారు. 30 కేజీల బ్యాగు ధర రూ.2,453 లు అని 30 కిలోల సంచి రెండున్నర ఎకరాల వరకు వేసుకోవచ్చని అన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారుఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి జమ్మికుంట మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్ పిఎసిఎస్ జమ్మికుంట చైర్మన్ పొనగంటి సంపత్ మార్కెట్ సూపర్వైజర్ బాబా అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ చీరల పంపిణీ

● ఎమ్మెల్యే బి ఎల్ ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్





ప్రజావాణి మిర్యాలగూడ మే 25:తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారత, వారి ఆత్మగౌరవానికి పెద్దపీట వేస్తూ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ చీరల'లి పంపిణీ కార్యక్రమాన్ని మిర్యాలగూడ పట్టణంలోని పలు వార్డులలో శాసనసభ్యులుబత్తుల లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మరియు మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా బిఎల్ఆర్ మాట్లాడుతూ మహిళల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న మన ప్రభుత్వం, పేద కుటుంబాలకు చెందిన ఆడబిడ్డల ముఖాల్లో చిరునవ్వులు చూడాలనే సంకల్పంతో ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు నేడు పట్టణంలోని మహిళలకు స్వయంగా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం ఎంతో సంతోషాన్నిచ్చింది రాష్ట్రంలో ప్రతి మహిళా ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలనేదే మన ప్రభుత్వ లక్ష్యం అనిప్రజా ప్రభుత్వం ఏర్పాటైనా నుంచి మహిళల,పేదల సంక్షేమమే లక్ష్యంగా సన్న బియ్యం,200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ళు, నూతన రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంలాంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసింది అంతేకాదు సహకారక సంఘాలలో పనిచేసే మహిళలకు వడ్డీ లేని రుణాలను 5 లక్షల నుంచి 10 లక్షల వరకు పెంచింది అని అన్నారు మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలను తీసుకురానుంది అని అర్హులైన ప్రతి మహిళకూ ఈ సంక్షేమ పథకాలు అందేలా శాసనసభ్యుడిగా నేను ,మా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతి నిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు పోషక ఆహారం పట్ల అవగాహన సదస్సు

● సిడిపిఓ చంద్రకళ





ప్రజావాణి వేములపల్లి మే 25:వేములపల్లి మండలం కేంద్రంలో పి హెచ్ సిలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మహిళ వారోత్సవాలు 25 మే నుండి జూన్ 1 వరకు జరిగే కార్యక్రమాల్లో భాగంగా మహిళా వారోత్సవం అంగన్వాడి పరిధిలో సిడిపిఓ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిడిపిఓ చంద్రకళ మాట్లాడుతూ గర్భిణీ కు తల్లులకు పోషకాహారం పట్ల అవగాహన కల్పించడం జరిగింది ఎక్కువగా చిరుధాన్యాలు, పప్పులు, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పాలు, గుడ్లు, నువ్వులు, పల్లీలు తీసుకోవాలని పిల్లలకు పెట్టాలని జంక్ ఫుడ్స్ పిల్లలకు పెట్టరాదని దానివల్ల పిల్లలు ఆరోగ్యం పాడవుతుందని మరియు ఉప్పు, చక్కెర ,నూనెలు అధికంగా వాడకూడదని తెలియజేయడం జరిగింది. పోషకాహారం స్టాల్ ఏర్పాటు చేసి తల్లులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు గురించి తెలియజేయడం జరిగింది. అనంతరం గర్భిణీలకు హెచ్.పీ టెస్టులు, ఆరోగ్య పరీక్షలు డాక్టర్ సుచరిత చే చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ చంద్రకళ , గ్రామ సర్పంచ్ సందీప్ కుమార్ , పి హెచ్ ఎస్ సి డాక్టర్ సుచరిత , ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ , సిహెచ్ఓ ప్రవీణ్ , హెల్త్ సూపర్వైజర్ శాంతా, అంగన్వాడి సూపర్వైజర్ పరిమి రజిని , ఏ ఎల్ ఎం ఎస్ శైలజ, కవిత , అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్స్, అంగన్వాడి ఆయాలు ,తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# ఎండలు బాబోయ్... ఎండలు...

● ప్రజలు అప్రమత్తంగా ఉండాలి... కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తూము చౌదరి



లక్ష్మీదేవిపల్లి/మన ప్రజావాణి (మే 25): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలు, కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తూము చౌదరి సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా రోజురోజుకు ఉష్ణోగ్రతలు అధికమవుతున్న నేపథ్యంలో వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు.సీమ నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉదయం నుంచే భగ్గుమనే ఎండలు, వేడి గాలులు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా మధ్యాహ్నం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసరం అయితే తప్ప ప్రజలు బయటకు రావొద్దని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు రావాల్సి వస్తే తలకు టోపీ, గొడుగు ఉపయోగించడంతో పాటు కాటన్ దుస్తులు ధరించాలని తెలిపారు. ఎండల ప్రభావం నుంచి రక్షణ పొందేందుకు తరచూ నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు వంటి ద్రవ పదార్థాలు తీసుకోవాలని సూచించారు. అస్వస్థతకు గురైన వారు వెంటనే సమీప వైద్యులను సంప్రదించాలని, చిన్న పిల్లలు, పెద్ద వాళ్ళు, వృద్ధులు, బయట పనులు చేసే కార్మికులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తూము చౌదరి విజ్ఞప్తి చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటే వడదెబ్బ వంటి ప్రమాదాలను నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు.

## చిగురుమామిడి, ఇందుర్తి, రేకొండ ఎస్సీ హాస్టళ్లలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ




**చిగురుమామిడి, మే 25 (మన ప్రజావాణి ప్రతినిధి):**చిగురుమామిడి మండల పరిధిలోని ప్రభుత్వ ఎస్సీ బాలుర సంక్షేమ వసతిగృహాల్లో 2026-27 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చిగురుమామిడి, ఇందుర్తి, రేకొండ హాస్టళ్ల వార్డెన్లు మహేందర్ రెడ్డి, కిషన్ నాయక్, లకేందర్ లు సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. చిగురుమామిడి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.చిగురుమామిడి మండలంలోని మూడు ప్రధాన వసతిగృహాల్లో మొత్తం 239 ఖాళీలు అందుబాటులో ఉన్నాయని వారు వెల్లడించారు. చిగురుమామిడి వసతిగృహం: 82 ఖాళీలు,ఇందుర్తి వసతిగృహం: 79 ఖాళీలు,రేకొండ వసతిగృహం: 78 ఖాళీలు ఉన్నాయన్నారు. హాస్టల్ వార్డెన్లు మాట్లాడుతూ....ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు మీడియంతో పాటు కార్పొరేట్ స్థాయికి దీటుగా ఇంగ్లీష్ మీడియం బోధన కూడా అందుబాటులో ఉందన్నారు. వసతి గృహాల్లో చేరిన విద్యార్థులకు ప్రభుత్వం తరపున కల్పించే సౌకర్యాలను వారు వివరించారు.ఉచిత వసతి మరియు నాణ్యమైన పౌష్టికాహారం ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ యూనిఫారాలు మరియు ఇతర మౌలిక వసతులు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు.వార్డెన్లు, ఉపాధ్యాయుల ప్రత్యేక పర్యవేక్షణ, క్రమశిక్షణతో కూడిన విద్యాబోధన అందిస్తున్న కారణంగానే గత విద్యా సంవత్సరంలో ఈ మూడు హాస్టళ్ల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించి మండలానికి మంచి పేరు తీసుకొచ్చారని వార్డెన్లు పేర్కొన్నారు. రాబోయే విద్యా సంవత్సరంలో కూడా ఇదే తరహా ఉత్తమ ఫలితాలే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.అర్హత, ఆసక్తి కలిగిన విద్యార్థుల తల్లిదండ్రులు వెంటనే దరఖాస్తు చేసుకుని తమ పిల్లలను వసతిగృహాల్లో చేర్పించాలని కోరారు. దరఖాస్తు ఫారాలు మరియు పూర్తి వివరాల కోసం చిగురుమామిడి, ఇందుర్తి, రేకొండ గ్రామాల వసతిగృహ వార్డెన్లను నేరుగా సంప్రదించవచ్చని వారు స్పష్టం చేశారు.

## రైతులకు అందుబాటులో జీలుగ విత్తనాలు

- ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు



**జమ్మికుంట మే 25 (ప్రజావాణి) :**ఇల్లంతకుంట మండల పరిధిలోని రైతులకు సబ్సిడీపై జీలుగ విత్తనాలను అవసరం ఉన్నటువంటి రైతులు కొనుగోలు చేయాలని శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానశీ చైర్మన్ ఇంగిలే రామారావు రైతులను కోరారు. జీలుగ బస్తా మొత్తం ధర 4905 రూపాయలు 50% సబ్సిడీ పోను 2452.50 రూపాయలు వరిపొలం నాటు వేసే ముందు జీలుగు విత్తనాలను చల్లుకొని అవి పెరిగిన తర్వాత దున్ని నాటు వేసినట్లయితే వరి అధిగ దిగుబడిని పొందవచ్చునని అన్నారు.జీలుగ విత్తనాలు అవసరం ఉన్న రైతులు పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ కాపీ తీసుకొని ఇల్లంతకుంట లోని డీసీఎంఎస్ కాంప్లెక్స్ లక్ష్మన్నపల్లి 200 బ్యాగులు, రాచపల్లి 200 బ్యాగులు, మల్యాల133 బ్యాగులు సిరిసేడు 200 బ్యాగులు దాదాపు మొత్తం 930 బస్తాలు ఈ పై గ్రామాలలో జీలుగు బత్తాలు అందుబాటులో ఉన్నవి. 50% సబ్సిడీతో ఒక బస్తా 30 కిలోల బ్యాగు 2452 రూపాయలుగా ధర నిర్ణయించడం జరిగింది. ఒక బస్తా దాదాపు రెండున్నర ఎకరాలకు సరిపోతుంది. జీలగ విత్తనాలను చల్లడం ద్వారా పచ్చిరొట్ట ఎరువు లాగా పని చేస్తుందని అలాగే పంట దిగుబడి ఎక్కువ వస్తుందని అన్నారు. జీలుగు విత్తనాలను రైతులకు సరఫరా చేయడంలో వ్యవసాయ అధికారులు పూర్తిగా నిమగ్నమయ్యారు అన్నారు రైతులకు ఎలాంటి అవసరాలు ఉన్న సంబంధిత వ్యవసాయ శాఖ ఏఓ ఏఈఓ ని సంప్రదించాలన్నారు.

## శాంతినగర్‌లో నీటి లీకేజీ పనుల పరిశీలన

- 23వ వార్డులో కొత్త మురికికాలువ నిర్మాణానికి చర్యలు : చైర్మన్ నూగిల్ల మల్లయ్య





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, మే 25** పట్టణంలోని 21వ వార్డు శాంతినగర్‌లో కొనసాగుతున్న మంచినీటి పైప్‌లైన్ లీకేజీ మరమ్మతు పనులను సోమవారం మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య పరిశీలించారు. అనంతరం 23వ వార్డులో మురికికాలువ పూర్తిగా దెబ్బతిన్న విషయాన్ని వార్డు కౌన్సిలర్ చైర్మన్ దృష్టికి తీసుకురావడంతో అక్కడికి వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ నూగిల్ల మల్లయ్య మాట్లాడుతూ వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని పట్టణ ప్రజలకు మంచినీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతిరోజూ వార్డుల్లో వాటర్ సప్లై సిబ్బంది లీకేజీ మరమ్మతు పనులను వేగవంతంగా పూర్తి చేస్తున్నారని చెప్పారు. అలాగే 23వ వార్డులో త్వరలోనే స్థానిక ప్రజలతో సమావేశమై నూతన మురికికాలువ నిర్మాణానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ జడల సురేందర్, వార్డు ఆఫీసర్ కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ రామ్మోహన్ రెడ్డి, జవాన్ జయరాజ్, వార్డు ప్రజలు, మున్సిపల్ వాటర్ సప్లై సిబ్బంది పాల్గొన్నారు.

## చైర్మెన్ పదవి రావడం పూర్వజన్మ సుకృతం.



**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి మే 25.**కమాన్ పూర్ మండలంలోని ఆదిపరహస్వామి దేవాలయ చైర్మన్ పదవి తమకు రావడం పూర్వజన్మ సుకృతమని ఆది వరహస్వామి దేవాలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్ అన్నారు. కమాన్ పూర్ మండలం రొంపిగుంట గ్రామంలో శ్రీ ఆదివార స్వామి ఆలయ పాలకవర్గాన్ని రొంపి కుంట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్, డైరెక్టర్లు పిల్లి రాజు,తీగల రాజయ్య గౌడ్,సాగి శ్రీనివాసరావు,తాళ్ల భాగ్యశ్రీ లక్ష్మీనారాయణ,కుందారపు శంకర్,బోస శ్రీనివాస్ గౌడ్, చాట్ల రాయమల్లులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. ఈ పదవి అప్పగించినందుకు ధన్యవాదాలని అన్నారు. అలాగే ఆలయ అభివృద్ధిలో భాగస్వాములు అవుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు గుమ్మడి శ్రీనివాస్ పటేల్, పొన్నగంటి కుమార్,ఉప సర్పంచ్ వడ్నాల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ లు కటకం రవీందర్,కుందారపు బాపు, నాయకులు కమ్మ గోని మల్లయ్య గౌడ్,కోల నరసయ్య,కోల నరేందర్, గుండేటి శ్రీ మూర్తి,గుమ్మడి వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లో బాహ్య మూల్యాంకనం

- విద్యా ప్రమాణాల మెరుగుదలకు విద్యాశాఖ ప్రణాళిక
- రానున్న విద్యా సంవత్సరం నుంచే అమలుకు కసరత్తు
- ఇతర పాఠశాలల టీచర్లతోనే పరీక్షల నిర్వహణ

Telangana school education department

**హైదరాబాద్/మన ప్రజావాణి (మే 25):** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచడమే లక్ష్యంగా పాఠశాల విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకోబోతోంది. ప్రభుత్వబడుల్లో ఇకపై స్థానిక టీచర్లు వేసే మార్కులపైనే ఆధారపడకుండా, విద్యార్థుల సామర్థ్యాన్ని అంచనా వేసేందుకు ఎక్స్ టర్నల్ అసెస్ మెంట్ (బాహ్య మూల్యాంకనం) విధానాన్ని ప్రవేశపెట్టాలని యోచిస్తోందని తెలిసింది. అన్నీ అనుకూలిస్తే వచ్చే విద్యా సంవత్సరం నుంచే ఈ విధానాన్ని అమలు చేసే దిశగా అడుగులు వేస్తోందని సమాచారం. ప్రస్తుతం పదో తరగతి ఫలితాల్లో ఏటా 90 శాతానికి పైగా ఉత్తీర్ణత నమో దవుతున్నా, విద్యార్థుల వాస్తవ అభ్యసన సామర్థ్యంపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. జాతీయ స్థాయి నేషనల్ అచీవ్ మెంట్ సర్వే నివేదికల ప్రకారం. ఎనిమిదో తరగతి చదువుతున్న చాలామంది విద్యార్థులు రెండో తరగతి పాఠాలను కూడా ధారాళంగా చదవలేకపోతున్నారని తేలింది. ప్రాథమిక గణిత సమస్యలను సాధించడంలోనూ విఫలమవు తున్నా రు. ప్రస్తుతం అమల్లో ఉన్న నిరంతర సమగ్ర మూల్యాంకనం విధానంలో ఆయా పాఠశాలలటీచర్లే పరీక్షలు నిర్వహించి మార్కు లు వేస్తుండటంతో, విద్యార్థుల అసలు లోపాలు బయట పడటం లేదని అధికారులు భావిస్తున్నారు.

**బాహ్య మూల్యాంకనం ఎలాసాగుతుందంటే..**

విద్యార్థుల ప్రతిభను నిష్పాక్షికంగా అంచనా వేసేందుకు ఈ కొత్త విధానంలో కఠినమైన నిబంధనలు ఉండనున్నాయి. పరీక్షలు నిర్వహించే సమయంలో సంబంధిత పాఠశాల టీచర్లకు ఎటువంటి సంబంధం ఉండదు. బయటి టీచర్ల పర్యవేక్షణ మాత్రమే ఉంటుంది. ఇతర పాఠశాలల టీచర్లను ర్యాండమ్ గా ఎంపిక చేసి పరీక్షల పర్యవేక్షణకు పంపుతారు. పరీక్షల తేదీలు, సబ్జెక్టుల వివరాలను రహస్యంగా ఉంచుతారు. ఒక పాఠశాల విద్యార్థులు రాసిన జవాబు పత్రాలను మరో పాఠశాల ఉపాధ్యాయులతో మూల్యా ంకనం చేయి స్తారు. తద్వారా పారదర్శకత పెరుగుతుందని విద్యాశాఖ అధి కారులు భావిస్తున్నారు. ఫలితాలను సబ్జెక్టులవారీగా ఆన్ లైన్ లో నమోదుచేసి, విద్యార్థులు ఎక్కడ వెనుకబడ్డారో విశ్లేషిస్తారు.

**లోపాలను సరిదిద్దేందుకే ఈ నిర్ణయం..**

ఈ విధానంలో విద్యార్థుల వెనుకబాటును గుర్తించి, అవసరమైన చర్యలు తీసుకు నేందుకు వీలుంటుందని విద్యా శాఖ అధి కారులు భావిస్తున్నారు. ఏ యే సబ్జెక్టుల్లో విద్యార్థులు బల హీనంగా ఉన్నారో గుర్తించి, అక్కడ బోధనా పద్ధతులను మెరుగుప రచడమే ఈ విధానం ముఖ్య ఉద్దేశ్యమని అధికారులు అంటున్నారు. విద్యా శాఖ ఉన్నతాధికారులు సిద్ధం చేసిన ఈ ప్రతిపాదనను త్వరలోనే ప్రభుత్వ అనుమతికి పంపనున్నట్లు తెలిసింది. ప్రభుత్వం ఆమోదిస్తే వచ్చే విద్యాసంవత్సరం నుంచి రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో బాహ్య మూల్యాంకనాన్ని ప్రవేశపెట్టనున్నారు.

# ఆర్టీసీ రిటైర్మెంట్ ఉద్యోగుల బకాయిలు వెంటనే చెల్లించాలి

- హుజురాబాద్ డిపో ముందు ధర్నా
- డిపో మేనేజర్ కివినతి పత్రం
- రిటైర్ ఉద్యోగులకు ప్రత్యేకమైన వైద్య సౌకర్యం కల్పించాలి
- భార్యాభర్తలకు సూపర్ లగ్జరీ లో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించాలి







**జమ్మికుంట మే 25 (ప్రజావాణి)**ఆర్టీసీ ఉద్యోగులుగా30 నుండి 40 సంవత్సరాల మధ్యలో వివిధ హోదాలోసర్వీస్ చేసి అతి తక్కువ జీతాలతో రిటైర్మెంట్ అయినాము మధ్యతరగతి జీవితాలు మావి అయినా గాని ఆర్టీసీ మేనేజ్మెంట్ ప్రభుత్వము మాకు ఇవ్వవలసిన బకాయిలుఇంతవరకు చెల్లించకపోవడం దారుణమైన విషయం ఇప్పుడు మా హక్కులను మేము డిమాండ్ చేస్తున్నాం1ఆర్ పి ఎస్ 20017 బకాయిలను వెంటనే చెల్లించాలి లీవ్ ఇన్ కాస్మెంటు గ్రాజివిటీ తక్షణమే చెల్లించాలి2. 2021 నుండి 2024 వరకు 11% బకాయిలు చెల్లించాలి3వైద్యము ప్రయాణ సౌకర్యాలు

తార్నాకలో రిటైర్ ఉద్యోగులకు ప్రత్యేకమైన వైద్య సౌకర్యం కల్పించాలిభార్యాభర్తలకు సూపర్ లగ్జరీ లో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించాలి4పిఎఫ్ పెన్షన్ లోసాంక్షన్ చేయడంలో జాప్యం జరుగుతుంది. త్వరగా పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాం2017 నుండి 2026 వరకు సుమారు 15 వేల మంది దాకా రిటైర్మెంట్ ఉద్యోగులకు ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా చెల్లించకపోవడం బాధాకరం. మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీకి నెలకు 400 కోట్లు ప్రభుత్వ నిధులు విడుదల చేస్తుందని చెప్తున్నారు మా బకాలు ఎందుకు జాప్యం జరుగుతుందో చెప్పాలి

గత ఎనిమిది సంవత్సరాలగా రిటైర్మెంట్ అయిన ఉద్యోగులు దాదాపు300మందిఅనారోగ్యానికిగురైచనిపోయినారు అయినా కూడా మేనేజ్మెంట్లకు చలనం లేదు ప్రభుత్వం మేనేజ్మెంట్ స్పందించాలనిరాష్ట్రవ్యాప్తంగా డిపోల గేటు ధర్నా మేనేజ్మెంట్ కు వినతిపత్రంకార్యక్రమంలోభాగంగాహుజురాబాద్ డిపోలో గేటు ధర్నా మేనేజ్మెంట్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది వయసు పైబడి ఉన్న ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న మాకు ప్రభుత్వం మేనేజ్మెంట్ స్పందించి ఆర్టీసీ రిటైర్మెంట్ ఉద్యోగుల బకాయిలు చెల్లించాలని న్యాయమైనడిమాండ్.పరిష్కరించాలని కోరుకుంటూ ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ టీఎస్ సింగ్ వి వి ఆర్ రెడ్డి ఏ ఆర్ రెడ్డి జి.శుభవార్ధన్ వేల్పుల ప్రభాకర్ బోద సుదర్శన్.మట్టెడఐలయ్య జిఎం రెడ్డి ఎండి ఖాదర్ ఏం బి చారి పిఆర్ మొగిలి తదితరులు పాల్గొన్నారు

# కార్మికులు యంత్రాలు కాదు.. మనుషులు.

- కార్మిక సంఘం సిఐటియు.
- యాభై డిగ్రీల ఎండల్లో అలమటిస్తున్న కార్మికులు.
- వెంటనే ఓసిపిత్రీ పని వేళలు మార్చాలి.
- బ్రాంచ్ కార్యదర్శి కుంట ప్రవీణ్ కుమార్ డిమాండ్.



**గోదావరిఖని, మన సమగ్ర ప్రజావాణి మే 25:**సింగరేణి సంస్థకు రక్తాన్ని చెమటగా మార్చి లాభాలు తెచ్చిపెడుతున్న కార్మికులను యాజమాన్యం కేవలం యంత్రాలుగా చూస్తోందే తప్ప,వారి ప్రాణాలకు కనీస విలువ ఇవ్వడం లేదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయు బ్రాంచ్ కార్యదర్శి కుంట ప్రవీణ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రామగుండం టు ఏరియా ఓసిపి త్రీ ప్రాజెక్టులో పని వేళలు మార్చాలని డిమాండ్ చేస్తూ కొద్దిరోజులుగా కార్మికులు ఆందోళన చెందుతున్న యాజమాన్యం పట్టించుకోవడంలేదని కార్మికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు బ్రాంచ్ సెక్రటరీ కుంట ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... ప్రస్తుతం ఎండలు యాభై డిగ్రీలు దాటిపోతున్నా,ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులో కార్మికులకు కనీసం తాగడానికి మంచినీటి సౌకర్యం కూడా కల్పించలేని దుస్థితిలో యాజమాన్యం ఉందన్నారు.కార్మికుల ఓట్లతో గెలిచిన గుర్తింపు సంఘం, ప్రాతినిధ్య సంఘాలు నోట్లో లడ్డు పెట్టుకొని,నోరు మెదపకుండా యాజమాన్యానికి తొత్తులుగా మారాయని ధ్వజమెత్తారు.పని వేళలు మార్చడం వల్ల కంపెనీకి ఎలాంటి నష్టం జరగదని,తక్షణమే మొదటి షిఫ్ట్ సమయాన్ని ఉదయం ఒక గంట ముందుగా ప్రారంభించి,మధ్యాహ్నం ఒంటి గంట తర్వాత పనులు పూర్తిగా నిలిపివేయాలని డిమాండ్ చేశారు.అలాగే రెండవ షిఫ్ట్ కార్మికులకు ఒక గంటల వెసులుబాటు కనిపించి పనులు కేటాయించాలన్నారు.మరోవైపు ఓసిపి త్రీ ఫీడర్ల దగ్గర,సీహెచ్‌పీలో పనిచేస్తున్న కార్మికులు బొగ్గు దుమ్ముతో విలవిలలాడుతున్నారని, కార్మికులతో పాటు పరిసర ప్రాంత ప్రజలు కూడా ఇబ్బందులు పడుతున్నారని యాజమాన్యం వెంటనే డస్ట్ నియంత్రణ చర్యలు చేపట్టాలని కోరారు.కార్మికులు కేవలం లాభాలు ఆర్జించే యంత్రాలు కాదు,వారిని మనుషుల్లా చూడండని హితవు పలికారు.వెంటనే పని వేళలు మార్చకపోతే సిఐటియు ఆధ్వర్యం లో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సహాయక కార్యదర్శి రాంప్రసాద్, అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ వినేష్, ఫిట్ కమిటీ సభ్యులతో పాటు,సూపర్వైజర్లు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతు సమస్యలను పక్కదారి పట్టిస్తున్న పరస్పర విమర్శలు

- మక్కా, వడ్ల కొనుగోళ్లు వెంటనే పూర్తి చేయాలని బీజేపీ డిమాండ్
- ఈ నెల 27న పెద్దపల్లిలో 'రైతు గోస -- బీజేపీ భరోసా' బస్సు యాత్ర



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, మే 25**రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికార, ప్రతిపక్ష పార్టీల ప్రజాప్రతినిధులు పరస్పర విమర్శలతో పక్కదారి పట్టిస్తున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి విమర్శించారు. ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ప్రజా సమస్యలపై దృష్టి పెట్టకుండా పరస్పరం ఆరోపణలు చేసుకుంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "రైతు గోస -- బీజేపీ భరోసా" బస్సు యాత్ర ఈ నెల 27న పెద్దపల్లి జిల్లాలో కొనసాగనుందని తెలిపారు. ఈ యాత్ర కాటారం, మంథని, పెద్దపల్లి ప్రాంతాల్లో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా సోమవారం పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించిన బీజేపీ నాయకులు, అక్కడ వడ్లు మరియు మక్కా కొనుగోళ్లలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిశీలించారు. రైతులకు బీజేపీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో తీవ్ర జాప్యం, అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కనీస సదుపాయాలు కూడా కల్పించలేదని, గన్నీ సంచులు, తాడులు, హమాలీలు అందుబాటులో లేరని తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని మిల్లులకు తరలించిన తర్వాత నాణ్యత పేరుతో తిరస్కరిస్తున్నారని, దీనిపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పదేళ్ల పాలనలో అవినీతి, అక్రమాలు జరిగాయని ఆరోపించిన బీజేపీ నేతలు, ప్రస్తుత ఎమ్మెల్యే విజయరమణరావు పాలనలో కూడా కమిషన్లు, మైనింగ్ మాఫియా, బ్లాక్‌మెయిల్ రాజకీయాలు పెరిగాయని విమర్శించారు. ఇద్దరు నేతలు ప్రజా సమస్యలను పరిష్కరించకుండా పరస్పరం సవాళ్లు విసురుకుంటున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే మధ్య సిండికేట్ రాజకీయాలు నడుస్తున్నాయని, మిల్లర్లతో కుమ్మక్కై రైతుల కష్టార్జితాన్ని దోచుకునే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. తెలంగాణలో రానున్న రోజుల్లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని, అధికారంలోకి వచ్చిన తర్వాత అవినీతి, అక్రమాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల మహేష్, జిల్లా ఉపాధ్యక్షుడు సౌదరి మహేందర్, జిల్లా కార్యదర్శి శివంగారి సతీష్, పట్టణ అధ్యక్షుడు పెంజర్ల రాకేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు వెలుగులు వస్తే సమాజానికి చీకటే...

- సింగరేణి..ప్రజలకు రక్షణ బీఆర్ఎస్, టీబీజీకేఎస్ మాత్రమే.
- వేల ఉద్యోగాలు ఇచ్చే అవకాశం ఉన్న ఒక్కరికి ఉద్యోగం ఇవ్వని దుర్గతి.
- కాంగ్రెస్ నిజస్వరూపం చూసి మేధావులు బయటకు వస్తుండ్రు.
- సింగరేణిలో కేసీఆర్ అమలు చేసినవి తప్ప కొత్తగా చేసిందేమీ లేదు.
- ఇక్కడ కార్మికులు...అక్కడ కర్షకులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు.
- దేశానికి వెలుగులు అందించే కార్మికులు గొప్పగా ఆలోచన చేయాలి.
- గేట్ మీటింగ్‌లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్.





**రామగిరి, మన సమగ్ర ప్రజావాణి మే 25:**కాంగ్రెస్ పార్టీ తన నిజస్వరూపాన్ని ఏనాడు విస్మరించలేదని,ఆ పార్టీకి ఎప్పుడు వెలుగులు వస్తే అప్పుడు సమాజానికి చీకటే అలుముకుంటుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. సోమవారం సింగరేణి ఆర్జీ త్రీ డివిజన్ ఓసీపీ టూ గేట్ మీటింగ్ లో టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి తో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు.పదేండ్ల పాటు సింగరేణి సంస్థను అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన బీఆర్ఎస్,టీబీజీకేఎస్‌లు ఇటు సింగరేణికి,అటు ప్రజలకు రక్షణ అని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 420 హామీలు,ఆరు గ్యారెంటీలతో మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ సింగరేణి కార్మికులకు 250గజాల స్థలం,20 లక్షల రూపాయలు ఇస్తామని చెప్పి మోసం చేసిందని,ఈ ప్రాంతంలో ఎవరికైనా ఒక్కరికి స్థలం,పైసలు ఇచ్చిండ్లా అని ఆయన ప్రశ్నించారు.రెండేళ్ల కాలంలోనే కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపం తెలిసి అనేక మంది బయటకు వస్తున్నారని,ముందుగానే గ్రహించిన జీవన్‌రెడ్డి,విద్యా కమిటి చైర్మన్ ఆకునూరి మురళీ లాంటి కాంగ్రెస్‌ను వీడారని ఆయన గుర్తు చేశారు.కమ్యూనిస్టు ఆలోచనలు ఉన్నవారు ఇప్పటికైనా బయటకు రావాల్సిన అవసరం ఉందన్నారు.ఎన్నికలు వస్తే మొసలి కన్నీళ్లతో మన ముందుకు వచ్చి మళ్లీ మోసం చేసే ప్రమాదం ఉందని ఆయన గుర్తు చేశారు. సింగరేణి ఓసీ టూ లో ఎక్కడెక్కడి వారో వచ్చి పని చేసేవారని,కానీ ఈనాడు పరిసర ప్రాంతాల వారు ఇక్కడ కార్మికులుగా పని చేస్తున్నారని,అలాగే వ్యవసాయ రైతులుగా ఉన్నారని వీరంతా ప్రభుత్వ పనితీరుతో ఎంత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో అర్థం అవుతుందన్నారు. ఇటు కార్మికులను,అటు కర్షకుల పరిస్థితులు ఈనాడు మనకు కల్లకు కట్టినట్లు కన్పిస్తుందన్నారు.ఆనాడు గొప్ప గొప్ప మాటలు చెప్పితే వాళ్ల నోటికి మొక్కాలని కేసీఆర్ అన్నారని,ఇన్నీ హామీలు ఎలా అమలు చేస్తరని అడిగితే సంపద సృష్టిస్తం...కడుపు కట్టుకుంటం.. ప్రజలకు పంచుతమని ఎవరు వినని గొప్ప మాటలు చెప్పి ఈనాడు గద్దెను ఎక్కిండ్లని అన్నారు. ఇటీవల జరిగిన ఒక రిటైర్డ్‌మెంట్ కార్యక్రమానికి వెళ్తే అక్కడ కార్మికుల కండ్లలో ఆనందం చూడలేదని,కన్నీళ్లే కన్పించాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డిపెండెంట్ కార్మికులను అన్‌ఫిట్ చేస్తున్నారని,ఇంకా ఆనాడు తమ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన డిపెండెంట్ ఉద్యోగాలపై ఎంక్వైరీ చేస్తమంటున్నారని ఆయన అన్నారు.మీరు ఓట్లేసిన ఎమ్మెల్యేలు ఎక్కడ ఉంటున్నరో కనబడుతరలేదు,మంథని ఎమ్మెల్యే మాత్రం హైదరాబాద్‌లోనే ఉంటానని చెప్పినా ఆయనకే అవకాశం ఇచ్చారని అన్నారు. పదేండ్ల అన్ని రంగాల్లో ముందుకు పోయిన సంస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని, కార్మికులను ఇబ్బందులు పెడుతన్నారని ఆయన వాపోయారు.ఆనాడు సింగరేణి సంస్థ భూసేకరణలో ముందు వరుసలో నిలిచి సంస్థకు అండగా నిలిచామని, కార్మికులకు,అగిపోయిన వారసత్వ ఉద్యోగాలు తీసుకువచ్చినట్లు ఆయన గుర్తు చేశారు.సింగరేణి కార్మికులు తెలంగాణ ఉద్యమంలో సింహభాగం ఉన్నారని,నలభై రోజుల పైచిలుకు సమ్మె చేసి కార్మికులు ఏ నాయకుడు ఎలా ఉంటడని ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉండదని, ఇక కమ్యూనిస్టు పార్టీ పని అయిపోయిందన్నారు.ఖమ్మంలో ఇండ్లను కూలగొడుతుంటే ఒక్కరు కూడా ముందుకు పోలేదని ఆయన వివరించారు.కింది నుంచి పైవరకు ఇండ్లను కూల గొట్టడం,ఉద్యోగాలు తొలగిం చడం,భూములు గుంజుకోవడం, రియల్ ఎస్టేట్ దందాల కోసమే కాంగ్రెస్ పని చేస్తుందని ఎద్దేవా చేశారు. దేశానికి రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ శ్రేయస్కరం కాదని, ఆనాడే మహాత్మా గాంధీ చెప్పిండని,ఇవాల స్పష్టంగా కనిపిస్తుం దన్నారు.బారత రాజ్యాంగం ఇచ్చిన అంబేద్కర్ నుంచి అట్టుడుగు వర్గాలను మోసం చేసి హింసించిన కాంగ్రెస్ ఆనాడు అంబేద్కర్‌ను అవమానపర్చిం దన్నారు. కేసీఆర్ దళిత బంధు ఇస్తే అంబేద్కర్ అభయహస్తం 12లక్షలు ఇస్తమని మోసం చేసిండ్లన్నారు. సింగరేణిలో క్వాంటిన్ లు బాగు చేస్తమని మోసం చేశారని, ఏనాడైనా మన పిల్లల చదువుల గురించి, తల్లిదండ్రుల ఆరోగ్యం గురించి ఆలోచన చేసిండ్లా అని ప్రశ్నించారు. ఆనాడు కేసీఆర్ అమలు చేసినవే తప్ప కొత్తగా అమలు చేస్తన్నవి ఏమీ లేదన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రజాపాలన చూసి ప్రజలు ఒక నిర్ణయానికి వచ్చిండ్లని సమయం ఎప్పుడు వస్తదని ఎదురు చూస్తున్నరన్నారు. మూడు ఓట్లు ఉన్న కుటుంబానికి 40ఏండ్లు అధికారం ఇస్తే 35వేల ఓట్లు ఉన్న కులానికి నాలుగు ఏండ్లు అవకాశం ఇచ్చిండ్లని ప్రజాస్వామ్య విలువలు ఏ విధంగా ఉన్నయో అర్థం కావడం లేదన్నారు.సింగరేణి కార్మికులు మాత్రమే రాష్ట్రాన్ని రక్షించగలుగు తరన్నారు.ఐటీ మినిష్టర్ చేతిలో ఉద్యోగాలు ఉన్నా ఒక్కరికి ఇప్పించలేదని,ఒక్క ఇండస్ట్రీ ప్రతిపాదన లేదన్నారు.ఈ ప్రాంతంలో సహజ వనరులు ఉన్నా వాటి ద్వారా పరిశ్రమల ఏర్పాటుపై దృష్టి పెట్టడం లేదన్నారు. వేల సంఖ్యలో ఉద్యోగాలు ఇచ్చే అవకాశం ఉన్నా ఆ దిశగా మంత్రి ఆలోచన చేయడంలేదని,ఎన్నికలు వస్తే ఇస్త్రీ లేని బట్టలు వేసుకుని వచ్చి మనల్ని మళ్లీ మోసం చేయాలని చూస్తారని అన్నారు.సింగరేణి కార్మికులు గొప్పగా ఆలోచన చేసి సమయం దొరికినప్పుడల్లా చర్చ పెట్టాలని,ప్రజలను చైతన్యం చేయాలని ఆయన ఈసందర్భంగా పిలుపునిచ్చారు.

# వడదెబ్బ నివారణకు తక్షణ సహాయక చర్యలు చేపట్టాలి వినతి



**గరిడేపల్లి ప్రజావాణి మే 25:** గరిడేపల్లి మండల తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేసి సంబంధిత ఆర్ఐ కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది సిపిఎం మండల కార్యదర్శి ఎస్ కె యాకూబ్ మాట్లాడుతూ ఎండలు రాష్ట్రవ్యాప్తంగా 45 ,46 డిగ్రీల ఉండటం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు కావున ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాలు దృష్టిలో పెట్టుకుని మధ్యాహ్నం 12 గంటల నుండి నాలుగు గంటల వరకు మజ్జిగ ప్యాకెట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఓరస్ ప్యాకెట్లు గ్రామాల్లో గ్రామ పంచాయతీల దగ్గర ప్రజలందరి పిలిచి ఎండ తీవ్రత గురించి గ్రామసభలు ఏర్పాటు చేసి ప్రజలకు వివరించాల్సిన బాధ్యత అధికారుల మీద ఉందని కోరారు దాంతోపాటు గ్రామాల్లో మంచినీటి సౌకర్యం పై విచారించి మంచినీటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు కిందిస్థాయి ఉద్యోగులని ఎండలు దృష్టిలో పెట్టుకొని సమన్యాయం పాటించి కిందిస్థాయి ఉద్యోగాలను కూడా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉందని కోరారు ఎలక్ట్రిసిటీ అధికారులని మండల పరిషత్ మరియు ఆల్ డిపార్ట్మెంట్ అధికారులతో ఓ కమిటీ ఏర్పాటు చేసి అధికారులు పురమాయించి గ్రామసభలు ఏర్పాటు చేసి మంచినీటిపై కరెంటుపై ఎండ తీవ్రత పై ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ల వలన జరిగే ఉపయోగం గురించి అన్నిటిపై తగు చర్యలు తీసుకునేటట్టుగా తాసిల్దార్ వెంటనే మీటింగ్ కండక్ట్ చేయాలని సిపిఎం పార్టీ విజ్ఞప్తి చేసింది ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మండల సైదులు కార్యంగుల పాపయ్య ఆర్ నాగరాజు చిలకపత్రి జీలకర్ర పెంటయ్య మార్కపొడి వీరస్వామి నంద్యాల పిచ్చిరెడ్డి విజయ్ బెజ్జం గోపి రాములమ్మ రాచమల్ల సుధాకర్ మండవ వెంకటమ్మ మరవరపు నాగయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారుద

# మాజీ కో ఆప్షన్ అంతిమయాత్రలో పాల్గొన్న నాయకులు.



**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి మే 25.** కమాన్ పూర్ మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు ఇంతియాజ్ అంతిమయాత్రలో వివిధ పార్టీల నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు. సోమవారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని జామా మస్జిద్ నుండి కబ్రిస్తాన్ వరకు అంతిమయాత్రలో పాల్గొన్నారు.పాల్గొన్న వారిలో స్థానిక సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, సింగల్ విండో చైర్మన్ భాస్కరరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ అన్వర్,మాజీ జడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి,లొంక కేసారం మాజీ సర్పంచ్ మంజూర్,యువజన కాంగ్రెస్ నాయకుడు మేహరాజ్ ఖాన్, ఉప సర్పంచ్ రఫిక్ సోహెల్, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్, మాజీ సర్పంచ్ కొంతం సత్యనారాయణ,ఆది వరహాస్వామి ఆలయ డైరెక్టర్లు పిల్లి రాజు,బూస శ్రీనివాస్,మంథని మాజీ కో ఆప్షన్ సభ్యుడు యాకూబ్, మాజీ ఉపసర్పంచ్ కలిముద్దీన్,మాజీ సింగల్ విండో చైర్మన్ భద్రపు మల్లేష్,నాయకులు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి,గడప కృష్ణమూర్తి, గంట రాజిరెడ్డి,లల్లు,షౌకత్ ఖాన్,మతిన్ ఖాన్,తోట చంద్రయ్య,టిఆర్ఎస్ నాయకులు తాటికొండ శంకర్,బొంగోని అనిల్ గౌడ్, బిజెపి నాయకులు మట్ట శంకర్ శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**ప్రజలు సమర్పించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.వేంసూరు మండలం భీమవరం గ్రామానికి చెందిన కంచపోగు సురేష్ తన కుమారుడు అభిషేక్ కు బెస్ట్ అవైలబుల్ స్కూల్ లో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారికి రాస్తూ నిబంధన ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం అర్బన్ మండలం, అల్లిపురం గ్రామానికి చెందిన పి.భవాని తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పిడి హౌసింగ్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఏన్కూరు మండలం తిమ్మారావుపేట గ్రామానికి చెందిన ఆంజనేయులు తన తాతకి సర్వే నెంబర్ 30 లో 9 ఎకరాల 38 గుంటలు భూమి ఉందని, అందులో నాలుగు ఎకరాల 38 గుంటల భూమి వేరే వ్యక్తి మీద పట్టా అయిందని అది రద్దు చేసి తమ భూమి తిరిగి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించండి...

- వివిధ ప్రాంతాల ప్రజల నుండి 85 అర్జీల స్వీకరణ.
- పెండింగ్ లేకుండా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్.




**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 25** వివిధ సమస్యల పై ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు , రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి లతో కలిసి , వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 85 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 45 , జిల్లా గ్రామీణాభివృది 12 , సర్వే ల్యాండ్ 17 , హౌసింగ్ 3 , మున్సిపాలిటీ 4 , జిల్లా గ్రామీణాభివృది , పంచాయతీ , యస్ సి కార్పొరేషన్ , విద్యా , శాఖలకు ఒక్కటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి , వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో ఘనంగా మహిళా వారోత్సవాలు...

- మహిళా వారోత్సవాల పోస్టర్లు ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్.
- మహిళా వారోత్సవాల సందర్భంగా తొలి రోజు ఫుడ్ మేళ.
- ఎనీమియా,స్క్రీనింగ్ పరీక్షలను పరిశీలించిన కలెక్టర్.
- 25 మంది గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు పూర్తి.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 25** 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళా , శిశు , వికలాంగుల , వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సముదాయంలో నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల్లో భాగంగా తొలి రోజు నిర్వహించిన ఫుడ్ మేళాను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సోమవారం రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళల ఆరోగ్యం , భద్రత , పోషకాహారంపై పలు సూచనలు చేశారు. అనంతరం మహిళా వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేయించారు. మేళాలో తక్కువ ఖర్చుతో అధిక పోషకాలు అందించేలా మహిళలు తయారు చేసిన వంటకాలను పరిశీలించి , వాటి తయారీ విధానం , పోషక విలువల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మహిళలు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవరుచుకోవాలని సూచించారు. అనంతరం భువనగిరి అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఎనీమియా , స్క్రీనింగ్ పరీక్షలను పరిశీలించారు. ఈ పరీక్షలకు 25 మంది గర్భిణీలు హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి , జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు , డీఆర్ఓ జయమ్మ , ఆర్డీవో కృష్ణారెడ్డి , డీఆర్డీఓ నాగిరెడ్డి , జిల్లా వైద్యాధికారి మనోహర్ , సీడీపీవోలు వెంకటరమణ , శైలజ , స్వరాజ్యం , యామిని , మహిళా సాధికారత బృందం , సూపర్వైజర్లు , అంగన్‌వాడీ టీచర్లు , సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరా మహిళ శక్తిమహిళలకు చీరల పంపిణీ

- మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి అధ్యక్షతన ప్రారంభించారు





**జమ్మికుంట మే 25 (ప్రజావాణి):**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఇందిరా మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం సోమవారం మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి అధ్యక్షతన ప్రారంభించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళ సంఘాలలోని సభ్యులకు సంఘంలో లేని మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారుఈ చీరల పంపిణీ కార్యక్రమం మరో మూడు రోజు లు ఉంటుందని ఆయన తెలిపారుమహిళలు మీ వార్డులలో పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు కౌన్సిలర్ మాచర్ల రాజు వార్డు ఆఫీసర్ గోపి భాస్కర్ గుంటి సాయికృష్ణ సి ఎల్ అర్పిలు జ్యోతి మంజుల అర్పిలు సరళ రజిత లతో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు

# మహిళా సంఘాలకు సౌర విద్యుత్ ప్లాంట్లు...?

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 25:**తెలంగాణలో మహిళా స్వయం సహాయక సంఘాలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ భారీ ప్రాజెక్టులను ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. మహిళలు ఆర్థికంగా , సామాజికంగా , రాజకీయంగా , సాధికారతను మరింత బలోపేతం చేయాలని లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం సోమవారం రోజు నుంచి ఈ నెల 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా మహిళా వారోత్సవాలు నిర్వహిస్తుంది , ప్రజా పాలన -ప్రగతి ప్రణాళి కలో భాగంగా గ్రామీణ మహిళల స్వయం సహాక సంఘాల సభ్యులను భాగ స్వామ్యులను చేస్తూ..సోమవారం కొన్ని జిల్లా ప్రాంతాల్లోని మహిళా సమైక్య సభ్యులకు మంజూరైన సోలార్ విద్యుత్ ప్లాంట్లను ప్రభుత్వం ప్రారంభించింది ,మొత్తం 1,000 మెగావాట్ల సోలార్ ప్లాంట్ మహిళా సంఘాలకు కేటాయిం చగా , తొలి దశలో 6 మెగావాట్ల ప్లాంట్లలో విద్యుత్తు ఉత్పత్తి ప్రారంభం కానుంది. మహిళా సంఘాల సభ్యులే ఈ ప్లాంట్లను నిర్వహిస్తూ విద్యుత్ ను విక్రయించడం ద్వారా స్థిరమైన ఆదాయం పొందనున్నారు.




## సబ్సిడీ పచ్చిరొట్టె,జీలుగు విత్తనాలను పంపిణీ చేసిన చేగుంట మండల మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెంగల్ రావు....



**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** చేగుంట పట్టణ కేంద్రం లోని ఆగ్రోస్ 2 రైతు ఉత్పత్తిదారుల సంస్థ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన సబ్సిడీ పచ్చిరొట్టె,జీలుగు విత్తనాలను పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా చేగుంట మార్కెట్ కమిటీ చైర్మన్ తాడెం వెంగళ్ రావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టి అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, పట్టణ సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మెహమ్మద్ ముజామిల్, షాప్ యజమాని అల్లం శ్రీకాంత్ యాదవ్, ఊరడి యాదగిరి యాదవ్, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరంలో ప్రభుత్వ విప్ ఐలయ్య దంపతుల ప్రత్యేక పూజలు...

- పెళ్లిరోజు సందర్భంగా అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామిని దర్శించుకున్న విప్ బీర్ల అయిలయ్య-అనిత దంపతులు





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 25 :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గల కాకినాడ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య సతీమణి బీర్ల అనితల 25 వ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నవరం దేవస్థానంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన శ్రీ సత్య నారాయణ స్వామి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించి , ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆలేరు నియోజకవర్గ ప్రజలు సుఖ శాంతులతో , తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించారు. అలాగే తమ 25వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యక్షంగా , చరవాణి ద్వారా, సామాజిక మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ బీర్ల అయిలయ్య-అనిత దంపతులు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులతో ప్రజాసేవలో మరింత నిబద్ధతతో ముందుకు సాగుతా మని వారు తెలిపారు.

## రైతు గోస బీజేపీ భరోసా



**మన ప్రజావాణి. మంతని ప్రతినిధి. మంథని మే 27** నాడు మంత్రులు పర్యటించబోయే బిజెపి ఎమ్మెల్యేలు ఎంపీల బృందం బస్సు యాత్రతో రైతుగోస బిజెపి భరోసా అనే పేరుతో కార్యక్రమం జరుగుతుంది దీనికి ముందస్తుగా బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి ముందస్తుగావ్యవసాయ మార్కెట్ ను సందర్శించడం జరిగింది కొనుగోలులో కూడా ప్రతి బస్తాలకు మూడు కిలోల చొప్పున క్వింటా లకు 6 కిలోలు అదనంగా తూకం వేస్తూ అటు అధికారులు ఇటు రైస్ మిల్లర్లు నడ్డి విరుస్తుంటే మంత్రి శ్రీధర్ బాబు ఏం చేస్తున్నాడు గ్రేడింగ్ పేరుతో అదనం తూకం వేస్తూ రైతులను నట్టేట ముంచుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గోసపెడుతుందని విమర్శించారు తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు ఎమ్మెల్యేలు ఎంపీల బృందం కాటారం మీదుగా మంథనిలో పర్యటించి అనంతరం పెద్ద పెల్లిలో యాత్ర కొనసాగిస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టేముక్కల సురేష్ రెడ్డి కొండపాక సత్య ప్రకాష్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల మహేష్ మహేందర్ సతీష్ సంతోష్ నారాయణ సాగర్ శంకర్ ఎలుక సదానందం చాంద్ పాషా పాల్గొన్నారు

## సీఎం రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర యాదవ - ఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ రఘునాథ్ యాదవ్



**శేరిలింగంపల్లి,మే 25(మన సమగ్ర ప్రజావాణి):-** తెలంగాణ రాష్ట్ర యాదవ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది.ఈ సందర్భంగా రఘునాథ్ యాదవ్ మాట్లాడుతూ,సీఎం గారు నాకు ప్రత్యేకంగా అభినందనలు తెలపడమే కాకుండా,యాదవ సమాజ సమగ్ర అభివృద్ధికి,సంక్షేమానికి భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యలపై అమూల్యమైన సలహాలు, దిశానిర్దేశం చేశారు.యాదవ సోదరుల అభ్యున్నతి కోసం నా వంతుగా అంకితభావంతో పని చేస్తానని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారికి హామీ ఇవ్వడం జరిగింది.నాపై నమ్మకం ఉంచి ఇంతటి బృహత్తర బాధ్యతను అప్పగించిన సీఎం రేవంత్ రెడ్డి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ



**గరిడేపల్లి ప్రజావాణి మే 25:**గరిడేపల్లి మండలంలోని కొత్తగూడెం గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు మాజీ సర్పంచ్ నకిరేకంటి ప్రసాద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ నకిరేకంటి సుధా నాగరాజు , బీఆర్ఎస్ మాజీ అధికార ప్రతినిధి రామ్ సైదులు,మాట్లాడుతూ మాజీ సర్పంచ్ ప్రసాద్ ఫౌండేషన్ (NP)ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. ప్రసాద్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి సేవలు చేస్తున్న ఫౌండేషన్ చైర్మన్ నకిరేకంటి రమేష్ ని అభినందించారు.అదేవిధంగా ఉపాధి కూలీలు మజ్జిగ తాగడం వలన ఎండ తీవ్రత నుంచి ఉపశమనం కలుగుతుందన్నారు. ఉపాధి పనులకు వచ్చే కూలీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు వెళ్లొద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గుగులోతు గోపి, ఫీల్డ్ అసిస్టెంట్ కాంపటి రామదేవి, నాయకులు బొల్లేపల్లి గురు, బండి కార్తీక్ , ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు....

# ఆగస్టు 15లోపు యాతాలకుంట టన్నెల్ లైనింగ్ పనులు పూర్తి చేయాలి

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**ఆగస్టు 15లోపు యాతాలకుంట టన్నెల్ లైనింగ్ పనులను ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు.సత్తుపల్లి మండలం యాతాలకుంట గ్రామంలో నిర్మాణంలో ఉన్న యాతాలకుంట టన్నెల్ ను సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు దివాకర్ టిఎస్, అంకిత్, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ లను వెంట తీసుకొని మంత్రి స్వయంగా ట్రాక్టర్ నడుపుకుంటూ టన్నెల్ లోపలికి వెళ్లి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలు అందించడం ఇక్కడి ప్రజల చిరకాల స్వప్నమని అన్నారు. ఏటూరునాగారం నుంచి పాపికొండల వరకు గోదావరి పరివాహక ప్రాంతం ఉన్నప్పటికీ ఇప్పటి వరకు ఆ జలాలను వినియోగించు కోలేకపోయామని తెలిపారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ఖమ్మం సరిహద్దుల వరకు వచ్చినా సిల్ట్ సమస్యలు, ఇతర ప్రాంతాల ఆయకట్టు కారణంగా జిల్లాకు నీరు అందలేదని అన్నారు.నాగార్జునసాగర్ ఎడమ కాలువ కొంత మేర ఉపశమనం ఇచ్చినా, ఖమ్మం జిల్లా ఎత్తైన ప్రాంతంలో ఉండటంతో గోదావరి జలాలను వినియోగించుకోవాలంటే లిఫ్ట్ ఇరిగేషన్ మాత్రమే మార్గమని తెలిపారు. ఎన్టీఆర్ హయాం నుంచి ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరకు ప్రతి ముఖ్యమంత్రిని ఖమ్మం జిల్లాకు లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేయాలని కోరుతూ పోరాడానని పేర్కొన్నారు.1997-98లో నాగార్జున సాగర్ నుంచి శ్రీశైలం రైట్ లైన్ కెనాల్ వరకు లిఫ్ట్ పనులను రెండున్నర సంవత్సరాల్లో పూర్తి చేశామని, అదే సమయంలో దేవాదుల, దుమ్ముగూడెం లిఫ్ట్ ప్రాజెక్టులను ప్రతిపాదించామని తెలిపారు. నిధుల కొరత కారణంగా అప్పట్లో దేవాదుల ప్రాజెక్ట్ మాత్రమే ప్రారంభమైందన్నారు. వైఎస్సార్ హయాంలో దుమ్ముగూడెం ప్రాజెక్టును ఇందిరాసాగర్, రాజీవ్ సాగర్ పేర్లతో తీసుకువచ్చారని, రాష్ట్ర విభజన అనంతరం ఇందిరాసాగర్ హెడ్‌వర్క్స్ ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లిపోవడంతో పాటు అవసరమైన అనుమతులు కూడా లేకపోవడంతో ప్రాజెక్ట్ ముందుకు సాగలేదని అన్నారు.రాష్ట్ర ఏర్పాటు అనంతరం అప్పటి ముఖ్యమంత్రిపై ఒత్తిడి తెచ్చి దుమ్ముగూడెం ప్రాజెక్టును ముందుకు తీసుకువచ్చామని, ఈ ప్రాంతానికి శ్రీ సీతారాములతో ఉన్న అనుబంధం కారణంగా దీనికి సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అని పేరు పెట్టామని తెలిపారు.2016లో 13 వేల కోట్ల పరిపాలనా అనుమతులు వచ్చినప్పటికీ గత ప్రభుత్వ హయాంలో పనులు చాలా నెమ్మదిగా సాగాయని అన్నారు. 100 కిలోమీటర్ల ప్రధాన కాలువ, మూడు పంప్ హౌస్‌లు మాత్రమే పూర్తయ్యాయని, ప్రస్తుతం నాలుగో పంప్ హౌస్ పనులు కొనసాగు తున్నాయని, వాటిని పూర్తి చేస్తామని చెప్పారు. సత్తుపల్లి ట్రంక్‌లో భాగమైన యాతాలకుంట టన్నెల్ ద్వారానే ప్రధాన కాలువ నుంచి నీరు సరఫరా అవుతుందని వివరించారు.గత ప్రభుత్వం టన్నెల్ నిర్మించాలా, పైపులైన్ వేయాలా అనే విషయంలో నిర్ణయం తీసుకోలేదని, భద్రాచలం పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఒత్తిడి తీసుకువచ్చి పెండింగ్ పనులను ప్రారంభించామని తెలిపారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టుపై 10 వేల కోట్లు ఖర్చు చేశామని, మరో 7 నుంచి 8 వేల కోట్లు వెచ్చిస్తే కాలువల పనులు పూర్తి చేసి ప్రాజెక్టును పూర్తి స్థాయిలో పూర్తి చేయవచ్చని పేర్కొన్నారు.రాజీవ్ లింక్ కాలువను ఆరు నెలల్లో పూర్తి చేశామని, వచ్చే జూన్ నాటికి గోదావరి జలాలతో వైరా ప్రాజెక్టును నింపి లక్షన్నర ఎకరాలకు సాగునీరు అందిస్తామని తెలిపారు. యాతాలకుంట టన్నెల్ పూర్తైతే మరో లక్ష ఎకరాలకు గోదావరి జలాలు అందుతాయని పేర్కొన్నారు.యాతాలకుంట టన్నెల్ పనులు 16 నెలల క్రితం ప్రారంభమై, ఏజెన్సీ అధికారులు రాత్రింబవళ్లు కష్టపడి టన్నెల్ నిర్మాణాన్ని పూర్తి చేశారని అభినందించారు. టన్నెల్ లైనింగ్ పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని, రెండు వైపులా పనులు వేగవంతం చేయాలని సూచించారు. వచ్చే వర్షాకాలానికే యాతాలకుంట టన్నెల్ ద్వారా గోదావరి జలాలు బేతుపల్లి చెరువుకు చేరాలనేది తన కోరిక అని అన్నారు.ప్రధాన కాలువ భూసేకరణ పూర్తి చేసిన కలెక్టర్ లకు మంత్రి అభినందనలు తెలిపారు. డిస్ట్రిబ్యూటరీ కాలువల కోసం ఇంకా 11వేల ఎకరాల భూమి అవసరమని, భూసేకరణపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గత ప్రభుత్వం డిస్ట్రిబ్యూటరీ కాలువలను నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం సవరించిన అంచనాలకు ఆమోదం తెలిపిందని తెలిపారు.మొదట పినపాక,తరువాత కొత్తగూడెం, అశ్వారావుపేట నియోజకవర్గాలకు ఈ ఏడాదిలోనే ప్రయోజనం చేకూరుతుందని, కాలువల పనులు త్వరగా పూర్తవ్వాలంటే ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులు రైతులతో సమన్వయం చేసి భూసేకరణకు సహకరించాలని కోరారు.యాతాలకుంట టన్నెల్ లైనింగ్ పనులు ఆగస్టు 15లోపు పూర్తి చేయాలని, ఏ సమస్య వచ్చినా వెంటనే ఎమ్మెల్యేలు, కలెక్టర్ల దృష్టికి తీసుకురావాలని ఏజెన్సీకి సూచించారు.లి భూమి ఇచ్చిన రైతులకు మంచి పరిహారం అందిస్తున్నామని, ప్రాజెక్ట్ కోసం రైతులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మొత్తం 7 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని, జూలూరుపాడు టన్నెల్ పూర్తైతే పాలేరు వరకు గోదావరి జలాలు చేరుతాయని, ఖమ్మం జిల్లాలో మొత్తం 10 లక్షల ఎకరాలు సాగునీటి పరిధిలోకి వస్తాయని మంత్రి తెలిపారు.జూలూరుపాడు టన్నెల్ టెండర్ ప్రక్రియ పూర్తయ్యిందని, యాతాలకుంట టన్నెల్ లైనింగ్ అనంతరం జూలూరుపాడు టన్నెల్ పనులు వేగవంతం అవుతాయని అన్నారు. భూసేకరణ సమస్యలను త్వరగా పరిష్కరించి పనులు పూర్తి చేయాలని సూచించారు. డిస్ట్రిబ్యూటరీ కాలువల పనులు స్థానిక ఎమ్మెల్యేలు, రైతుల సహకారంపైనే ఆధారపడి ఉన్నాయని చెప్పారు.గోదావరి జలాలు అందితే ఆయిల్‌పామ్ సాగు విస్తృతంగా పెరుగుతుందని, రైతుల ఆదాయం గణనీయంగా పెరుగుతుందని మంత్రి తెలిపారు. ఉద్యాన పంటలకు తక్కువ నీరు సరిపోతుందని, ఒక ఎకరం వరి సాగు నీటితో ఐదు ఎకరాల ఆయిల్‌పామ్ సాగు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. వరి సాగులో ఎరువులు, మార్కెటింగ్, అకాల వర్షాలు రైతులను ఇబ్బంది పెడుతున్నాయని అన్నారు.దేశంలో ప్రతి పంటను కొనుగోలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణేనని, వరి, మొక్కజొన్న, జొన్నలు, సన్‌ఫ్లవర్ వంటి పంటలను ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ధాన్యం కొనుగోళ్లు ఆలస్యమవుతున్నా యని విమర్శించారు. డీజిల్ సరఫరా, హమాలీల కొరత, గన్నీ బ్యాగుల సరఫరా తగ్గినా తెలంగాణ దేశంలో అత్యధిక ధాన్యం కొనుగోలు చేస్తున్న రాష్ట్రంగా నిలిచిందన్నారు.కేంద్ర ప్రభుత్వం కేవలం కనీస మద్దతు ధర ప్రకటిస్తోందే తప్ప పంటలను కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. రైతుల సమస్యలను రాజకీయాలకు ఉపయోగించుకోవడం సిగ్గుచేటని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో ఏసిపి వసుంధర, ప్రజా ప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులు, రైతులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ పట్టణంలో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం





**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం మే 25:**తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారత, వారి ఆత్మగౌరవానికి పెద్దపీట వేస్తూ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ చీరల' పంపిణీ కార్యక్రమాన్ని.. ఈరోజు మిర్యాలగూడ పట్టణంలోని పలు వార్డులలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -BLR ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మరియు మున్సిపల్ చైర్మన్ లిచిలుకూరి సుధా బాలకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించడం జరిగింది...ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ మహిళల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న మన ప్రభుత్వం, పేద కుటుంబాలకు చెందిన ఆడబిడ్డల ముఖాల్లో చిరునవ్వులు చూడాలనే సంకల్పంతో ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు.. నేడు పట్టణంలోని మహిళలకు స్వయంగా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం ఎంతో సంతోషాన్నిచ్చింది...రాష్ట్రంలో ప్రతి మహిళా ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలనేదే మన ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.. ప్రజా ప్రభుత్వం ఏర్పాటైనా నుంచి మహిళల, పేదల సంక్షేమమే లక్ష్యంగా సన్నబియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ళు, నూతన రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లాంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసింది..అంతేకాదు సహకారక సంఘాలలో పనిచేసే మహిళలకు వడ్డీ లేని రుణాలను 5 లక్షల నుంచి 10 లక్షల వరకు పెంచింది అని అన్నారు.. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలను తీసుకురానుంది అని అన్నారు... అర్హులైన ప్రతి మహిళకూ ఈ సంక్షేమ పథకాలు అందేలా శాసనసభ్యుడిగా నేను , మా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాను అని అన్నారు...

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు...

# గ్రామ పంచాయతీలకు కేంద్రం నిధులు విడుదల...!

- హర్షం వ్యక్తం చేస్తున్న సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు.




**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 25 :**గ్రామ పంచాయతీలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టలాడు తున్న తరుణంలో గ్రామీణ స్థానిక సంస్థల బలోపేతానికి కేంద్ర 16వ ఆర్థిక సంఘం భారీగా నిధులను కేటాయించింది. ముఖ్యంగా గ్రామాల్లో వీధి దీపాల , నిర్వహణ తాగునీటి సరఫరా , పారిశుద్ధ్యం , వంటి ప్రాథమిక సేవలను కొన సాగించడంలో పంచాయతీలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి , కొంత కాలంగా పాలక వర్గాలేని కారణంగా గ్రామ పంచాయతీలకు భారీగా నిధులు నిలిచిపోయాయి దీంతో కేంద్ర ప్రభుత్వం 2026-27 ఆర్థిక సంవత్సరం నుంచి 2030-31 వరకు ఐదేళ్ల కాలానికి గాను తెలంగాణ రాష్ట్రానికి రూ. 9,968 కోట్ల నిధులను మంజూరు చేసింది , దీనితోపాటు ఈ నిధుల వినియోగం , పర్యవేక్షణ , పార దర్శకతపై కేంద్ర ప్రభుత్వం స్పష్ట మైన మార్గ దర్శకాలను జారీ చేసింది. ఈ నిధులను కేవలం గ్రామ పంచాయతీల , మౌలిక సదు పాయాల అభివృద్ధి , తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం , వ్యర్థాల నిర్వహణ , గ్రామీణ రహదారులు , స్ట్రీట్ లైట్‌ల ఏర్పాటు వంటి ప్రజా సేవల కోసమే వినియోగించాలని కేంద్రం స్పష్టం చేసింది. అయితే , ఈ గ్రాంట్లను ఎలాంటి పరిస్థితుల్లో నూ ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు , పెన్షన్ల చెల్లింపుల కోసం ఉపయోగించరాదని ఖచ్చితమైన నిబంధన విధించింది. నిధుల దుర్వినియోగానికి తావు లేకుండా ఉండేందుకు కేంద్రం కఠినమైన పర్యవేక్షణ నిబం ధనలను తెచ్చింది. ప్రతి స్థానిక సంస్థ ఎప్పటికప్పుడు తమ వ్యయ వివరాలను ప్రజలకు అందుబాటు లో ఉంచాలని పేర్కొంది. త్రైమాసిక , వార్షిక పురోగతి నివేదికలను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించాలని , వాటి ఆధారంగా సమగ్ర నివేదికలను రాష్ట్రం కేంద్రానికి సమర్పించాలని ఆదేశించింది. ఆడిట్‌లో ఏవైనా లోపాలు గుర్తిస్తే తక్షణమే సరిదిద్దాలని , అవకతవకలు , నిధుల దుర్వినియోగం జరిగినట్లు తేలితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని దీనిపై తగిన పరిపాలన ఉత్తర్వులు జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఐదేళ్ల కాలానికి ఆర్థిక సంఘం దేశం మొత్తా నికి రూ. 4,35,236 కోట్లను గ్రాంట్లుగా ప్రకటించింది. ఇందులో 80 శాతం నిధులు నేరుగా పంచాయతీలకు , 10 శాతం మండ ల పరిషత్‌లకు , మరో 10 శాతం జిల్లా పరిషత్‌లకు దక్కుతాయి. ఈ నిధులను ఏటా జూన్ , అక్టోబర్ నెలల్లో రెండు విడతల్లో విడుదల చేస్తారు.2026 నాటి అంచనాల ప్రకారం గ్రామీణ జనాభాకు 90 శాతం , రాష్ట్ర వైశాల్యానికి 10 శాతం వెయిటేజీ ఇచ్చారు. ఈ లెక్కన తెలంగాణ గ్రామీణ జనాభాకు 1.92 శాతం , వైశాల్యానికి 0.37 శాతం చొప్పున మొత్తం రూ. 9,968 కోట్ల నిధులుదక్కాయి. దీనితో ఇక గ్రామాలలో పెండింగ్ పనులను ప్రారంభించబోతున్నట్లు ప్రాథమిక సమాచారం.

# రైతుల నియోజకవర్గం పెద్దపల్లి : రైతు సంక్షేమమే లక్ష్యం

- 20 వేల మెట్రిక్ టన్నుల గోదాము నిర్మాణానికి శంకుస్థాపన
- ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మే 25**పెద్దపల్లి నియోజకవర్గం రైతుల అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నామని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ చింతకుంట విజయరమణ రావు అన్నారు. ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామంలో సోమవారం రూ.14 కోట్ల 38 లక్షల వ్యయంతో నిర్మించనున్న 20 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాముకు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు తో కలిసి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో గోదాముల నిర్మాణంపై సరైన దృష్టి పెట్టలేదని విమర్శించారు. పెద్దపల్లి ప్రాంతంలో వరి, మొక్కజొన్న పంటలు భారీ స్థాయిలో పండుతున్నాయని, రైతులకు నిల్వ సదుపాయాల కోసం గోదాములు అత్యవసరమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మార్క్‌ఫెడ్ ద్వారా మక్కజొన్న కొనుగోళ్లు చేపడుతున్నామని తెలిపారు.లాలపల్లి గ్రామంలోనే కో-ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో నాబార్డు సహకారంతో మరో 14 వేల మెట్రిక్ టన్నుల గోదాము నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. రాబోయే రెండున్నర సంవత్సరాల్లో నియోజకవర్గంలో లక్ష మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం గల గోదాములు నిర్మించడమే లక్ష్యమన్నారు.పెద్దపల్లి నియోజకవర్గం లో గత వేసంగి సీజన్‌లో సుమారు 1.92 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి వచ్చిందని, ఈసారి రెండు లక్షల మెట్రిక్ టన్నులకు పైగా వచ్చే అవకాశం ఉందన్నారు. ఎస్సారెస్పీ నీరు, చెరువులు, వాగులు, బావుల ద్వారా సాగునీరు అందడంతో వ్యవసాయం విస్తరించిందని తెలిపారు.రైతులు పంట మార్పిడి పద్ధతులు అవలంబించాలని సూచించిన ఆయన, మొక్కజొన్న, పామాయిల్, కూరగాయలు, పప్పుదినుసులు వంటి మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలని కోరారు. తాను కూడా మూడు ఎకరాల్లో పామాయిల్ తోట వేయబోతున్నట్లు తెలిపారు. ప్రతిపక్ష పార్టీలు రైతులను తప్పుదోవ పట్టిస్తున్నాయని విమర్శించిన ఎమ్మెల్యే, తెలంగాణలో రైతులకు మద్దతు ధరతో కొనుగోళ్లు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎరువుల సరఫరాను పెంచాలని బీజేపీ నాయకులను డిమాండ్ చేశారు.రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని చెరువులు, కుంటలలోని నీటిని వృథాగా విడుదల చేయవద్దని ప్రజాప్రతినిధులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పలువురు సర్పంచులు, మండల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టి చట్టసభల్లో బీసీలకు 50% రిజర్వేషన్లు కల్పించాలి

- బీసీ నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి



విద్యా ఉద్యోగ ఉపాధి రంగాలలో మరియు స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని అలాగే పార్లమెంట్లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి చట్టసభలో బీసీలకు 50% రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు సోమవారం నాడు ఆయన హైదరాబాదులోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయంలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కోశాధికారి వనం సత్యనారాయణ తో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ..... ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బీసీలకు మినహాయింపు ఇవ్వాలని, సుప్రీంకోర్టు మరియు హైకోర్టు జడ్జి ల నియామకంలో బీసీలకు జనాభా ప్రాతిపదికగా ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్రంలో బీసీలకు ఒక ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని అనేక సందర్భాల్లో కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికీ అట్టి విషయాన్ని ప్రభుత్వం పెడ చెవిన పెడుతున్నదని అందువల్ల రాష్ట్రానికి చెందిన బిజెపి పార్టీలోని బిసి నేతలు కేంద్ర పై ఒత్తిడి తెచ్చి కేంద్రంలో బీసీలకు ఒక ప్రత్యేక మంత్రిత్వ శాఖ సాధించుకునేలా గట్టి ప్రయత్నం చేయాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం బీసీలకు సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి బడ్జెట్లో 2 లక్షల కోట్లు కేటాయించి బీసీల అభ్యున్నతి కొరకు వాటిని ఖర్చు చేయాలని అలాగే అన్ని రాష్ట్రాల్లో కూడా బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని తద్వారా బీసీ లలో నైపుణ్యం గల యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి వారి జీవన పరిస్థితి మెరుగుపరిచేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు బీసీ కులాల వారికి విద్యా మరియు ఉద్యోగ రిజర్వేషన్ల ఉన్న క్రిమిలేయర్ ఎత్తివేయాలని ప్రధానంగా విజ్ఞప్తి చేస్తున్నామని దీనిపై పెద్ద ఎత్తున ఉద్యమించేందుకు తగు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు

# ప్రజావాణి అర్జీలకు ప్రాధాన్యత ఇవ్వాలి

- పెండింగ్ లేకుండా సత్వర పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు
- అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, మే 25:**ప్రజావాణిలో స్వీకరించే అర్జీలను అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులకు తక్షణ చర్యల కోసం సూచనలు జారీ చేశారు.సుల్తానాబాద్ మండలం మియాపూర్ గ్రామానికి చెందిన గండి సుగుణ తనకు అంత్యోదయ కార్డు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పించగా, పౌర సరఫరాల శాఖ అధికారులకు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.గోదావరిఖనికి చెందిన సువర్ణ,గోదావరిఖని ఆసుపత్రిలో ఔట్సోర్సింగ్ విధానంలో పేషంట్ కేర్ విభాగంలో పని కల్పించినప్పటికీ 15 రోజులకే తొలగించారని, తిరిగి ఉద్యోగం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ విషయంపై గోదావరిఖని ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు నివేదిక పంపిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.పెద్దపల్లి పట్టణానికి చెందిన మాచర్ల సుగుణ తన భర్త మరణించడంతో వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పించగా, సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మర్కోడులో మహిళా శక్తి భవనాలకు శంకుస్థాపన



**మన ప్రజావాణిపినపాక నియోజకవర్గం మే 26**ఆళ్లపల్లి మండలం మర్కోడు గ్రామపంచాయతీలో సోమవారం 99 రోజుల ప్రజాప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళా శక్తి భవనాల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శ్రావణి గ్రామ సమైక్య, లక్ష్మీ దుర్గ గ్రామ సమైక్య, జ్యోతి గ్రామ సమైక్యలకు రూ.10 లక్షల చొప్పున మహిళా శక్తి భవనాలు మంజూరు చేయగా భూమిపూజ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మర్కోడు గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీమతి సుతారి రమాదేవి, ఉపసర్పంచ్ వగలబోయిన సతీష్ హాజరయ్యారు. మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని వారు తెలిపారు.కార్యక్రమంలో వార్డు సభ్యుడు కొమరం రామారావు, ఆళ్లపల్లి మండల మాజీ ఎంపీపీ పడిగ సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సుతారి కృష్ణ పాల్గొన్నారు. అలాగే శ్రావణి గ్రామ సమైక్య అధ్యక్షురాలు కొమరం తులసమ్మ, కోరం సత్యవతి, లక్ష్మీ దుర్గ గ్రామ సమైక్య అధ్యక్షురాలు బొమ్మెర జయ, జ్యోతి గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు పాయం సుశీల, ఉటూరు పుష్ప, సీసీ పెద్దులయ్య, వేమూరి మాధవి, ఖాూ దొడ్డి రాము, ఇర్ప సమ్మక్క, ఇర్పా నాగేశ్వరరావు, రాంనర్సయ్యతో పాటు సంఘాల లీడర్లు, మహిళా సంఘ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# లోకకల్యాణార్థం పంచమఠాలలో పూజాదికాలు



**నంద్యాల జిల్లా శ్రీశైలం మే 25 (ప్రజావాణి):**లోక కల్యాణార్థం పంచమఠాలలో ఉదయం విశేషంగా అభిషేకం, పుష్పార్చనలు జరిపించబడ్డాయి. ముందుగా ఘంటామఠంలో ఆ తరువాత వరుసగా భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధర మఠాలలో ఈ పూజాదికాలు జరిపించడం జరిగింది. కాగా ఈ రోజు జరిగిన విశేషపూజాదికాలలో ముందుగా అర్చకస్వాములు లోకకల్యాణ సంకల్పాన్నిపఠించారు.ఈ సంకల్పం లో దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలనీ, జనులందరికీ ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలనీ, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని ఘంటామఠంలోని గణపతికి పూజాదికాలు నిర్వహించబడ్డాయి. తరువాత అన్ని మఠాలలో సంప్రదాయబద్దంగా అభిషేకాది అర్చనలను నిర్వహించబడ్డాయి .కాగా శ్రీశైల సంస్కృతిలో చాలాకాలం పాటు మఠాలు ప్రధానపాత్ర పోషించాయి. ప్రస్తుత సాధారణశకం 7వ శతాబ్దం నుంచి నిర్మించబడ్డ ఈ మఠాలు, గర్భాలయం, అంతరాలయం, ముఖమండపం లాంటి నిర్మాణాలను కలిగివుండి, చూడటానికి ఆలయాల మాదిరిగానే కనిపిస్తాయి.కొన్ని శతాబ్దాల నుండి కూడా ఈ మఠాలన్నీ క్షేత్ర ప్రశాంతతలోనూ, ఆలయ నిర్వహణలోనూ, ఆధ్యాత్మికపరంగా, భక్తులకు సదుపాయాలను కల్పించడంలోనూ ప్రధాన భూమికను వహించాయి.శ్రీశైలంలో కొన్ని మఠాలు కాలగర్భములో కలిసిపోగా, ప్రస్తుతం ఆలయానికి దగ్గరలో వాయువ్య భాగాన ఘంటామఠం, భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం,సారంగధరమఠం అనే మఠాలు పంచమఠాలనే పేర్లతో పిలువబడు తున్నాయి. కాగా శిథిలావస్థలో ఉన్న ఈ మఠాలలో ఘంటామఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠాలను దేవస్థానం పూర్తిగా పునరుద్ధరించింది. ప్రాచీన నిర్మాణశైలికి ఎలాంటి విఘాతం కలుగకుండా ఈ పునర్నిర్మాణ పనులు పూర్తి చేయబడ్డాయి. అదేవిధంగా భీమశంకర మఠానికి తగు మరమ్మతులు కూడా చేయబడ్డాయి.ఈ మఠాలలోని దేవతామూర్తులకు నిత్యధూపదీప నివేదన కైంకర్యాలు జరిపించడం జరుగుతుంది.


# ఆళ్లపల్లిలో భవనాలు, MS భవనాలకు భూమిపూజ



**మన ప్రజావాణిపినపాక నియోజకవర్గం మే 25** ఆళ్లపల్లి మండల కేంద్రంలో సోమవారం గ్రామ సర్పంచ్ వాసం సుష్మిత మరియు మహిళా సామాఖ్య ఆధ్వర్యంలో భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన VO భవనాలు, మండల సమాఖ్య MS భవనం, మీా గోదాముల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మహిళా సంఘాలకు శాశ్వత వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని నిర్వాహకులు తెలిపారు. మహిళల ఆర్థికాభివృద్ధి, సమావేశాలు మరియు సంఘాల కార్యకలాపాలకు ఈ భవనాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో రోజా VO, ప్రగతి VO, శ్రీ వెంకటేశ్వర VO, శ్రీ మంజునాథ VO అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు. అలాగే మండల సమాఖ్య అధ్యక్షులు, కార్యదర్శులు, APM, CC, NREGS అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు మహిళా సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# వీర్లపాలెం గ్రామపంచాయతీ లో గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగం, గురించి నల్గొండ జిల్లా కలెక్టర్ కలిసిన వీర్లపాలెం గ్రామస్తులు





**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం మే 25:**దామరాచర్ల మండలం విషయం: వీర్లపాలెం గ్రామపంచాయతీ లో గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగం, డబుల్ బిల్లులు డ్రా చేయడం మరియు అక్రమ ఎంబీలు నమోదు చేయడంపై విచారణ జరిపించి రికవరీ చేయవలెనని వినతి.మేము వీర్లపాలెం గ్రామపంచాయతీ వార్డు సభ్యులు మరియు గ్రామస్థులు వినమ్రంగా వినతిచేస్తున్నాము.మా గ్రామపంచాయతీలో గతంలో నిర్వహించిన పనులకు ఇప్పటికే ఎంబీలు నమోదు చేసి బిల్లులు డ్రా చేయబడినప్పటికీ, అదే పనులను మళ్లీ చేసినట్లుగా తప్పుడు ఎంబీలు నమోదు చేసి మరోసారి బిల్లులు డ్రా చేయడం జరుగుతోంది. ముఖ్యంగా

1. గతంలో గ్రామంలో వీధి లైట్లు ఏర్పాటు చేయబడగా, వాటికి సంబంధించిన బిల్లులు ఇప్పటికే డ్రా చేయబడినవి. తిరిగి అదే పనులు చేసినట్లుగా చూపించి మళ్లీ బిల్లులు డ్రా చేయడం జరుగుతోంది.
2. గ్రామపంచాయతీ ట్రాక్టర్ రిపేర్ పనులకు గతంలోనే బిల్లులు డ్రా చేసినప్పటికీ, మళ్లీ ట్రాక్టర్ రిపేర్ చేసినట్లుగా తప్పుడు ఎంబీలు నమోదు చేసి మరోసారి బిల్లులు డ్రా చేయడం జరిగింది.
3. గ్రామంలో మంచినీటి రిపేర్ పనులకు కూడా గతంలోనే బిల్లులు తీసుకున్నప్పటికీ, మళ్లీ అదే పనులు చేసినట్లుగా చూపించి బిల్లులు డ్రా చేయడం జరిగింది.
4. అనేక పనులను CSR నిధుల ద్వారా నిర్వహించినప్పటికీ, అదే పనులను గ్రామపంచాయతీ పనులుగా చూపించి గ్రామ పంచాయతీ ఖాతా నుండి సంబంధం లేని వ్యక్తుల ఖాతాలకు నిధులు బదిలీ చేయడం జరిగింది. దీనికి సంబంధించిన వివరాలను మీకు అందజేస్తున్నాము. కావున ఈ అంశంపై కూడా విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవలసిందిగా మనవి చేస్తున్నాము
5. సంబంధం లేని ఫోటోలు మరియు లొకేషన్‌లను పంచాయతీ పోర్టల్‌లలో అప్‌లోడ్ చేసి తప్పుడు సమాచారాన్ని చూపిస్తూ గ్రామపంచాయతీ నిధులను పక్కదారి పట్టిస్తున్నారని మా అనుమానం. ఈ విషయంపై కూడా సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవలసిందిగా ప్రార్థిస్తున్నాము.
6. గ్రామపంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ మరియు ఉప సర్పంచ్‌లు గ్రామపంచాయతీ తీర్మానాలు లేకుండా పనులు చేయడం, అలాగే వార్డు సభ్యుల ఆమోదం లేకుండానే పనులు జరిగినట్లుగా చూపించి బిల్లులు డ్రా చేయడం జరుగుతోంది
7. పై విషయాలపై పలుమార్లు గ్రామపంచాయతీ తీర్మానాలు, జరిగిన పనుల వివరాలు మరియు సంబంధించిన ఎంబీల వివరాలు ఇవ్వాలని కార్యదర్శిని కోరినప్పటికీ, ఎలాంటి సమాచారం మాకు అందించలేదు.
8. ముందుగా 01-02-2026 నుండి 31-03-2026 వరకు 19,53,504/- (అక్షరాల పంతొమ్మిది లక్షల యాభై మూడు వేల ఐదు వందల నాలుగు రూపాయలు) డ్రా చేయడం జరిగింది. అనంతరం 23-05-2026 తేదీన ?15,49,015/- (అక్షరాల పదిహేను లక్షల నలభై తొమ్మిది వేల పదిహేను రూపాయలు) కూడా డ్రా చేయడం జరిగినది. ఈ మొత్తాల ఖర్చులపై సమగ్ర విచారణ జరిపించి, అక్రమాలు నిరూపితమైతే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ నిధులను రికవరీ చేయవలసిందిగా మనవి చేస్తున్నాము.కాబట్టి, వీర్లపాలెం గ్రామపంచాయతీ లో జరిగిన అన్ని పనుల తీర్మానాలు, ఎంబీలు, బిల్లులు మరియు నిధుల వినియోగంపై పూర్తి స్థాయి విచారణ జరిపించి ప్రభుత్వ సొమ్మును కాపాడవలసిందిగా కోరినారు

ఈ కార్యక్రమం లో వీర్లపాలెం వార్డు సభ్యులు, గ్రామస్థులు దామచర్ల మండలం వీర్లపాలెం గ్రామపంచాయతీ

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

- జ్యోతి ప్రజ్వలనతో మహిళా వారోత్సవాలకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి..



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా మే25:**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా కుల్కచర్ల మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన మహిళా వారోత్సవాల్లో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులు,ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన వివిధ వంటకాల ప్రదర్శనను వీక్షించి,సే నో టు జంక్ ఫుడ్,పై మహిళలకు అవగాహన కల్పించారు.ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలని,సంప్రదాయ ఆహారాన్ని ప్రోత్సహించాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.మహిళా,శిశు సంక్షేమం మరియు గ్రామీణాభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మహిళల కోసం అనేక సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు.మహిళా సాధికారతే సమాజ అభివృద్ధికి మూలస్తంభమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు,స్థానిక కాంగ్రెస్ నాయకులు,ప్రజాప్రతినిధులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ప్రారంభం

● క్రీడలతో మానసిక ఉల్లాసం, స్నేహభావం: సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి







**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి, మే 25 (ప్రజావాణి)::**జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామంలో సోమవారం ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. గ్రామ సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి క్రీడాకారులు,గ్రామస్తులతో కలిసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామంలో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం శుభపరిణామమని హర్షం వ్యక్తం చేశారు. క్రీడల ద్వారా మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వం లభించడమే కాకుండా, యువతలో మంచి స్నేహభావం, సామాజిక సేవా దృక్పథం పెరుగుతాయని తెలిపారు. సోమవారం ప్రారంభమైన ఈ క్రికెట్ టోర్నమెంట్ మూడు రోజుల పాటు గ్రామంలో ఉత్సాహభరితంగా సాగనుంది. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచిన విజేతలకు 5వేల రూపాయలు, ద్వితీయ స్థానంలో రన్నరప్ గా నిలిచిన వారికి 3వేల రూపాయల నగదు బహుమతులు అందజేయనున్నట్లు సర్పంచ్ ప్రకటించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్ రావు, వార్డు సభ్యులు శ్యామల, స్వప్న, రమేష్, రవి, రాయమల్లు, బక్కయ్య, యాదగిరి, మాజీ సర్పంచ్ రాజేశం, మాజీ ఉప సర్పంచ్ భూమయ్యలతో పాటు గ్రామ క్రీడాకారులు, యువకులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## మర్రివాడలో నీటి సమస్యకు ప్రత్యేక చర్యలు



**మంథని నియోజక వర్గం, మే 25, ప్రజావాణి:** వేసవి కాలంలో నీటి కొరతను దృష్టిలో ఉంచుకొని మంథని మున్సిపాలిటీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. మర్రివాడ ప్రాంతంలో నూతన కరెంట్ బోర్‌తో పాటు సింటెక్స్ వాటర్ ట్యాంక్‌ను మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు పెంటరి రాజు, ఎల్లంకి వంశీధర్, ఇతర ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

## బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జూకంటి రాజాగౌడ్....



**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం :**శాసనమండలి సభ్యులు శ్రీ బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ గారి జన్మదినం సందర్భంగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారిని మర్యాదపూర్వకంగా స్వగృహంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జూకంటి రాజ గౌడ్ వారికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జూకంటి రాజాగౌడ్ ఆకాంక్షించారు.

## 18 ఏళ్లకు కలిసిన మాసుల గోపి స్నేహితులు కలుసుకున్నారు...



**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** చేగుంట మండలంలోని వడియారం గ్రామంలో మైనంపల్లి ఫంక్షన్ హాల్ లో 18 ఏళ్లకు కలిసిన మాసుల గోపి స్నేహితులు. చేగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2007-2008 సంవత్సరం పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మాసుల గోపి స్నేహితులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 18 ఏళ్లకు కలిసిన మాసుల గోపి స్నేహితులు ఒక్కొక్కరు కలుసుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. పూర్వ ఉపాధ్యాయులు బాలకృష్ణ, మనోహర్ రావు, చాలా లక్ష్మణ్,రాజేశ్వరి పాల్గొనగా పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులకు శాశ్వత సన్మానించి,మెమెంటో అందజేసి విద్యార్థుల పాత జ్ఞాపకాలు గుర్తు తెచ్చుకున్నారు.

## ఈదురు గాలులతో కూడిన అకాల వర్షం బీభత్సం



**బెజ్జంకి, మే 25 (ప్రజావాణి):**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని కళ్లేపల్లి గ్రామంలో ఆదివారం సాయంత్రం కురిసిన ఈదురు గాలులతో కూడిన అకాల వర్షం భారీ నష్టాన్ని మిగిల్చింది. బలమైన గాలులకు తోడు వర్షం కురవడంతో గ్రామంలో పలుచోట్ల ఇండ్ల రేకులు ఎగిరిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. చింతకింది ఎల్లయ్య తండ్రి రాజయ్య (మాదిగ) ఇంటి రేకులు పూర్తిగా గాలికి కొట్టుకుపోగా, చేలుకల రజిత (ఓసీ), బొల్లుమల్ల రాజు (మాల), దొంతి వీరయ్య (చాకలి), బుర్ర స్వాతి (గౌడ్) ఇండ్ల రేకులు కూడా తీవ్రంగా దెబ్బతిన్నాయి. అలాగే గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోని రేకులు కూడా ఈదురు గాలులకు ఎగిరిపోయాయి. అకాల వర్షం, బలమైన గాలుల ప్రభావంతో గ్రామంలోని పలుచోట్ల విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. ఈ ఘటనతో గ్రామస్తులు భయాందోళనలకు గురయ్యారు. నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం తక్షణ సహాయం అందించి ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు

## భారత రాష్ట్ర సమితిపై వ్యాఖ్యలు సిగ్గుచేటు

- భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండన
- బీఆర్ఎస్ విద్యార్థి విభాగం కంచర్ల రవి గౌడ్.

**రాజన్న సిరిసిల్ల /ప్రజావాణి :**తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు చేసిన వ్యాఖ్యలను భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్ తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడి ప్రజల ఆశయాలను నెరవేర్చిన బీఆర్ఎస్ పార్టీపై అసత్య ఆరోపణలు చేయడం బీజేపీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన బీఆర్ఎస్ పార్టీపై విమర్శలు చేసే ముందు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల గతి




ఏమైందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి యువతను మోసం చేసిన బీజేపీ నాయకులు ఇప్పుడు తెలంగాణపై విషప్రచారం చేయడం దురదృష్టకరమని అన్నారు. రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వం విస్మరించిందని, ప్రజల దృష్టి మళ్లించేందుకే బీఆర్ఎస్‌పై నిరాధార ఆరోపణలు చేస్తోందని విమర్శించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచి సామాన్య ప్రజలపై భారం మోపిన బీజేపీకి తెలంగాణ అభివృద్ధిపై మాట్లాడే నైతిక హక్కు లేదని పేర్కొన్నారు. కే . చంద్రశేఖర్ రావు నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. తెలంగాణ ఉద్యమ చరిత్ర తెలియకుండా మాట్లాడే నాయకులు ముందుగా తమ పార్టీ వైఫల్యాలపై ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. తెలంగాణ ప్రజలు బీజేపీ మోసపూరిత రాజకీయాలను గమనిస్తున్నారని, సరైన సమయంలో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఇకపై బీఆర్ఎస్‌పై అసత్య ప్రచారాలు కొనసాగితే బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా భారీ నిరసన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మట్టే శ్రీనివాస్, ఆరెల్లి వినయ్ కుమార్, సదుల శేఖర్, కోడం వెంకటేశం, మల్యాల ప్రవీణ్,ఎస్.కె అక్రమ్,నవీన్ రాజు,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్కారు బడుల్లోకి విద్యార్థులను చేర్పించండి..

- ఆర్థికంగా నష్ట పోకుండా ఉండాలంటే ప్రభుత్వ బడుల్లో విద్యార్థులు ను చేర్పించండి
- ప్రైవేట్ స్కూళ్లు కాలేజీలు ఫీజులు భారీ స్థాయిలో పెంచారు..
- సర్కారీ బడుల్లో చదువే విద్యార్థులకు మంచి అవకాశాలు ఉన్నాయి..
- ఉచిత బోజనముం, బ్యాగులు, పుస్తకాలు యూనిఫారం ఇస్తున్న ప్రభుత్వం పాఠశాలలు
- విద్యార్థుల ఉత్తీర్ణత సంఖ్య భారీగా పెరిగింది
- విద్యాశాఖ అధికారులు స్పష్టం చేశారు

**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం లోనీ ప్రభుత్వబడుల్లో విద్యార్థులను చేర్పించాలని విద్యాశాఖ అధికారులు స్పష్టం చేస్తున్నరు.. ఏడాది సర్కారీ బడుల్లో చదువే విద్యార్థులకు మంచి అవకాశం ఉంది. ప్రైవేట్ పాటశాలు ల్లో చదివే విద్యార్థులు కంటే సర్కార్ బడుల్లో చదువే విద్యార్థులకు




మంచి అవకాశం ఇవ్వాలని డిమాండ్ ఉంది..ఎన్నడు లేని విధంగా ఏడాది సర్కారు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఉత్తీర్ణత. పెరిగాయి మీ రూపాయి ఖర్చు లేకుండ ప్రభుత్వం పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు కోసము ఏటా కోట్లాది రూపాయలు ప్రజాధాన్ని ప్రభుత్వం వ్యయము చేస్తుంది. నిష్ణాతులైన ఉపాధ్యాయులు తో పాటు అవసరమైన ఆటస్థలం ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నాయి. అందుకు తగిన పీఈటీలు అంటే ఆటలు నేర్పే ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నారు. ఎక్కువగా ప్రభుత్వ పాఠశాలలో క్రీడాకారుల్లో పాల్గొన్నారు విద్యార్థులు రాష్ట్రస్థాయి కేంద్ర స్థాయి ఆటలు పోటీల్లో



మంచి ఫలితాలు తీసుకొచ్చారని ఆయా పాఠశాల సంబంధించిన ప్రధానోపాధ్యాయులు పేర్కొంటున్నారు. దీనికి తోడు సన్న బియ్యం వంటకాలు, చిక్కటి కంది పప్పు, కోడి గుడ్లు వంటి వాటిని ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు రోజు అందిస్తున్నారు. పాఠ్య పుస్తకాల తో పాటు ఏడాది నోటుబుక్కులు ఇతర జామెంట్రీ బాక్స్ లు ప్లాంట్ కూడా అందిస్తున్నారు
విద్యార్థులు తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా ముందుకు రావాలని పలు విద్యాసంస్థలు కోరుతున్నాయి..

## మైన్ డైమండ్ షో నీ ప్రదర్శించిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ చందానగర్

- మైన్ డైమండ్ షో కి ముఖ్యఅతిథిగా సింగర్ జాహ్నవి
- మే 24 నుండి మే 31 వరకు డైమండ్ షో ప్రదర్శన

**శేరిలింగంపల్లి,మే25(మన సమగ్ర ప్రజావాణి):-**ప్రపంచంలో అతి పెద్ద జ్యూవెలరీ సంస్థ ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తమ చందానగర్ షోరూంలో "మైన్ డైమండ్స్ షో"ని ప్రారంభించింది. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ అతి వేగంగా పెరుగుతున్న నమ్మకమైన జ్యూవెలరీ బ్రాండ్ మలబార్ గ్రూప్ సంబందించిన మూలమైన సంస్థ. ఈ సంస్థ తమ చందానగర్ షోరూంలో ప్రత్యేక వజ్రాభరణాల ప్రదర్శనను ప్రారంభించారు. ఈ డైమండ్ షోని ముఖ్య అతిధులుగా సింగర్ జాహ్నవి, వినియోగదారులు,శ్రేయోభిలాషులు, మరియు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు. ఈ డైమండ్ షోలో రోజూ ధరించే నగలు,వివాహ ఆభరణాలు,లైట్ వెయిట్ ఆభరణాలు,పురుషుల ఆభరణాల సముదాయాన్ని అందిస్తున్నారు మీకు నచ్చి సొంతం చేసుకొనే విధంగా కేవలం మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ చందానగర్ షోరూంలో 24 మే నుండి 31 మే,2026 వరకు ఈ డైమండ్ షో కొనసాగుతుంది. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నిబద్ధతలో



భాగంగా,తమ వినియోగదారులకు 12 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుంది. ఖచ్చితమైన తయారీ ధర,రాళ్ల బరువు,నికర బరువు మరియు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి,ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ,పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారం మరియు వజ్రాల పై 100 శాతం విలువ.నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన (హెచ్ యు ఐ డి)బంగారం,అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28-పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన(ఐ జి ఐ) మరియు (జి ఐ ఏ)ధృవీకరించిన వజ్రాభరణాలు,బైబ్యాక్ గ్యారెంటీ, నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్,జీవితకాల నిర్వహణ మరియు బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ







వంటి వాగ్దానాలను అందిస్తుంది.

## ధాన్యం లోడ్ తో వచ్చిన లారీలు వెంటనే అన్లోడ్ చేయాలి...

● యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 25**రైస్ మిల్లుల వద్ద ధాన్యం లోడ్ తో వచ్చిన లారీలు వెంట వెంటనే అన్లోడ్ చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. సోమవారం రోజు బీబీనగర్ భట్టు గూడెంలోనీ కాదంబరి రైస్ మిల్లు , పోచంపల్లి మండలం పెద్ద రావులపల్లి లోని సోమేశ్వర రైస్ మిల్లును జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంక రెడ్డి లతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం రైస్ మిల్లులో దాన్యం లోడు లారీలు ఎన్ని ఉన్నాయని ఆరా తీశారు. లోడ్ తో వచ్చిన లారీలను ఎప్పటికపుడు అన్లోడ్ చేయాలన్నారు. ప్రతి రోజు ధాన్యం లోడుతో ఎన్ని లారీలు మిల్లుకు వస్తున్నాయి అని అడిగి తెలుసుకున్నారు. ఒక్కో లారీ అన్లోడ్ చేయడానికి ఎంత



సమయం పడుతుందని అడిగి తెలుసుకొని వచ్చిన వెంటనే హమాలీలతో అన్లోడ్ చేయించాలన్నారు. ధాన్యం అన్లోడ్ చేయడం కోసం మిల్లులో హమాలీలు సరిపడా ఉన్నారా.. లేదా..అని ఆరా తీసి సరిపడ హమాలీలు లేకపోతే ఎక్కువ మందిని పెట్టుకొని ధాన్యం దిగుమతి చేయాలన్నారు. ఎట్టి పరిస్థితి లోనూ మిల్లుల



వద్ద ధాన్యం లోడ్ తో వచ్చిన వాహనాలు ఆగడానికి వీలు లేదన్నారు.ఏ రోజు వచ్చిన లారీ ఆరోజే అన్లోడ్ చేసి పంపించాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వెంట వెంటనే లారీలను తిరిగి పంపించాలన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి రోజా రాణి , మండల తాసిల్దార్లు శ్రీనివాస్ రెడ్డి,శ్యాంసుందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# ఆగస్టు 15లోపు యాతాలకుంట టన్నెల్ లైనింగ్ పనులు పూర్తి చేయాలి

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు
- వచ్చే వర్షాకాలానికే బేతుపల్లి చెరువుకు గోదావరి జలాలు చేరాలి.
- డిస్ట్రిబ్యూటరీ కాలువల భూసేకరణలో రైతులు, ప్రజాప్రతినిధులు సహకరించాలి
- యాతాలకుంట టన్నెల్ ను పరిశీలించిన మంత్రి తుమ్మల










**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (మే 25):** ఆగస్టు 15లోపు యాతాలకుంట టన్నెల్ లైనింగ్ పనులను ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సత్తుపల్లి మండలం యాతాలకుంట గ్రామంలో నిర్మాణంలో ఉన్న యాతాలకుంట టన్నెల్ ను సోమవారం రోజు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు అంకిత్, దివాకర్ టిఎస్, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణలను వెంట తీసుకొని మంత్రి స్వయంగా ట్రాక్టర్ నడుపుకుంటూ టన్నెల్ లోపలికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలు అందించడం ఇక్కడి ప్రజల చిరకాల స్వప్నమని అన్నారు. ఏటూరునాగారం నుంచి పాపికొండల వరకు గోదావరి పరివాహక ప్రాంతం ఉన్నప్పటికీ ఇప్పటి వరకు ఆ జలాలను వినియోగించుకోలేకపోయామని తెలిపారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ఖమ్మం సరిహద్దుల వరకు వచ్చినా సిల్ట్ సమస్యలు, ఇతర ప్రాంతాల ఆయకట్టు కారణంగా జిల్లాకు నీరు అందలేదని అన్నారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ కొంత మేర ఉపశమనం ఇచ్చినా, ఖమ్మం జిల్లా ఎత్తైన ప్రాంతంలో ఉండటంతో గోదావరి జలాలను వినియోగించుకోవాలంటే లిఫ్ట్ ఇరిగేషన్ మాత్రమే మార్గమని తెలిపారు. ఎన్టీఆర్ హయాం నుంచి ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరకు ప్రతి ముఖ్యమంత్రిని ఖమ్మం జిల్లాకు లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేయాలని కోరుతూ పోరాడానని అన్నారు.

1997-98లో నాగార్జున సాగర్ నుంచి శ్రీశైలం రైట్ లైన్ కెనాల్ వరకు లిఫ్ట్ పనులను రెండున్నర సంవత్సరాల్లో పూర్తి చేశామని, అదే సమయంలో దేవాదుల, దుమ్ముగూడెం లిఫ్ట్ ప్రాజెక్టులను ప్రతిపాదించామని తెలిపారు. నిధుల కొరత కారణంగా అప్పట్లో దేవాదుల ప్రాజెక్ట్ మాత్రమే ప్రారంభమైందన్నారు. వైఎస్సార్ హయాంలో దుమ్ముగూడెం ప్రాజెక్టును ఇందిరాసాగర్, రాజీవ్ సాగర్ పేర్లతో తీసుకువచ్చారని, రాష్ట్ర విభజన అనంతరం ఇందిరాసాగర్ హెడ్‌వర్క్స్ ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లిపోవడంతో పాటు అవసరమైన అనుమతులు కూడా లేకపోవడంతో ప్రాజెక్ట్ ముందుకు సాగలేదని అన్నారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం అప్పటి ముఖ్యమంత్రిపై ఒత్తిడి తెచ్చి దుమ్ముగూడెం ప్రాజెక్టును ముందుకు తీసుకువచ్చామని, ఈ ప్రాంతానికి శ్రీ సీతారాములతో ఉన్న అనుబంధం కారణంగా దీనికి సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అని పేరు పెట్టామని తెలిపారు. 2016లో 13 వేల కోట్ల పరిపాలనా అనుమతులు వచ్చినప్పటికీ గత ప్రభుత్వ హయాంలో పనులు చాలా నెమ్మదిగా సాగాయని అన్నారు. 100 కిలోమీటర్ల ప్రధాన కాలువ, మూడు పంప్ హౌస్‌లు మాత్రమే పూర్తయ్యాయని, ప్రస్తుతం నాలుగో పంప్ హౌస్ పనులు కొనసాగు తున్నాయని, వాటిని పూర్తి చేస్తామని చెప్పారు. సత్తుపల్లి ట్రంక్‌లో భాగమైన యాతాలకుంట టన్నెల్ ద్వారానే ప్రధాన కాలువ నుంచి నీరు సరఫరా అవుతుందని వివరించారు. గత ప్రభుత్వం టన్నెల్ నిర్మించాలా, పైపులైన్ వేయాలా అనే విషయంలో నిర్ణయం తీసుకోలేదని, భద్రాచలం పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఒత్తిడి తీసుకువచ్చి పెండింగ్ పనులను ప్రారంభించామని తెలిపారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టుపై 10 వేల కోట్లు ఖర్చు చేశామని, మరో 7 నుంచి 8 వేల కోట్లు వెచ్చిస్తే కాలువల పనులు పూర్తి చేసి ప్రాజెక్టును పూర్తి స్థాయిలో పూర్తి చేయవచ్చని అన్నారు. రాజీవ్ లింక్ కాలువను ఆరు నెలల్లో పూర్తి చేశామని, వచ్చే జూన్ నాటికి గోదావరి జలాలతో వైరా ప్రాజెక్టును నింపి లక్షన్నర ఎకరాలకు సాగునీరు అందిస్తామని తెలిపారు. యాతాలకుంట టన్నెల్ పూర్తైతే మరో లక్ష ఎకరాలకు గోదావరి జలాలు అందుతాయని పేర్కొన్నారు. యాతాలకుంట టన్నెల్ పనులు 16 నెలల క్రితం ప్రారంభమై, ఏజెన్సీ అధికారులు రాత్రింబవళ్లు కష్టపడి టన్నెల్ నిర్మాణాన్ని పూర్తి చేశారని అభినందించారు. టన్నెల్ లైనింగ్ పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని, రెండు వైపులా పనులు వేగవంతం చేయాలని సూచించారు. వచ్చే వర్షాకాలానికే యాతాలకుంట టన్నెల్ ద్వారా గోదావరి జలాలు బేతుపల్లి చెరువుకు చేరాలనేది తన కోరిక అని అన్నారు. ప్రధాన కాలువ భూసేకరణ పూర్తి చేసిన కలెక్టర్ లకు మంత్రి అభినందనలు తెలిపారు. డిస్ట్రిబ్యూటరీ కాలువల కోసం ఇంకా 11వేల ఎకరాల భూమి అవసరమని, భూసేకరణపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గత ప్రభుత్వం డిస్ట్రిబ్యూటరీ కాలువలను నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం సవరించిన అంచనాలకు ఆమోదం తెలిపిందని తెలిపారు. మొదట పినపాక, తరువాత కొత్తగూడెం, అశ్వారావుపేట నియోజకవర్గాలకు ఈ ఏడాదిలోనే ప్రయోజనం చేకూరుతుందని, కాలువల పనులు త్వరగా పూర్తవ్వాలంటే ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులు రైతులతో సమన్వయం చేసి భూసేకరణకు సహకరించాలని కోరారు. యాతాలకుంట టన్నెల్ లైనింగ్ పనులు ఆగస్టు 15లోపు పూర్తి చేయాలని, ఏ సమస్య వచ్చినా వెంటనే ఎమ్మెల్యేలు, కలెక్టర్ల దృష్టికి తీసుకురావాలని ఏజెన్సీకి సూచించారు. భూమి ఇచ్చిన రైతులకు మంచి పరిహారం అందిస్తున్నామని, ప్రాజెక్ట్ కోసం రైతులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మొత్తం 7 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని, జూలూరుపాడు టన్నెల్ పూర్తైతే పాలేరు వరకు గోదావరి జలాలు చేరుతాయని, ఖమ్మం జిల్లాలో మొత్తం 10 లక్షల ఎకరాలు సాగునీటి పరిధిలోకి వస్తాయని మంత్రి తెలిపారు. జూలూరుపాడు టన్నెల్ టెండర్ ప్రక్రియ పూర్తయ్యిందని, యాతాలకుంట టన్నెల్ లైనింగ్ అనంతరం జూలూరుపాడు టన్నెల్ పనులు వేగవంతం అవుతాయని అన్నారు. భూసేకరణ సమస్యలను త్వరగా పరిష్కరించి పనులు పూర్తి చేయాలని సూచించారు. డిస్ట్రిబ్యూటరీ కాలువల పనులు స్థానిక ఎమ్మెల్యేలు, రైతుల సహకారంపైనే ఆధారపడి ఉన్నాయని చెప్పారు.

గోదావరి జలాలు అందితే ఆయిల్‌పామ్ సాగు విస్తృతంగా పెరుగుతుందని, రైతుల ఆదాయం గణనీయంగా పెరుగుతుందని మంత్రి తెలిపారు. ఉద్యాన పంటలకు తక్కువ నీరు సరిపోతుందని, ఒక ఎకరం వరి సాగు నీటితో ఐదు ఎకరాల ఆయిల్‌పామ్ సాగు సాధ్యమవుతుందని అన్నారు. వరి సాగులో ఎరువులు, మార్కెటింగ్, అకాల వర్షాలు రైతులను ఇబ్బంది పెడుతున్నాయని అన్నారు. దేశంలో ప్రతి పంటను కొనుగోలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణేనని, వరి, మొక్కజొన్న, జొన్నలు, సన్‌ఫ్లవర్ వంటి పంటలను ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ధాన్యం కొనుగోళ్లు ఆలస్యమవుతున్నాయని విమర్శించారు. డీజిల్ సరఫరా, హమాలీల కొరత, గన్నీ బ్యాగుల సరఫరా తగ్గినా తెలంగాణ దేశంలో అత్యధిక ధాన్యం కొనుగోలు చేస్తున్న రాష్ట్రంగా నిలిచిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కేవలం కనీస మద్దతు ధర ప్రకటిస్తోందే తప్ప పంటలను కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. రైతుల సమస్యలను రాజకీయాలకు ఉపయోగించు కోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి వసుంధర, ప్రజా ప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులు, రైతులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కనీస వేతనం 20000 రూపాయలు ఇవ్వాలి



**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం మే 25:** దామచర్ల మండల కేంద్రంలో 8వ రోజు వీ ఓ ఎ లా ధర్నా కనీస వేతనం 20000 రూపాయలు ఇవ్వాలి, అర్హులైన జఖీు లను సీసీలుగా పదోన్నతులు కల్పించాలి, సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలి హెచ్ఆర్ పాలసీ అమలుపర్చాలి, ఆరోగ్య బీమా కింద 20 లక్షలు ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలి, టాబు సౌకర్యం కల్పించాలి, 58 జీవో సవరించాలి, హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి. దామరచర్ల యూనియన్ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగిందిగత 20 సంవత్సరాలుగా సంఘాలను ఏర్పాటు చేసి పనికి తగ్గ వేతనం లేకుండా అతి తక్కువ జీతంతో పనిచేస్తున్న వివోఏలు సంఘాలను చైతన్య పరుస్తూ వాళ్లకి బ్యాంకు లోన్లు శ్రీనిధి లోన్లు ఇంకా వ్యాపారం వ్యక్తిగత రుణాలు ఎన్ఆర్ఎల్ఎం ప్రాజెక్ట్ లోకోస్ ఉల్లాస్ సెర్ఫ్ అకౌంటింగ్ ఐకెపి సెంటర్లు గవర్నమెంట్ ప్రవేశపెట్టిన ఇందిరా మహిళ శక్తి ప్రోగ్రాలు ఇందిరమ్మ చీరలు ఇంకా మహిళలకు ఎన్నో రకాల వృత్తిపరమైన వ్యాపారాలు చేసుకుంటూ లోన్లు ఎన్ని రకాల పనులు చేస్తూ పని అధికమైన జీతం కేవలం 5000 రూపాయలకే పనిచేస్తున్న వివోఏలు గత 18 వ తారీకు నుంచిసమ్మె చేయడం జరుగుతుంది కావున ప్రభుత్వం జఖీు ల పట్ల దృష్టి ఉంచి కనీస వేతనం 20000 రూపాయలు ఇవ్వాలని హెచ్ఆర్ సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలని ట్యాబ్ సౌకర్యం కల్పించాలని 58 జీవో సవరించాలని వివోఏల వ్యక్తిగత ఖాతాలకి అమౌంట్ వేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగింది కావున మా యొక్క ఈ విన్నపాలన్నీ ప్రభుత్వం గమనించి అమలు చేయాల్సిందిగా తెలియజేస్తూ దామరచర్ల మండల యూనియన్ సభ్యులు కోరుచున్నారు

# డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో ముగ్గురు అరెస్ట్

- మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదు
- ఎస్సై ఉదయ్ కుమార్

**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, వెల్గటూర్ మే 25(ప్రజావాణి):** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, డిఎస్పి పురుషోత్తం రెడ్డి సూచనలతో ధర్మపురి సిఐ ఎ. రాంనర్సింహారెడ్డి ఆధ్వర్యంలో వెల్గటూర్ ఎస్సై పి. ఉదయ్ కుమార్ తన సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ముగ్గురు వ్యక్తులు పట్టుబడ్డారు. గొల్లపల్లి మండలం బొంకూర్ గ్రామానికి చెందిన బత్తిని కృష్ణా రెడ్డి, వెల్గటూర్ మండలం కుమ్మరిపల్లి గ్రామానికి చెందిన ముచ్చెర్ల నాగరాజు, ఎండపల్లి మండలం అంబారిపేట గ్రామానికి చెందిన మోతే శేఖర్ లు పట్టుబడిగా నిందితులకు బ్రీత్ అనలైజర్ పరీక్షలు నిర్వహించి, మద్యం సేవించినట్లు నిర్ధారణ కావడంతో వారిని ధర్మపురి ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జానకి ముందు హాజరుపరిచారు. కేసును విచారించిన న్యాయమూర్తి... కృష్ణా రెడ్డి, నాగరాజులకు ఐదు రోజుల జైలు శిక్ష, అలాగే శేఖర్ కు మూడు రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు. మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు నిందితులను పోలీసులు జగిత్యాల సబ్ జైలుకు తరలించారు. ఈ సందర్భంగా వెల్గటూర్ ఎస్సై పి. ఉదయ్ కుమార్ మాట్లాడుతూ... వాహనదారులు రోడ్డు భద్రత పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని తెలుపుతూ, ప్రాణాలను పణంగా పెట్టి మద్యం సేవించి వాహనాలు నడపకూడదని. తల్లిదండ్రులు తమ మైనర్ పిల్లలకు వాహనాలను ఇవ్వకూడదని. ఇచ్చిన యెడల తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు ఉంటాయని, పరిమితికి మించిన వేగంతో ప్రయాణించి ప్రమాదాల బారిన పడద్దని వివరించారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ఉదయ్ కుమార్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

# వెలిదండలో మహిళా సంఘాల నూతన భవనం ప్రారంభించిన గ్రామ సర్పంచ్ చెన్నగాని సాంబయ్య



**గరిడేపల్లి ప్రజావాణి మే 25:** గరిడేపల్లిమండలం పరిధిలోని వెలిదండ గ్రామంలో నూతనంగా నిర్మించిన మహిళా సంఘాల సంఘ బంధం భవనాన్ని గ్రామ సర్పంచ్ చెన్నగాని సాంబయ్య ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబన, బలోపేతానికి ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళలు పొదుపు సంఘాల ద్వారా మరింతగా అభివృద్ధి సాధించాలని ఆయన కోరారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి కందుల వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ యానాల సోమయ్య, గ్రామ మాజీ సర్పంచులు మేకల ధనమ్మ, ఆదూరి కోటయ్య,కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెన్నగాని రాములు , వల్లపుదాస్ రాజు పాల్గొన్నారు. అదేవిధంగా యూత్ కాంగ్రెస్ నాయకులు చెన్నగాని జగన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాశెట్టి నర్సింహారావు, వీఓఏ (VOA) వంగాల మంజుల, వీఓఏ (VOA) వల్లపుదాస్ రాజ్యం, సంఘబంధం అధ్యక్షురాలు దీప, వార్డు సభ్యులు కామల్ల వెంకటి, దుగ్గి తీరపయ్య, మామిడి యల్లమ్మ, కామల్ల లలిత హాజరయ్యారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు తాళ్ళూరి సూర్యం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కామల్ల శ్రీకాంత్, కామల్ల ధైర్ణప్ప, మామిడి కాశి, మేకల నర్సింహారావు, కామల్ల బాలయ్యలతో పాటు వివిధ పొదుపు సంఘాల మహిళా నాయకులు, సభ్యులు, గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళా సమైక్య భవనానికి భూమి పూజ చేసిన సర్పంచ్,. వర్స మంగమ్మ, ఉపసర్పంచ్ పోదాం సుధాకర్





**బూర్గంపహాడ్ మండలం/మన ప్రజావాణి ప్రతినిధి మే25,.** పినపాక శాసనసభ్యులు పాయం.వెంకటేశ్వర్లు సూచనల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మహిళా వారోత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన మహిళా సమైక్య భవనానికి సర్పంచ్ వరస మంగమ్మ భూమి పూజ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సమైక్య భవన నిర్మాణంలో భాగంగా ఉప్పుసాక పంచాయతీకి నిధులుకేటాయించడం ఎంతో సంతోషకరమన్నారు. భవన నిర్మాణానికి ప్రభుత్వం నుండి పది 10 లక్షల రూపాయలు మంజూరయ్యాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులను చేయడానికి కృతనిశ్చయంతో ఉందని తెలిపారు. ప్రభుత్వం మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాలను10 లక్షలకు పెంచడం మహిళల అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. భవన నిర్మాణం పూర్తయ్యాక మహిళల సమావేశానికి మరియు శిక్షణ కార్యక్రమాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందుటకు ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పరసమంగమ్మ,ఉప సర్పంచ్ పోదాం సుధాకర్ వార్డ్ మెంబర్లు కోరస వెంకటేశ్వర్లు, సోడే చంటి,అజ్మీర బాబురావు, బొల్లి రామకృష్ణ మడకం అరుణ,ధారావత్ జానకిరాంబాబు వీరితోపాటు బూర్గంపాడు మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వరస లక్ష్మయ్య, తాటి దానియేలు తాటి ముడి, మండల ఏపీఎం హేమంతిని,సిసి లీలావతి, స్థానిక పంచాయతీ కార్యదర్శి రమేష్, పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీను, పంచాయతీ గుమస్తా (కారోబార్ ) తాటి కృష్ణ , పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# శ్రీశైలం దేవస్థానంలోని సాంస్కృతిక కార్యక్రమాలు




**నంద్యాల జిల్లా శ్రీశైలం మే 25 (ప్రజావాణి))** శ్రీశైలం దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (25.05.2026) శ్రీ ఆద్యా నృత్యాంగన్, సికింద్రాబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడుతున్నది. ఈ కార్యక్రమములో వినాయకకౌత్వం, మూషికవాహన, మల్లికార్జునకౌత్వం, శివాష్టకం, నాగేంద్రహారాయ ఆనంది, ధన్య, ఆకాంక్ష, మేఘన, శ్రీలక్ష్మి, సహస్ర, రుద్ర, గీత తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు.

కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి



**ప్రజావాణి శాయంపేట** మండలంలోని రైతులందరికీ తెలియజేయునది ఏమనగా, ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మరు రిజిస్ట్రేషన్లో నమోదు చేసుకోవలసిందిగా కోరడమైనది. రైతులు తమ సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు ఏఈఓ లు లేదా సమీప మీ సేవా కేంద్రాలను సంప్రదించి నమోదు పూర్తి చేసుకోవచ్చు. ఫార్మర్ రిజిస్ట్రీ ద్వారా రైతుల వివరాలు డిజిటల్ రూపంలో నమోదు చేయబడతాయి. దీని వలన పీఎం కిసాన్ యూరియా బుకింగ్ మరియు ఇతర సబ్సిడీ సంబంధిత సేవలను సులభంగా పొందే అవకాశం ఉంటుంది. అలాగే, గత సీజన్‌లో యూరియా బుకింగ్ సమయంలో మొబైల్ నంబర్ సమస్యలు ఎదుర్కొన్న రైతులు వెంటనే తమ సంబంధిత ఏఈఓ లను సంప్రదించి మొబైల్ నంబర్ ధృవీకరణ చేయించుకోవలసిందిగా సూచించడమైనది. తద్వారా భవిష్యత్తులో యూరియా బుకింగ్ యాప్‌లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలను పొందవచ్చు. నమోదు చేసుకోవలసిందిగా కోరడమైనది.

# చిలుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి నిర్మూల లక్ష్యంగా నార్కోటిక్ డాగ్ 'రోలెక్స్' తనిఖీలు..






**చిలుకూరు మే 25 (ప్రజావాణి):** జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు డాగ్స్ స్క్వాడ్ సిబ్బంది ఈరోజు చిలుకూరు మండల కేంద్రంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు అని ఎస్ఐ హనుమాన్ నాయక్ తెలిపారు. గాంజా లాంటి మాదకద్రవ్యాల నిర్మూలన గుర్తింపు లక్ష్యంగా నార్కోటిక్ డాగ్ రోలెక్స్ తో మండల కేంద్రంలో హోటల్స్, టీ దుకాణాలు, మెడికల్ దుకాణాలు, కూరగాయల దుకాణాలు, బహిరంగ ప్రదేశాలలో తనిఖీలు, సోదాలు నిర్వహించామని అన్నారు. ప్రస్తుత సమాజంలో గాంజాయి లాంటి మాదకద్రవ్యం మన యువతని సమాజాన్ని పట్టిపీడిస్తుందని దీనిని తరిమికొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉండాలని అన్నారు. దీనిలో భాగంగానే విస్తృత తనిఖీలు నిర్వహించామని. డ్రగ్స్ కు సంబంధించిన సమాచారం పోలీసు వారికి ఇవ్వాలని సూచించారు. ఎవరైనా గంజాయి ఉపయోగించేవారు ఉన్నా సరఫరా చేసేవారు ఉన్నా అలాంటి వారి సమాచారం పోలీసులకు తెలియజేయాలని కోరారు.

# పర్వతాపూర్ క్రిస్టియన్,ముస్లిం సమాధుల బాధితుల సెలబ్రేషన్స్....

- సిఎం రేవంత్ రెడ్డి,హైడ్రా కమీషనర్ రంగనాథ్ కు కృతజ్ఞతలు తెలిపిన బాధితులు



**మేడిపల్లి మే 25( మన ప్రజావాణి)**మేడిపల్లి మండల పరిధిలోని పర్వతాపూర్ లో క్రిస్టియన్,ముస్లిం సమాధులాన్ని అక్రమార్కుల చెర నుంచి హైడ్రా కాపాడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా క్రిస్టియన్,ముస్లింలు ఆదివారం మిఠాయిలు పంచుకొని సంబరాలు నిర్వహించి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు,డిసిసి అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ కు క్రిస్టియన్ ముస్లిం బాధితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మజర్,చార్లెస్, థామస్ రెడ్డి మాట్లాడుతూ గత ముప్పై అయిదేల్ల క్రితం క్రిస్టియన్ ముస్లిం సమాధుల కోసం పర్వతాపూర్ లో సీలింగ్ భూమిలో కేటాయించిన స్థలంపై అక్రమార్కుల కన్నుపడి సమాధులని కూడా చూడకుండా కబ్జా చేసి అమ్మి సొమ్ము చేసుకున్నారని,సమాధుల స్థలాన్ని కాపాడుకోవడానికి ధర్నాలు,వంద రోజులకు పైగా నిరవధిక నిరాహార దీక్షలు, వంటావార్పు,వివిధ పార్టీల నాయకులను,ప్రజా ప్రతినిధులను,ప్రభుత్వ అధికారులను, లోకాయుక్త,మానవ హక్కుల కమిషన్ కలిశామని చెప్పారు. చివరికి హైడ్రాను సంప్రదించడంతో వారు పారదర్శకంగా సర్వే నిర్వహించి ఇది ప్రభుత్వ భూమి అని తెలిసి అక్రమ నిర్మాణాలను తొలగించి అక్రమార్కుల చెర నుండి విడిపించారని,కొన్ని ఇంకా కొన్ని అడ్డంకులు సృష్టిస్తున్నారని అవికూడా తొలగిపోయి త్వరలోనే మాకు ఆ భూమిని సమాధుల కోసం కేటాయిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విజయ్ సుందర్,రాజు,బి.ప్రతాప్ రెడ్డి,బాల్ రెడ్డి,రాజశేఖర్, లావన్ రెడ్డి,అవినాష్ రెడ్డి, ఏ.దేవదానం,ఈ సామ్యూల్,షేక్ జమీల్,జాకీర్ భాయ్, మహమ్మద్ బాయ్,కరీం,షారుఖ్ ఖాన్,అన్సారీ చాచా తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో వ్యక్తి అస్వస్థత 108లో తరలింపు



**మన ప్రజావాణి. మంతిని ప్రతినిధి.** మంతని మునిసిపాలిటీ పరిధిలోని బోయనపేటకు చెందిన రాచకొండ నరసయ్య(51) వ్యక్తిగత పని నిమిత్తం మంతిని కోర్టు కు హాజరై ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత తీవ్ర అస్వస్థకు గురి అవడంతో స్థానికులు సమాచారం ఇవ్వడంతో 108 అంబులెన్స్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంతినిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అనంతరం పరిస్థితి విశమి శీచడంతో మెరుగైన వైద్యం కోసం గోదావరిఖనిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు సకాలంలో స్పందించిన 108 అంబులెన్స్ సిబ్బందికి ఎమర్జెన్సీ మెడికల్ టెక్నిషియన్స్ నిమ్మత్ శ్రీనివాస్ ఆకుల మల్లేష్ కు కృతజ్ఞతలు తెలిపారు

# పర్రెడ్డిగూడెం లో మహిళా సంఘాల నూతన భవనం ప్రారంభించిన సర్పంచ్



**గరిడేపల్లి ప్రజావాణి మే 25:**గరిడేపల్లి మండలం పరెడ్డిగూడెంలో మహిళా సంఘాల నూతన భవనం ప్రారంభోత్సవం సర్పంచ్ కేతేపల్లి నరసయ్య ప్రారంభించి మాట్లాడుతూ మహిళా సంఘాలకు ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపిడిఓ సరోజ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి మాజీ ఎంపీపీ రంగనాథ్ ఉపసర్పంచి మేకల మల్లారెడ్డి గ్రామ కార్యదర్శి రేణుక సి సి సైదులు వివో అధ్యక్షురాలు పత్తిపాటి రేణుక వివో ఏ కందుల వెంకన్న గ్రామ మహిళ సంఘ సభ్యురాలు గ్రామ పెద్దలు మరియు నాయకులుమహిళా సంఘ సభ్యులు గ్రామ పెద్దలు మరియు నాయకులు అందరు తదితరులు పాల్గొన్నారు

# భారతీయ విద్యామందిర్ సంగారెడ్డి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా



**మన సమగ్ర ప్రజావాణి మే 25 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సంగారెడ్డి లోని భారతీయ విద్యామందిర్ 2005--2006 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఆనందోత్సాహాల మధ్య పాఠశాల రోజుల జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా పాత స్నేహితులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ చిన్ననాటి మధురానుభూతులను పంచుకున్నారు. తమ జీవిత ప్రయాణం, ఉద్యోగాలు, కుటుంబ విషయాల గురించి మాట్లాడుకుంటూ ఆనందంగా గడిపారు. పాఠశాలలో తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను స్మరించుకుని వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు పూర్వ విద్యార్థులు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొనడంతో సభ సందడిగా మారింది. "ఎన్నేళ్లు గడిచినా పాఠశాల జ్ఞాపకాలు, స్నేహబంధాలు ఎప్పటికీ మధురంగానే ఉంటాయి" అని పలువురు పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. కార్యక్రమం చివర్లో అందరూ కలిసి గ్రూప్ ఫోటో దిగుతూ ఆనందాన్ని పంచుకున్నారు.

# జనగణన ఇంటింట సర్వే పై సమీక్ష సమావేశం.





**తవణంపల్లి మే 25 ప్రజావాణి :** తవణంపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు జనగణన ఇంటింటా సర్వేల భాగంగా చార్జ్ ఆఫీసర్ ఎమ్మార్వో మాధవ రాజు, మరియు అడిషనల్ చార్జ్ ఆఫీసర్ ఎంపీడీవో హరి ప్రసాద్ రెడ్డి, ఏ ఎస్ ఓ టెక్నికల్ అసిస్టెంట్ శాంతి కుమారి, ఆధ్వర్యంలో సూపర్వైజర్ సచివాల సిబ్బందులు వీఆర్వోల తో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇదివరకే కొనసాగుతున్న జనగణన కుటుంబ సర్వేలో అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి గృహాల వివరాలతో పాటు అందుబాటులో ఉన్న వసతులు మౌలిక సదుపాయాల డేటాను సేకరించడం జరిగింది. మే 1 నుండి ప్రారంభమైన ఈ సర్వే ఈనెల మే చివరి 30 నాటికి ముగిస్తుండగా జనగణన సర్వేలో పాల్గొన్న సూపర్వైజర్ 16 మంది ఎన్యుమరేటర్ 95 మందిని సర్వే కి సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మిగిలిన సర్వే వివరాలను ఈనెల 30 నాటికి పూర్తి చేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లు, సచివాల సిబ్బందులు వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోలు,డీజిల్ ధరలకు వ్యతిరేకంగా వినూత్నంగా నిరసన

**చిలుకూరు, మే 25(ప్రజావాణి):** అఖిల భారత కిసాన్ సభ పిలుపు మేరకు మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఆవరణలో పెంచిన పెట్రోలు,డీజిల్ ధరలకు వ్యతిరేకంగా ట్రాక్టర్లను తాళ్లతో లాగుతూ వినూత్నంగా నిరసన తెలిపారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సంధర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు దొడ్డ వెంకటయ్య మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సార్లు పెట్రోల్, డీజిల్ ధరలను పెంచిందన్నారు. 2014 కన్నా ముందు కేవలం 60 రూపాయలు ఉన్న పెట్రోల్ ధర నేడు రూ.112కు చేరుకున్నదని తెలిపారు. పెట్రోల్, డీజిల్ ధరల పెంపు కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్య ప్రజలు కొనలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. మోదీ ప్రభుత్వ తప్పిదంతోనే దేశ



ప్రజలపై ధరల భారం పడుతోందన్నారు. ఇప్పటికైనా పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. పంటలకు మద్దతు ధరలను డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు జ2,ం 50 పెంచాలని రైతులు నిరంతరంగా పోరాడుతున్నా కేవలం 72 రూపాయలను మాత్రమే పెంచడం, ఇతర పంటలకు కేవలం పైసలు మాత్రమే అతి నామ మాత్రంగా పెంచటం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో గీత పనివారాల సంఘం జిల్లా అధ్యక్షులు కొండ కోటయ్య, పుట్టపాక అంజయ్య, కస్తూరి సత్యం, కౌలు రైతుల సంఘం జిల్లా నాయకులు పిల్లుట్ల కనకారావు, గంగిరెడ్డి రవీంద్రారెడ్డి, గుజ్జుల ముత్తారెడ్డి, కొండా శేషమ్మ, బొడ్డు కాశయ్య, మల్లమ్మ, సైదులు, చిలువేరు రామలింగం, ఎర్రయ్య, కొండ శ్రీకాంత్, పోలెబోయిన రాములు, బెల్లంకొండ భుజంగరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ దుకాణాలలో టాస్క్ ఫోర్స్ బృందం తనిఖీలు

**రాయపోల్ మే 25( ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల పరిధిలోని వానాకాలం సీజన్ ప్రారంభమవుతుండడంతో ఫర్టిలైజర్ దుకాణాల డీలర్లు నకిలీ విత్తనాలు పురుగుమందులు విక్రయిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి ఆర్. నరేష్. ఎస్ఐ కే. మానస అన్నారు. సోమవారం రాయపోల్ మండలంలో టాస్క్‌ఫోర్స్ బృందం ఆగ్రో రైతు సేవా కేంద్రం-1, ఆగ్రో రైతు సేవా కేంద్రం-2, అనాజిపూర్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ట్రేడర్స్ ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల విక్రయాలకు సంబంధించిన లైసెన్సులు, స్టాక్ రిజిస్టర్లు, బిల్లు పుస్తకాలను తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు లైసెన్స్ కలిగిన కంపెనీల ఉత్పత్తులను మాత్రమే విక్రయించాలని, దుకాణాల ముందు ధరల పట్టికలు మరియు స్టాక్ బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని డీలర్లకు




సూచించారు. రైతులకు విక్రయించే ప్రతి విత్తనం, ఎరువు, పురుగుమందుకు తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని, ఆ రశీదులపై రైతుల సంతకాలు తీసుకోవాలని ఆదేశించారు. నకిలీ విత్తనాల విక్రయం జరిగితే పీడీ చట్టం కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే అధిక ధరలకు విక్రయాలు చేసినా, గడువు ముగిసిన విత్తనాలు లేదా చెల్లుబాటు లేని పాత స్టాక్‌ను విక్రయించినా విత్తన చట్టం-1966 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, పోలీస్ సిబ్బంది, ఫెర్టిలైజర్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ తోట దగ్ధం:విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే కారణం!

- రూ.4 లక్షల మేర నష్టం... బాధితురాలి ఆవేదన.
- ఘటన స్థలాన్ని పరిశీలించిన విద్యుత్ శాఖ ఏఈ



**చెన్నారావుపేట మే 25 ప్రజావాణి** చెన్నారావుపేట మండలంలోని కోనాపురం గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా తుమ్మలపెల్లి పద్మకు చెందిన మూడు ఎకరాల ఆయిల్ పామ్, మొక్కజొన్న అంతర పంట తోట పూర్తిగా దగ్ధమైంది. లూస్ కనెక్షన్ ఉన్న విద్యుత్ తీగల వల్ల శనివారం సంభవించిన ఈ ప్రమాదంలో డ్రిప్, మోటార్, వాటర్ సప్లై పైపులతో సహా



సుమారు నాలుగు లక్షల రూపాయల నష్టం వాటిల్లింది. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ ఘటన జరిగిందని బాధితురాలు చెన్నారావుపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో సోమవారం విద్యుత్ శాఖ ఏఈ ప్రమాద స్థలాన్ని పరిశీలించి, సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కాగా, మూడు నెలల క్రితమే తాను మండల కార్యాలయంలో అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినా, స్థానిక లైన్‌మెన్‌కు ఫోన్ చేసినా కాలయాపన చేశారే తప్ప చర్యలు తీసుకోలేదని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తన భర్త రాజేందర్ కూడా విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తోనే మరణించారని, ఇంతటి విషాదం తర్వాత కూడా అధికారులు నిర్లక్ష్యం వహించడంపై ఆమె కన్నీరుమున్నీరయ్యారు. తక్షణమే నిర్లక్ష్యపు



అధికారులపై చర్యలు తీసుకుని, బాధితురాలికి ప్రభుత్వం పూర్తి నష్టపరిహారం అందించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.


# థాయ్ బజార్ అక్రమ పైసా వసూల్

- సర్దార్ నగర్ మార్కెట్‌లో అక్రమ తాయ్ బజార్ వసూళ్లు
- అనుమతి ఒకచోట... వసూలు మరో చోటా
- వ్యవసాయ మార్కెట్‌కు వచ్చే బండ్ల నుంచి వసూళ్లు చేయొద్దు
- మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్ రెడ్డి

**షాబాద్ //మే 24 ( ప్రజావాణి):**షాబాద్ మండలంలోని సర్దార్ నగర్ మార్కెట్‌లో అక్రమ తాయ్ బజార్ వసూళ్లు జరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారికంగా అనుమతి ఉన్న ప్రాంతాన్ని పక్కనబెట్టి, మార్కెట్‌కు వచ్చే రైతులు, వ్యాపారుల బండ్ల వద్ద వేరే చోట వసూళ్లు చేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకంగా వ్యవసాయ మార్కెట్‌కు కూరగాయలు, ధాన్యం తీసుకొచ్చే రైతుల వాహనాల నుంచి కూడా డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఫిర్యాదులు వెల్లువెత్తుతు



న్నాయి. దీంతో రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై స్పందించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్‌కు వచ్చే బండ్ల నుంచి ఎలాంటి తాయ్ బజార్ వసూళ్లు చేయరాదని స్పష్టం చేశారు. రైతులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ వసూళ్లపై అధికారులు దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.







# పద్మశ్రీ పురస్కారంతో మెరిసిన హర్మన్‌ప్రీత్ కౌర్

భారత మహిళల క్రికెట్ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సోమవారం, మే 25, 2026న పద్మశ్రీ పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో, దేశ క్రికెట్‌కు ఆమె చేసిన విశేష కృషికి ఈ ఉన్నత గౌరవం దక్కింది. ఆమె నాయకత్వంలోనే గత నవంబర్‌లో భారత మహిళల జట్టు స్వదేశంలో ప్రపంచకప్‌ను గెలిచి చారిత్రక విజయాన్ని అందుకుంది. ఈ విజయంలో ఆమె కీలక పాత్ర పోషించారు. ప్రతిష్టాత్మక అవార్డును స్వీకరించడానికి క్రీమ్ రంగు సంప్రదాయ దుస్తులలో హాజరైన ఆమె అందరి దృష్టిని ఆకర్షించారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన మొదటి పౌర పురస్కారాల ప్రదానోత్సవంలో రాష్ట్రపతి రెండు పద్మ విభూషణ్‌లు, ఆరు పద్మ భూషణ్‌లు, 58 పద్మశ్రీ అవార్డులను అందించారు. 2026 సంవత్సరానికి మొత్తం 131 పద్మ పురస్కారాలకు కేంద్రం ఆమోదం లభించింది. వీటిలో ఐదు పద్మ విభూషణ్‌లు, 13 పద్మ భూషణ్‌లు, 113 పద్మశ్రీలు ఉన్నాయి. మిగిలిన గ్రహీతలను రెండో విడతలో సత్కరించనున్నారు.క్రీడా రంగం నుండి హర్మన్‌ప్రీత్ కౌర్ తో సహా పలువురు ప్రముఖులకు పద్మ పురస్కారాలు లభించాయి; భారత పురుషుల క్రికెట్ కెప్టెన్ రోహిత్ శర్మకు కూడా పద్మశ్రీ లభించినా హాజరు కాలేదు. టెన్నిస్ దిగ్గజం విజయ్ అమృత్‌రాజ్‌కు పద్మభూషణ్; బల్‌దేవ్ సింగ్, భగవాన్‌దాస్ రాయ్‌క్వార్, కె. పంజనీవేల్, ప్రవీణ్ కుమార్, సవితా పునియాకు పద్మశ్రీలను అందించారు.హర్మన్‌ప్రీత్ కౌర్ తన తరం అత్యంత డైనమిక్, ప్రభావవంతమైన క్రికెటర్లలో ఒకరిగా నిలిచారు. ఆమె నాయకత్వ పటిమ భారత మహిళల క్రికెట్‌ను సరికొత్త శిఖరాలకు చేర్చింది. గత జనవరిలో ఈ అవార్డుకు ఎంపికైన ఆమె, తన విశేషమైన కెరీర్‌లో మరో మైలురాయిని అధిగమించారు.

# గేల్ రికార్డు బద్దలు కొడతా..



ఐపీఎల్ 2026 సీజన్లో రాజస్థాన్ రాయల్స్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ తన అద్భుతమైన బ్యాటింగ్‌తో అదరగొడుతున్నాడు. లీగ్ దశలో ప్రపంచ స్థాయి బౌలర్లను కూడా ఊచకోత కోస్తూ తన జట్టును ప్లేఆఫ్స్ చేర్చడంలో ఈ బీహార్ కుర్రోడు కీలక పాత్ర పోషించాడు. ముంబై ఇండియన్స్ జట్టుతో జరిగిన డూ ఆర్ డై మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ గెలిచి టాప్-4లో అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఆరెంజ్ క్యాప్ రేసులో దూసుకుపోతున్న వైభవ్ సూర్యవంశీ.. తాజాగా క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచే ఓ కీలక ప్రకటన చేశాడు. టీ20 క్రికెట్ చరిత్రలోనే ఎవరికీ సాధ్యం కాని రీతిలో డబుల్ సెంచరీ బాదుతానని వైభవ్ సూర్యవంశీ ధీమా వ్యక్తం చేశాడు. ఇటీవల ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ కెవిన్ పీటర్సన్ హోస్ట్ చేస్తున్న 'ది స్విచ్' అనే టాక్ షోలో వైభవ్ సూర్యవంశీ పాల్గొన్నాడు. ఈ సందర్భంగా పీటర్సన్‌తో మాట్లాడుతూ.. యూనివర్స్ బాస్ క్రిస్ గేల్ ఐపీఎల్‌లో నెలకొల్పిన ఒకే ఇన్నింగ్స్‌లో అత్యధిక పరుగుల (175లి) ఆల్‌టైమ్ రికార్డును తాను బద్దలు కొట్టాలనుకుంటున్నట్లు వెల్లడించాడు. "నాకు టీ20 క్రికెట్‌లో 200 పరుగులు చేయాలని ఉంది. నేను గనుక ఒక మ్యాచ్‌లో పూర్తి 20 ఓవర్లు క్రీజులో నిలబడి బ్యాటింగ్ చేయగలిగితే.. కచ్చితంగా క్రిస్ గేల్ రికార్డును దాటి డబుల్ సెంచరీ మార్క్‌ను అందుకుంటాను" అని వైభవ్ సూర్యవంశీ అత్యంత నమ్మకంతో స్పష్టం చేశాడు. 2013 ఐపీఎల్ సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున గేల్ చేసిన 175 పరుగుల రికార్డు ఇప్పటివరకు పదిలంగా ఉంది. ఈ సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున ఓపెనర్‌గా బరిలోకి దిగుతున్న వైభవ్ సూర్యవంశీ అద్భుతమైన ప్రదర్శనతో ఆకట్టుకుంటున్నాడు. ఇప్పటివరకు ఆడిన 14 మ్యాచ్‌ల్లో 41.64 సగటుతో, ఏకంగా 232.27 అనే అద్భుతమైన స్ట్రైక్ రేట్‌తో 583 పరుగులు సాధించాడు. ఇందులో ఒక సెంచరీ (హైదరాబాద్‌పై 103 పరుగులు) తో పాటు 3 హాఫ్ సెంచరీలు కూడా ఉన్నాయి. ప్రస్తుతం ఆరెంజ్ క్యాప్ రేసులో 5వ స్థానంలో ఉన్న వైభవ్.. లీగ్ దశలో అత్యధిక స్ట్రైక్ రేట్ కలిగిన టాప్-5 బ్యాటర్లలో నంబర్ వన్‌గా నిలిచాడు. సిక్సర్ల సునామీతో మైదానాన్ని హోరెత్తిస్తున్న వైభవ్ సూర్యవంశీ.. ఈ సీజన్‌లో ఇప్పటివరకు అత్యధిక సిక్సర్లు బాదిన బ్యాటర్‌గా కూడా రికార్డు సృష్టించాడు. కేవలం 14 మ్యాచ్‌ల్లోనే అతను 53 భారీ సిక్సర్లు కొట్టాడు. 2012లో క్రిస్ గేల్ ఒకే ఐపీఎల్ సీజన్‌లో నమోదు చేసిన అత్యధిక సిక్సర్ల (59) రికార్డును బ్రేక్ చేయడానికి వైభవ్ కేవలం 7 సిక్సర్ల దూరంలో మాత్రమే ఉన్నాడు. మే 27న న్యూ చండీగఢ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరగబోయే 'ఎలిమినేటర్' మ్యాచ్‌లో ఈ యంగ్ సెన్సేషన్ ఎలాంటి

# అర్జున్ టెండూల్కర్‌ను చూసి ఎమోషనల్ అయిన సారా!



సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ క్రికెట్ లెజెండ్ సచిన్ టెండూల్కర్ కుమారుడు, యువ లెఫ్ట్ ఆర్మ్ పేసర్ అర్జున్ టెండూల్కర్ ప్రస్తుత ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ జట్టు తరఫున బరిలోకి దిగాడు. లక్నో హోమ్ గ్రౌండ్ అయిన ఏకనా స్టేడియంలో పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్ ద్వారా ఆయన ఈ సీజన్‌లో తన మొదటి మ్యాచ్ ఆడాడు. తన అరంగేట్రం మ్యాచ్‌లోనే ఆకట్టుకునే ప్రదర్శన చేసిన అర్జున్‌పై ఆయన తండ్రి సచిన్ టెండూల్కర్, సోదరి సారా టెండూల్కర్ సోషల్ మీడియా వేదికగా భావోద్వేగంతో కూడిన ప్రశంసల జల్లు కురిపించారు. భారీ స్కోర్లు నమోదైన ఈ ఒత్తిడితో కూడిన మ్యాచ్‌లో అర్జున్ టెండూల్కర్ తన నాలుగు ఓవర్ల కోటాలో 36 పరుగులు ఇచ్చి 1 వికెట్ పడగొట్టాడు. పంజాబ్ కింగ్స్ పరుగుల వేగానికి అడ్డుకట్ట వేస్తూ, ప్రమాదకరంగా మారుతున్న ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్‌ను ఒక పదునైన యార్కర్‌తో హడలెత్తించాడు. చివరకు ఎల్బీగా అవుట్ చేశాడు. ఈ క్రమంలో ఐపీఎల్ 2026లో తొలి వికెట్‌ను ఖాతాలో వేసుకున్నాడు. తన తమ్ముడు అర్జున్ సాధించిన ఈ విజయాన్ని చూసి సోదరి సారా టెండూల్కర్ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా అర్జున్ ఫోటోలను పంచుకుంటూ ఒక హృదయపూర్వక నోట్ రాశారు. "నువ్వు ఈ ప్రపంచంలోని అత్యుత్తమ విజయాలన్నింటికీ అర్హుడివి నా బుజ్జి తమ్ముడా. నీ కఠిన శ్రమ, ఒత్తిడిని సమర్థవంతంగా ఎదుర్కొనే నీ సామర్థ్యం, మరియు వీటన్నింటి మధ్య నువ్వు ప్రదర్శించిన ఓర్పును చూస్తుంటే నాకు చాలా చాలా గర్వంగా ఉంది. నిన్ను ఎప్పటికీ ఇలాగే ప్రేమిస్తూనే ఉంటాను" అంటూ సారా టెండూల్కర్ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో రాసుకొచ్చారు. లక్నో సూపర్ జెయింట్స్ జట్టు ఈ సీజన్ లీగ్ దశలో ఆడుతున్న చివరి మ్యాచ్ వరకు అర్జున్ టెండూల్కర్‌కు ప్లేయింగ్ ఎలెవన్‌లో అవకాశం రాలేదు. అయినప్పటికీ పట్టుదలతో ఎదురుచూసిన కొడుకు ఓర్పును తండ్రి సచిన్ టెండూల్కర్ ప్రత్యేకంగా అభినందించారు. "వెల్ డన్ అర్జున్. ఈ సీజన్ పొడవునా నువ్వు నిన్ను మలుచుకున్న విధానం చూసి గర్విస్తున్నాను. ఎల్లప్పుడూ నీ సామర్థ్యాన్ని నువ్వు నమ్మావు. ఈ సీజన్ చివరి మ్యాచ్ వరకు నీకు అవకాశం రాకపోయినప్పటికీ ఎంతో ఓపికగా ఉంటూ, నిశ్శబ్దంగా నీ పని నువ్వు చేసుకుంటూ, సానుకూల దృక్పథంతో నిలిచావు. క్రికెట్ అనేది ఆటగాడి నైపుణ్యాన్ని ఎంతగా పరీక్షిస్తుందో, అంతకంటే ఎక్కువగా అతడి ఓర్పును కూడా పరీక్షిస్తుంది. ఈ రోజు నువ్వు ఈ రెండింటినీ చాలా అందంగా హ్యాండిల్ చేశావు. నీ కాళ్లు ఎప్పుడూ నేలపైనే ఉండేలా (వినమ్రంగా) చూసుకో, ఈ ఆటను నువ్వు ఎప్పుడూ ప్రేమించినట్లే ఇకముందు కూడా ప్రేమిస్తూ ముందుకు సాగు" అని సచిన్ సోషల్ మీడియాలో ఎమోషనల్ పోస్ట్ పెట్టారు.

# పంజాబ్ యంగ్ ప్లేయర్లపై యువీ ఫైర్!




2026 ఐపీఎల్ నుంచి పంజాబ్ కింగ్స్ అనూహ్య రీతిలో నిష్క్రమించింది. తొలి ఏడు మ్యాచ్‌ల్లో ఓటమి ఎరుగని ఆ జట్టు, సెకండ్ హాఫ్‌లో ఘోర ప్రదర్శనతో వరుసగా ఆరు మ్యాచ్‌ల్లో ఓడింది. ఎట్టకేలకు చివరి లీగ్ మ్యాచ్ నెగ్గినా ప్లేఆఫ్స్ చేరకుండానే ఇంటిబాట పట్టింది. దీంతో ఆ జట్టు వివాదాల్లో నిలిచింది. ప్లేయర్లపై, ఫ్రాంచైజీపై అనేక ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలో లీగ్ స్టేజ్ ముగిసిన తర్వాత మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ పంజాబ్ యువ ఆటగాళ్లపై చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్‌గా మారాయి. జట్టుకు చెందిన పలువురు ఆటగాళ్లను 'చెప్పులతో కొట్టే సమయం వచ్చింది' అని అన్నాడు. ఈ సీజన్‌లో పంజాబ్ తమ చివరి మ్యాచ్ లఖ్‌నవూతో ఆడింది. ఈ మ్యాచ్ అనంతరం పంజాబ్ కింగ్స్ ఆటగాడు హర్‌ప్రీత్ బ్రార్ తన సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేశాడు. ఆ పోస్ట్‌లో హర్‌ప్రీత్‌కు ఇరువైపులా బౌలర్ అర్ష్‌దీప్ సింగ్, ఓపెనింగ్ బ్యాటర్ ప్రియాంశ్ ఆర్య కూడా కూర్చొని ఉన్నారు. ఈ పోస్టులో అతడు అర్ష్‌దీప్ సింగ్‌ను 'బ్లాగర్' అని, ప్రియాంశ్ ఆర్యను 'స్లాగర్' అని హర్‌ప్రీత్ సంబోధించాడు. ఈ పోస్ట్‌కు యువీ స్పందించాడు. "మీ అందరినీ చెప్పు దెబ్బలు కొట్టాల్సిన సమయం వచ్చింది" అని కామెంట్ రాసుకొచ్చాడు. దీంతో ఇది వైరల్‌గా మారింది. వాస్తవానికి అర్ష్‌దీప్, అభిషేక్ శర్మ, ప్రియాంశ్ ఆర్య హర్‌ప్రీత్ బ్రార్‌లాంటి యువ క్రికెటర్లు యువరాజ్‌ను గురువుగా భావిస్తారు. వాళ్లకు యువీ శిక్షణ కూడా ఇచ్చాడు. ఈ సీజన్ ప్రారంభానికి ముందు కూడా యువరాజ్ సింగ్ పంజాబ్ జట్టుకు చెందిన ఈ ఆటగాళ్లకు శిక్షణ ఇచ్చాడు. ఈ కారణంగానే యువ ఆటగాళ్లు కూడా యువరాజ్ పట్ల ఎంతో గౌరవంగా ఉంటారు. అందుకే తన శిష్యులు చేసే తప్పుల పట్ల యువరాజ్ సింగ్ తరచుగా బహిరంగంగానే తన ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తుంటాడు. ఈ క్రమంలోనే వాళ్లపై ఉన్న చనువుతో యువీ అలా అన్నాడన్నమాట!వాస్తవానికి ఈ సీజన్‌లో అర్ష్‌దీప్ సింగ్‌పై పంజాబ్ భారీ అంచనాలు పెట్టుకుంది. కానీ అతడి నుంచి ఆశించిన స్థాయిలో ప్రదర్శన రాలేదు. మొత్తం 14 మ్యాచ్‌లలో అతడు 14 వికెట్లు మాత్రమే తీయగలిగాడు.

# సీఎస్కే జట్టులోకి హార్దిక్ పాండ్యా



ఐపీఎల్ 2026 సీజన్లో ముంబై ఇండియన్స్ జట్టు ప్రదర్శన ఘోరంగా నిరాశపరిచింది. ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ముంబై జట్టు ఈ సీజన్ లీగ్ దశలో నిలకడైన ఆటతీరును ప్రదర్శించలేకపోయింది. రాజస్థాన్ రాయల్స్ జట్టు తమ చివరి గ్రూప్ మ్యాచ్‌లో కూడా ఓడిపోవడంతో ముంబై జట్టు ఆడిన 14 మ్యాచ్‌లలో కేవలం 4 విజయాలతో పాయింట్ల పట్టికలో 9వ స్థానానికి పరిమితమైంది. కెప్టెన్ హార్దిక్ పాండ్యాకు కూడా ఈ సీజన్ ఓ పీడకలలా సాగింది. ఒకవైపు గాయాలు మరోవైపు పేలవమైన ఫామ్‌తో హార్దిక్ పాండ్యా తీవ్రంగా సతమతమయ్యాడు. ఈ సీజన్ ముగిసిన తర్వాత హార్దిక్‌ను ముంబై జట్టు ట్రేడింగ్ ద్వారా వేరే జట్టుకు పంపించబోతోందనే వార్తలు కూడా జోరుగా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో హార్దిక్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఒక ఫోటో నెటిజన్లలో తీవ్ర చర్చకు దారితీసింది.హార్దిక్ పాండ్యా తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఓ ఇంట్రెస్టింగ్ ఫోటోను పంచుకున్నాడు. ఆ ఫోటోలో ఒక లాప్‌టాప్, ఒక నోట్‌బుక్, ఒక పెన్ , హార్దిక్ మొబైల్ ఫోన్ ఉన్నాయి. అయితే ఈ ఫోటోలో క్రికెట్ అభిమానుల కళ్లు నేరుగా హార్దిక్ మొబైల్ స్క్రీన్‌పై పడ్డాయి. ఆ ఫోన్ డిస్‌ప్లేపై సమయం "07:07" అని చూపిస్తోంది. ఈ నంబర్‌ను చూడటమే ఆలస్యం.. సోషల్ మీడియా యూజర్లు దీనికి టీమిండియా లెజెండ్ మహేంద్ర సింగ్ ధోనీతో లింక్ పెట్టడం ప్రారంభించారు. క్రికెట్ ప్రపంచంలో '7' అనే నంబర్ ధోనీ జెర్సీ నంబర్‌గా ఎంతటి గుర్తింపు తెచ్చుకుందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. సోషల్ మీడియా 7 నంబర్ అనగానే 'తలా ఫర్ ఏ రీజన్" ట్రెండ్ ఎంతలా వైరల్ అవుతుందో అందరికీ తెలిసిందే. ఇప్పుడు హార్దిక్ ఫోన్‌లో సరిగ్గా 7 గంటల 7 నిమిషాలు ఉన్నప్పుడు స్క్రీన్‌షాట్ తీసి పోస్ట్ చేయడంతో.. ఇదంతా ధోనీ కోసమేనని నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. పైగా వచ్చే సీజన్‌లో హార్దిక్ పాండ్యా ముంబైని వీడి, ధోనీ మెంటార్‌గా ఉన్న సీఎస్కే(చెన్నై సూపర్ కింగ్స్) జట్టులోకి మారబోతున్నాడనే హింట్ ఇవ్వడానికే ఈ పోస్ట్ పెట్టాడంటూ కొందరు ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు.



# అదరగొట్టిన అర్జున్ టెండూల్కర్..

క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ లక్నో సూపర్ జెయింట్స్ తరఫున అరంగేట్రం చేశాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 )లో భాగంగా శనివారం పంజాబ్ కింగ్స్ తో జరిగిన పోరులో అతడు ప్లేయింగ్ ఎలెవెన్‌లో ఆడాడు. ఈ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ నెగ్గి ప్లే ఆఫ్స్ ఆశలను సజీవంగా ఉంచుకుంది. 2025 వరకు కూడా అర్జున్ టెండూల్కర్ ముంబై ఇండియన్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు. ఒకటి రెండు మ్యాచ్‌లు కూడా ఆడాడు. అయితే 2026 సీజన్‌కు ముందు ట్రేడ్ ద్వారా లక్నో సూపర్ జెయింట్స్‌కు మారాడు. రంజీల్లో కూడా ముంబై తరుపున అవకాశాలు రావడం లేదనే ఉద్దేశంతో గోవాకు అర్జున్ టెండూల్కర్ మారాడు.ఇక లక్నోకు మారిన తర్వాత కూడా అర్జున్ టెండూల్కర్‌కు వెంటనే అవకాశాలు రాలేదు. తొలి 13 మ్యాచ్‌లకు అతడు డ్రింక్స్ మోస్తూ కనిపించాడు. అయితే 14వ మ్యాచ్‌లో లక్నో తరఫున ఆడే అవకాశం వచ్చింది. ఈ సీజన్‌లో లక్నో అట్టర్ ఫ్లాప్ ప్రదర్శన చేసింది. కేవలం 4 మ్యాచ్‌ల్లోనే నెగ్గింది. 8 పాయింట్లతో సీజన్‌ను చివరి స్థానంతో ముగించింది.పంజాబ్ కింగ్స్‌తో జరిగిన పోరులో అర్జున్ టెండూల్కర్‌కు అవకాశం రాగా.. తొలుత బ్యాటింగ్‌లో 5 బంతుల్లో 5 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఇక బౌలింగ్‌లో మాత్రం ఆకట్టుకున్నాడు. 4 ఓవర్లు వేసిన అర్జున్ టెండూల్కర్ 36 పరుగులు ఇచ్చి ఒక వికెట్ తీశాడు. అదే సమయంలో ఎన్నో మ్యాచ్‌ల అనుభవం ఉన్న ఇతర బౌలర్లు ధారాళంగా పరుగులు సమర్పించుకున్నారు.

# చరిత్ర సృష్టించిన నొవాక్ జకోవిచ్

## • ఫ్రెంచ్ ఓపెన్‌లో నొవాక్ జకోవిచ్ శుభారంభం



సెర్బియన్ టెన్నిస్ దిగ్గజం నొవాక్ జకోవిచ్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. అతడు మాజీ టెన్నిస్ ప్లేయర్ రోజర్ ఫెదరర్ ఆల్‌టైమ్ రికార్డ్‌ను బ్రేక్ చేశాడు. ప్రస్తుతం రోలాండ్ గారోస్ (ఫ్రెంచ్ ఓపెన్) 2026లో ఆడుతున్నాడు. అయితే ఈ టోర్నీలో తొలి మ్యాచ్‌లో బరిలోకి దిగడంతోనే నొవాక్ తన కెరీర్‌లో అరుదైన ఘనత సొంతం చేసుకున్నాడు. మే 24న ఫ్రెంచ్ ఓపెన్ ప్రారంభమైంది. ఈ టోర్నీలో తొలి రోజే నొవాక్ తన మొదటి పోరులో ఫ్రెంచ్ ఆటగాడు గియోవన్నీ మ్పెట్షి పెరికార్డ్‌ను ఢీ కొట్టాడు. అయితే ఈ మ్యాచ్‌లో అతడు గ్రౌండ్‌లోకి దిగడంతోనే రికార్డు సాధించాడు. గ్రాండ్ స్లామ్ టోర్నమెంట్ పురుషుల విభాగంలో 'మెయిన్ డ్రా'లో అత్యధికసార్లు పాల్గొన్న ఆటగాడిగా నొవాక్ తన పేరును రికార్డుల్లోకెక్కించుకున్నాడు. ఒక గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్‌లో పాల్గొనడం నొవాక్‌కు ఇది 82వ సారి. ఇందులో రౌండ్ ఆఫ్ 128, రౌండ్ ఆఫ్ 64, రౌండ్ ఆఫ్ 32, రౌండ్ ఆఫ్ 16, క్వార్టర్ ఫైనల్స్, సెమీ ఫైనల్స్, ఫైనల్స్ ఉన్నాయి. ఈ క్రమంలోనే ఈ సెర్బియన్ స్టార్ రోజర్ ఫెదరర్ రికార్డును బ్రేక్ చేశాడు. ఫెదరర్ తన కెరీర్‌లో 81 'మెయిన్ డ్రా' మ్యాచ్‌లు ఆడాడు. సుదీర్ఘ కెరీర్‌లో నొవాక్ ఫ్రెంచ్ ఓపెన్‌లో పాల్గొనడం ఇది 22వ సారి. దీంతో ఫ్రెంచ్ ఓపెన్‌లో అత్యధిక సార్లు పాల్గొన్న ఆటగాడిగానూ నిలిచాడు. ప్రస్తుతం ఫ్రెంచ్ స్టార్ రిచర్డ్ గాస్కెట్ (22సార్లు)తో సమానంగా నొవాక్ సంయుక్తంగా అగ్రస్థానంలో కొనసాగుతున్నారు. ఇక అతడు ఇప్పటిదాకా మూడుసార్లు ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్ నెగ్గాడు. గతంలో 2016, 2021, 2023లలో ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్‌ను జకోవిచ్ కైవసం చేసుకున్నాడు. ఇప్పుడు నాలుగో టైటిల్ సాధించడమే లక్ష్యంగా బరిలోకి దిగాడు.కెరీర్‌లో 22వసారి ఫ్రెంచ్ ఓపెన్‌లో పాల్గొన్న నొవాక్ టోర్నీలో శుభారంభం చేశాడు. పురుషుల సింగిల్స్ మ్యాచ్‌లో గియోవన్నీ మ్పెట్షి పెరికార్డ్‌పై 5-7, 7-5, 6-1, 6-4 తేడాతో విజయం సాధించాడు. అయితే మ్యాచ్‌లో నొవాక్ మొదటి రౌండ్‌లో తన సెట్‌ను కోల్పోయాడు. ఆ తర్వాత నొవాక్ అద్భుతంగా పుంజుకున్నాడు. వరుసగా మూడు సెట్లలో నెగ్గి మ్యాచ్‌ను కైవసం చేసుకున్నాడు. ఇక రెండో మ్యాచ్‌లో ఫ్రెంచ్ ప్లేయర్ వాలెంటైన్ రాయర్‌ను నొవాక్ ఎదుర్కోనున్నాడు. ఈ మ్యాచ్ బుధవారం (మే 27) జరగనుంది.

# లక్కీ ఛార్మ్ త్రిష

## ముగ్గురు హీరోలకు బ్లాక్ బస్టర్లు



సౌత్ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న త్రిష మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. వరుసగా కోలీవుడ్ స్టార్ హీరోల కెరీర్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల్లో ఆమె భాగం కావడం ఇప్పుడు అభిమానుల మధ్య ఆసక్తికర చర్చకు దారితీసింది. దీంతో 'త్రిష లక్కీ ఛార్మ్' అంటూ నెటిజన్లు సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారు. ఇటీవల ఓ అభిమాని సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ విపరీతంగా వైరల్ అయింది. ప్రముఖ హీరోలు అజిత్, విజయ్, సూర్య కెరీర్‌లలో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల్లో త్రిష హీరోయిన్‌గా నటించడాన్ని ప్రస్తావిస్తూ.. 'వారి బ్లాక్‌బస్టర్ విజయాల వెనుక త్రిష మ్యాజిక్ ఉంది' అంటూ రాసుకొచ్చాడు. ఈ పోస్టును త్రిష తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేస్తూ హార్ట్ ఎమోజీతో స్పందించింది. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. ప్రస్తుత తమిళనాడు సీఎం, కోలీవుడ్ స్టార్ హీరో విజయ్‌తో త్రిష నటించిన 'లియో' సినిమా భారీ విజయాన్ని అందుకుంది. దర్శకుడు లోకేష్ కనగరాజ్ తెరకెక్కించిన ఈ చిత్రం 2023లో విడుదలై ప్రపంచవ్యాప్తంగా రూ.600 కోట్లకు పైగా వసూళ్లు సాధించినట్లు ట్రేడ్ వర్గాలు తెలిపాయి. విజయ్ కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా ఇది నిలిచింది. కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ నటించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' కూడా భారీ విజయాన్ని అందుకుంది. దర్శకుడు అధిక్ రవిచంద్రన్ రూపొందించిన ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో త్రిష కీలక పాత్రలో నటించింది. ఈ సినిమా రూ.248 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించి అజిత్ కెరీర్‌లో బి÷–గగెస్ట్ హిట్‌గా నిలిచినట్లు ప్రచారం జరుగుతోంది.కొంతకాలంగా సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్న సూర్య.. 'కరుప్పు' (తెలుగులో 'వీరభద్రుడు') సినిమాతో మళ్లీ విజయాన్ని అందుకున్నాడు. ఈ చిత్రంలో త్రిష లాయర్ ప్రీతి పాత్రలో నటించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ.300 కోట్లకు పైగా వసూళ్లు సాధించినట్లు సమాచారం. ఈ మూడు సినిమాల్లో కూడా త్రిష హీరోయిన్‌గా కనిపించడంతో.. అభిమానులు ఆమెను 'లక్కీ ఛార్మ్' అంటూ ప్రశంసిస్తున్నారు. ప్రస్తుతం త్రిష తెలుగులో మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న 'విశ్వంభర' చిత్రంలో నటిస్తోంది. దర్శకుడు వశిష్ట మల్లిడి తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో ఆమె అవని పాత్రలో కనిపించనుంది. ఈ సినిమాపై కూడా ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

------

# కేన్ ఫెస్టివల్‌లో మెరిసిన ఐశ్వర్య

## ట్రోలర్స్‌కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన కంగనా



ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా బాలీవుడ్ నటి ఐశ్వర్యారాయ్ తన ఫ్యాషన్ లుక్‌తో కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో మెరిశారు. తన కుమార్తె ఆరాధ్యతో కలిసి రెడ్ కార్పెట్‌పై యలొలికించారు. అయితే, ఐశ్వర్య లుక్‌పై నెట్టింట కొన్ని విమర్శలు ఎదురవుతున్నాయి. వీటిపై ఐష్ స్పందించనప్పటికీ.. నటి కంగనా రనౌత్ ట్రోలర్స్‌కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఐశ్వర్య ఫొటోను తన ఇన్‌స్టాలో షేర్ చేసిన కంగన అద్భుతంగా ఉన్నారని ప్రశంసించారు. 'ఫ్యాషన్, స్టైల్ అనేది ఎవరికి నచ్చినట్లు వారు ఎంపిక చేసుకునేవి. వారి ఇష్టానికి, సౌకర్యానికి తగినట్లు ఉంటాయి. ఈ విషయంలో ఏ మహిళ కూడా ఎవరికీ ఎటువంటి వివరణ ఇచ్చుకోవాల్సిన అవసరం లేదు. కేన్స్‌లో ఐశ్వర్య అద్భుతంగా ఉన్నారు. ఆమెను మరేదైనా స్టైల్‌లో చూడాలనుకునే వారు మొదట మీ దగ్గర ఏముందో ప్రపంచానికి చూపించవచ్చు కదా?.. అయినా.. రెడ్‌కార్పెట్‌పై ఎప్పుడూ యువ నటీమణులే ఉండరు. ఇలా 50 ఏళ్లలో ఉన్నవారు కూడా మెరుస్తారు. వారిని చూడడం మీకు అలవాటు లేకపోతే ఇకనైనా అలవాటు చేసుకోండని తన పోస్ట్‌లో కంగనా రాసుకొచ్చారు. ప్రతిష్టాత్మక కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ ఫ్రాన్స్‌లోని కేన్స్‌లో మే 12 నుంచి 23 వరకూ సందడిగా జరిగింది. ప్రముఖ డిజైనర్ అమిత్ అగర్వాల్ ప్రత్యేకంగా రూపొందించిన 'లుమినారా' అనే డీప్ సెర్-బ్లూ గౌన్‌లో ఐశ్వర్య రెడ్ కార్పెట్‌పై నడిచి అందరినీ మంత్రముగ్ధుల్ని చేశారు. రెండోరోజు వైట్ డ్రెస్‌తో ఫొటోలకు పోజులిచ్చారు.

# నెట్‌ఫ్లిక్స్‌లో ధనుష్ కర




కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ నటించిన యాక్షన్ థ్రిల్లర్ 'కర' సినిమా కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు ప్రముఖ ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ అదిరిపోయే వార్త చెప్పింది. థియేటర్లలో సందడి చేసిన ఈ చిత్రం ఇప్పుడు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే మే 28 నుంచి స్ట్రీమింగ్ ప్రారంభం కానుందనే వార్తలు వినిపించగా.. తాజాగా ఈ మూవీ భాషల విషయంలో కూడా అధికారిక స్పష్టత వచ్చింది. కేవలం తమిళ ప్రేక్షకులకు మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానులను దృష్టిలో పెట్టుకుని నెట్‌ఫ్లిక్స్ ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో అందుబాటులోకి తీసుకురానుంది. తమిళంతో పాటు తెలుగు, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో కూడా ఈ సినిమాను మే 28 నుంచి స్ట్రీమింగ్ చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. దీనికి సంబంధించిన పోస్టర్‌ను సోషల్ మీడియా వేదికగా విడుదల చేయడంతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. దర్శకుడు విఘ్నేష్ రాజా తెరకెక్కించిన ఈ చిత్రంలో ధనుష్ 'కరస్వామి' అనే లోకల్ దొంగ పాత్రలో కనిపించనున్నారు. తన కెరీర్‌లో మరో డిఫరెంట్ క్యారెక్టర్‌తో ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు ప్రయత్నించారు. సినిమా థియేటర్లలో విడుదలైనప్పుడు మిక్స్‌డ్ రెస్పాన్స్ వచ్చినప్పటికీ.. ధనుష్ నటన, యాక్షన్ సన్నివేశాలు మంచి ప్రశంసలు అందుకున్నాయి.

# పర్సెంటేజీల కోసం ఎగ్జిబిటర్ల ఆందోళన

## రంగంలోకి దిగిన మెగాస్టార్ చిరంజీవి

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో గత కొన్ని రోజులుగా నిర్మాతలు, సింగిల్ స్క్రీన్ థియేటర్ల యజమానుల మధ్య కొనసాగుతున్న వివాదం ఇప్పుడు కీలక దశకు చేరుకుంది. కలెక్షన్లలో వాటా పద్ధతి అయిన 'పర్సంటేజ్ సిస్టమ్' అంశంపై రెండు వర్గాల మధ్య విభేదాలు మరింత తీవ్రరూపం దాల్చడంతో, పరిశ్రమలో పెద్దదిక్కుగా భావించే మెగాస్టార్ చిరంజీవి ఈ సమస్య పరిష్కారానికి స్వయంగా ముందుకు వచ్చారు. తెలంగాణ ఎగ్జిబిటర్ల అసోసియేషన్ ప్రతినిధులు చిరంజీవిని ఆయన నివాసంలో కలవనున్నట్లు సమాచారం. ప్రస్తుతం మల్టీప్లెక్స్‌లలో కలెక్షన్ల ఆధారంగా పర్సంటేజ్ షేరింగ్ విధానం అమలులో ఉంది. అయితే సింగిల్ స్క్రీన్ థియేటర్ల విషయంలో మాత్రం పాత ఫిక్స్‌డ్ రెంటల్ పద్ధతినే కొనసాగిస్తున్నారని ఎగ్జిబిటర్లు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఓటీటీ ప్లాట్‌ఫామ్‌ల ప్రభావం, విద్యుత్ ఛార్జీల పెరుగుదల, నిర్వహణ ఖర్చులు భారీగా పెరగడం వల్ల సింగిల్ స్క్రీన్ థియేటర్ల పరిస్థితి క్లిష్టంగా మారిందని వారు చెబుతున్నారు. సినిమా హిట్ అయినా, ఫ్లాప్ అయినా ఒకే స్థిర అద్దె చెల్లించాల్సి రావడం తమపై తీవ్ర ఆర్థిక భారం పెడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేశంలోని ఇతర ప్రాంతాల్లో అమలవుతున్న రెవెన్యూ షేరింగ్ విధానాన్ని ఇక్కడ కూడా అమలు చేయాలని ఎగ్జిబిటర్లు డిమాండ్ చేస్తున్నారు. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సనా దర్శకత్వంలో తెరకెక్కిన భారీ చిత్రం 'పెద్ది' జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సినిమా విడుదల సమయంలోనే ఈ వివాదం మరింత వేడెక్కింది. 'పెద్ది' సినిమా నుంచే పర్సంటేజ్ విధానం అమలు చేయాలని తెలంగాణ ఎగ్జిబిటర్ల సంఘం పట్టుబడుతున్నట్లు తెలుస్తోంది. పరిశ్రమలో పెద్ద సమస్యలు వచ్చినప్పుడు ముందుండి స్పందించే వ్యక్తిగా చిరంజీవికి ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈసారి ఒకవైపు తన కుమారుడు రామ్ చరణ్ సినిమా విడుదల, మరోవైపు థియేటర్ల యజమానుల సమస్యలు ఉండటంతో ఆయన ఈ వివాదంలో జోక్యం చేసుకున్నట్లు తెలుస్తోంది

# రామాయణ్‌కు హన్స్ జిమ్మర్ సంగీతం అదనపు ఆకర్షణ

## రామాయణ విదేశీయులను కూడా ఆకర్శించడం ఖాయం




హిందీలో తెరకెక్కుతున్న ఇతిహాసం 'రామాయణ్'పై సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నితీశ్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ అద్భుత కావ్యం ఇండియాకే పరిమితం కాకుండా అంతర్జాతీయ స్థాయిలో ఆకట్టుకుంటుందని ఏఆర్ రెహమాన్ అన్నారు. దాదాపు 4000 కోట్ల బ్జడెట్‌తో నమిత్ మల్హోత్ర ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ గొప్ప ఇతిహాసం గురించి ప్రపంచానికి తెలియాలన్నదే నిర్మాతగా ఆయన ఆకాంక్ష. ఈ చిత్రానికి సంగీత దర్శకుడు ఏ.ఆర్ రెహమాన్‌తోపాటు హాలీవుడ్ దిగ్గజ సంగీత దర్శకుడు హన్స్ జిమ్మర్ కూడా పని చేస్తున్నారు. ఆయనతో కలిసి పనిచేయడం గురించి తాజా ఇంటర్వ్యూలో రెహమాన్ మాట్లాడారు. 'సంగీత ప్రపంచంలో ఆయనది విభిన్నమైన శైలి. మాది గొప్ప స్నేహం. మన దేశానికి, సంస్కృతికి సంబంధించిన గొప్ప చిత్రానికి మేమిద్దరం కలిసి పనిచేయడం ఆనందంగా ఉంది. జిమ్మర్‌ను ఈ కథలోకి తీసుకురావడం అంటే ఆయన్ను ప్రపంచ వేదికపై ఒక అంబాసిడర్‌లా నిలబెట్టడమే. ఆయన వల్ల విదేశీయులు కూడా ఈ చిత్రాన్ని వీక్షిస్తారు. ఒక భారతీయ సినిమాకు హన్స్ జిమ్మర్ ఎలాంటి సంగీతాన్ని అందించారో చూడాలనే ఎగ్జైట్‌మెంట్‌తో ఫారినర్స్ సైతం థియేటర్లకు వస్తారు. అలాంటి గొప్ప కళాకారుడితో కలిసి పనిచేయడం నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నా. అలాగే నా కెరీర్‌లోనే ఇదిఅతిపెద్ద చిత్రాల్లో ఒకటి. కథ పరంగానే కాదు అన్నివిధాలా ఇది ఆడియన్స్‌ను అలరిస్తుంది. ఈ సినిమా కోసం ఉపయోగిస్తున్న లేటెస్ట్ టెక్నాలజీ సినిమాను నెక్ట్స్ లెవల్‌కి తీసుకెళ్తుంది. దీని ట్రైలర్ త్రీడీలో చూశాను. అద్భుతంగా ఉంది. ఇండియాలోనే కాకుండా గ్లోబల్ స్థాయిలో ఈ తరహా చిత్రాన్ని చూడలేదు. త్రీడీ విజువల్స్, మ్యూజిక్ ప్రేక్షకులను కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్తాయి. ఇది భారతదేశంలో రూపొందిన అద్భుతమైన చిత్రాలలో ఒకటిగా నిలుస్తుంది' అని రెహమాన్ అన్నారు.

రణ్‌బీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా నటిస్తున్న ఈ చిత్రం రెండు పార్టులుగా తెరకెక్కుతోంది. మొదటి పార్టు ఈ ఏడాది దీపవళికి విడుదల కానుంది. ఇందులో యశ్ రావణాసురుడిగా, సన్నీ డియోల్ హనుమంతుడిగా కనిపించనున్నారు.

# ఫ్లాప్ ఇచ్చిన హీరోపై కూడా 100 కోట్లు పెట్టేస్తున్నారు: తమ్మారెడ్డి భరద్వాజ



టాలీవుడ్ దర్శక నిర్మాతగా తమ్మారెడ్డి భరద్వాజకి మంచి పేరు ఉంది. ఆయన కెరియర్ మొదలై 50 ఏళ్లు అవుతోంది. అయితే 15 ఏళ్లుగా నిర్మాతగా ఆయన నుంచి సినిమా రాలేదు. అలాంటి ఆయన నుంచి 'వదలా' అనే సినిమా ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతోంది. జగపతిబాబు – లయ ప్రధానమైన పాత్రలను పోషించిన ఈ సినిమాకి, ఆకెళ్ల వి.కృష్ణ దర్శకత్వం వహించాడు. ఈ నేపథ్యంలో ఈ సినిమా ప్రమోషన్స్ తో తమ్మారెడ్డి భరద్వాజ బిజీగా ఉన్నారు. "ఒకప్పటికంటే ఇప్పుడు టెక్నాలజీ పెరిగింది. కాకపోతే అప్పటికంటే ఇప్పుడు కాస్త కాంప్లికేట్ అయింది. క్వాలిటీ పరంగా చూసుకున్నప్పటికీ, ఆ రోజులలో వచ్చిన సినిమాలు ఏ మాత్రం తగ్గకపోవడం కనిపిస్తుంది. అప్పటికి ఆ సినిమాలు .. ఇప్పటికి ఈ సినిమాలు అనుకోవాలంతే. ఒకప్పుడు హీరోలు ఎక్కువ సినిమాలు చేసేవారు. ప్రేక్షకులు థియేటర్స్ కి ఎక్కువగా వచ్చేవారు. అయితే ఇప్పటి హీరోలు సినిమాల సంఖ్య తగ్గించుకోవడానికి, ఆడియన్స్ థియేటర్స్ వరకూ రాలేకపోవడానికి అనేక కారణాలు ఉన్నాయి" అని అన్నారు. "ఎప్పుడూ కూడా 95 శాతం సినిమాలకి డబ్బులు పోతాయి. 5 శాతం మాత్రమే సినిమాలకు డబ్బులు వస్తాయి. అందువలన నిర్మాతలు భయపడుతూనే సినిమాలు తీస్తూ ఉంటారు. సినిమా ఏదైనా ప్రొడ్యూసర్ .. డిస్ట్రిబ్యూటర్ .. ఎగ్జిబిటర్ అందరూ ఫేస్ చేయవలసిందే. పారితోషికం విషయానికి వస్తే, నిర్మాతలు ఇస్తున్నప్పుడు హీరోలు తీసుకుంటారు. ఫ్లాప్ ఇచ్చిన హీరోకి పారితోషికం పెంచి తీసుకునే నిర్మాతలు ఉన్నారు ఇప్పుడు. తీసుకోవడాన్ని హీరోలు తగ్గించాలని అనడం కంటే, ఇవ్వడాన్ని నిర్మాతలు తగ్గిస్తే సరిపోతుంది" అని చెప్పారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com